ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 138 పేజీలు: 10+4 వెల: 6.50

రెండురోజుల్లోనే మృత్యు ఒడికి చేర్చే కొత్త వైరస్
రాజస్థాన్ కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య
5లో

# నేడు పోలవరానికి చంద్రబాబు



ఎన్నో సంవత్సరాల క్రితమే పూర్తి కావలసిన పోలవరం ప్రాజెక్టు ఇంకా నత్తనడకన సాగుతూనే ఉంది. నవ్యాంధ్ర ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయాలని సంకల్పించారుగానీ పది సంవత్సరాలు గడచినా బాలారిష్టాలను దాటి ముందుకు సాగలేక పోతోంది. నేటి పర్యటనలో సిఎం చంద్రబాబు మళ్లీ ఏం చెబుతారో చూడాలి.

## ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించనున్న సిఎం
## ఎక్కడ ఆగిందో, లోపాలేమిటో అంచనా
## జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష
## ఇక నిర్మాణం పనులు వేగవంతమయ్యే అవకాశం

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం కీలక సాంకేతిక అంశాలుగా ఉన్న అత్యంత ముఖ్యమైన కట్టడం డయాఫ్రం వాల్ విషయంలో పరిష్కార మార్గం యోచిస్తామన్నారు. తమ ప్రభుత్వ హయంలో విదేశీ కంపెనీ బావర్‌తో ఈ పనులు చేయించినట్లు వివరించారు.నదీ గర్భంలో 70 మీటర్ల లోతు నుంచి ఈ కట్ ఆఫ్ వాల్ నిర్మించాల్సి వచ్చిందన్నారు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత పోలవరం క్షేత్రస్థాయి పర్యటనకు ఈ నెల17న బయలుదేరి వెళ్తున్నారు. సోమవారం ఉదయం 9.30గంటలకు సిఎం చంద్రబాబు పోలవరం చేరుకోనున్నారు. ప్రాజెక్ట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి, పోలవరం ప్రాజెక్టు అధికారులు, జలవనరు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించ నున్నారు.పోలవరం ప్రాజెక్టు పనులను మళ్లీ పరుగులు తీయించాలని



కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.2014-2019 నడుమ సీఎంగా చంద్రబాబు గతంలో ఉన్నప్పుడు ప్రతి సోమవారం ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించే వారు.ఆ ఆనవాయితీని కొనసాగించే దిశలో సీఎంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించి అనేక సమస్యలున్నాయి.
డయాఫ్రమ్ వాల్ డ్యామేజీ,తిరిగి నిర్మాణం,ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం నుంచి అవసరమైన నిధుల మంజూరు, ప్రాజెక్ట్‌నిర్మాణం నిరాశ్రయులకు పునరావాసం వంటివి అత్యంత కీలకమైనవి. పోలవరంలో ప్రస్తుత సవాళ్లను అధిగమించాలంటే అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం, అనుభవం ఉన్న నిపుణులు అవసరమని కేంద్ర జలశక్తి సంఘం స్పష్టం చేసింది.ఇందుకోసం ఇంటర్నేషనల్ డిజైన్: ఏజెన్సీ(ఐడీఏ) సహకారం తీసుకోవాలని నిర్ణయించింది.దాంతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానించింది.ఆ ఏజెన్సీ తరచు ప్రాజెక్టునుసందర్శిస్తూ ప్రస్తుతసవాళ్ల పరిష్కారానికి డిజైన్లు ప్రతిపాదించాలి. రాష్ట్ర జలవనరుల శాఖ, పిపిఎ అనుసంధానంచేసుకుంటూ డిజైన్లుప్రతిపాదించాలి.వాటిని కేంద్ర జలసంఘం.,రాష్ట్ర జలవన రులశాఖ, పిపిఎ పరిశీలించి తుదినిర్ణయంతీసుకోవాలని కేంద్రజలసంఘం నిర్ణయించింది. ఈ విషయం >>2

## లోక్‌సభ కొత్త స్పీకర్ 26న ఎన్నిక
### - ఓంబిర్లా



**న్యూఢిల్లీ, జూన్ 16:** కొత్త లోక్‌సభ కొలువు దీరే రోజు సమీపించింది. ఈనెల 24వ తేదీ పార్లమెంటు సమావేశాలుంటాయని ప్రకటించారు. 18వ లోక్‌సభ కూడా అదేరోజు కొలువుదీరుతుంది.రెండురోజుల్లోనే ప్రొటెమ్ స్పీకర్‌ను ఎంపికచేసి ఎంపిల ప్రమాణ స్వీకారాలను పూర్తిచేస్తారు. అలాగే 26వ తేదీ లోక్‌సభ స్పీకర్‌ను, డిప్యూటి స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఈనేపథ్యంలోకాబోయే స్పీకర్ ఎవరన్న అంశంపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. 17వ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకే మళ్లీ ఆపదవి దక్కు తుందని కొందరు చెపుతుంటే కింగ్ >>2



## కరికాల వల్లవన్ రాజీనామా

**విజయవాడ, జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్ రాజీనామా చేసారు.గత ప్రభుత్వం హయంలో వివిధ కీలక శాఖల్లో ఆయన పనిచేసారు. అప్పటికి ముఖ్యమంత్రికి సన్నిహితంగా వ్యవహరించారు.ఆ క్రమంలో ఆయన్ను ఉద్యోగ విరమణ తరువాత సర్వీసులో కొనసాగిస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. జగన్ ప్రభుత్వంలో పలు అక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరించారని ఇప్పటి ప్రభుత్వం ఆరోపిస్తున్న పరిస్థితు లున్నాయి. అంతే కాకుండా ఆయనను పక్కన పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ నేపథ్యంలో కరికాల వలవన్ తన పదవికి రాజీనామా చేసారు.

# అమరావతి నిర్మాణానికి అదే మాస్టర్ ప్లాన్

- మూడు దశలలో పూర్తి
- మొదటి దశలో రూ. 48 వేల కోట్లతో సిటీ నిర్మాణం
- రెండో దశలో మెట్రో రైలు పనులు
- మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పి. నారాయణ



**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ విషయంలో గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌నే అమలు చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. ఆదివారం నారాయణ సచివాలయంలోని తన కార్యాలయం లోకి వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రవేశించారు. వేదాశీస్సుల నడుమ పదవి బాధ్యతలను స్వీకరించారు.పలు ఫైల్స్‌పై సంతకాలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిని ప్రపంచంలోని తొలి ఐదు అత్యుత్తమ రాజధానుల్లో ఒక్కటి తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యుత్తమమైన డిజైన్‌ను రూపొందించి అమలు పర్చడం జరిగిందన్నారు.రాజధానిలో చేపట్టి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమైన రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సింగపూర్ ప్రభుత్వం సహాయంతో అత్యుత్తమమైన డిజైన్‌ను రూపొందించి అమలు పర్చామన్నారు.
రాష్ట్ర రాజధానికి సంబంధించి భవనాల నిర్మాణానికి తొలి దశలో పనులు చేపట్టేందుకు గతంలో రూ.48వేల కోట్లతో టెండర్లును పిలిచి పనులను ప్రారంభించింది.దాదాపు రూ.9వేల కోట్లు చెల్లింపులను కుడా చేయడం జరిగిందన్నారు. మంత్రులకు,కార్యదర్శులకు,అధికారులకు,ఉద్యోగుల నివాసానికి సంబంధించి భవనాల నిర్మాణం కుడా దాదాపు 90శాతం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు.రాజధాని నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో భాగంగా 2015 జనవరి1న ల్యాండ్ పూలింగ్‌కు నోటిఫికేషన్ ఇస్తే 2015 ఫిబ్రవరి28వ తేది అర్ధరాత్రికల్లా ఎటువంటి లిటిగేషన్ లేకుండా 34వేల ఎకరాలను రైతులు ప్రభుత్వానికి అందజేసారన్నారు.అటువంటి రాజధాని అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి గతంలో ఎంతో స్టడీ చేసి మంచి అనుభవాన్ని సాధించడం జరిగిందన్నారు. అదే దృష్టితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారన్నారు.నేటి నుండి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ రానున్న పది,పదిహేను రోజుల్లో ఒక క్లారిటీకి వచ్చి, ఏ సమయంలోపు ఏదీ పూర్తి >>2



## పాఠశాల వ్యవస్థలో కొత్త సంస్కరణలు
### పారదర్శకంగా టీచర్ల బదలీ
### - మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విద్యావ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఎపి ఏడ్యుకేషన్.ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల వ్యవస్థలో మంచి సంస్కరణలను తమ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. కొత్తగా పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయిన ఫేజ్-2, ఫేజ్-3 పనులన్ని ఏడాదిలోగా పూర్తి చేయాలన్నారు.పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యా సంస్థల్లో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీసారు.
పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్‌ను అధ్యయనం చేయాలన్నారు. విద్యార్థులకు విద్యాకానుక కిట్‌లు అందజేసే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.ప్రభత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జూలై15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వకపోవడం పట్ల లోకేష్: అసంతృపింత వ్యక్తం చేసారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కోనుగోలు చేసిన సైకిళ్లను గత ప్రభుత్వం పంపిణీ చేయకుండా మూలన పడేసిన నేపథ్యంలో వాటి వివరాలను ఇవ్వాలన్నారు.
ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని మంత్రి స్పష్టం చేసారు.ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వం గతంలో అనుసరించిన రీతిలో బదిలీలు ఉంటాయన్నారు.గత అయిదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలు నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకుగల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారరు. జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలన్నారు. ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి. అందుకుగల కారణాలను కూడా తెలియ >>2

# 19 నుంచి అసెంబ్లీ?
## స్పీకర్‌గా అయ్యన్న లేదా మండలి

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 19న జరిగే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత ఉన్నతాధికార యంత్రాంగం సమాచారం. సిఎం చంద్రబాబు నాయుడు ఈ దిశలో ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారంటున్నారు.అసెంబ్లీ సమావేశం తొలిరోజున ముందు ప్రోటెర్మ్ స్పీకరుగా గోర్లంట్ల బుచ్చయ్య చౌదరికి అవకాశం కల్పిస్తారు.తరువాత ఎంఎల్‌ఏ ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉంది.ఆ వెంటనే స్పీకరు, డిప్యూటీ స్పీకరు పదవులకు ఎన్నికలు జరుగుతాయి. టిడిపి స్పీకరు పదవికి చింతకాయల అయ్యన్న పాత్రుడి పేరును ఖరారు చేసినట్లు చెబుతున్నారు.ఇదే సందర్భంలో మండలి బుద్ధప్రసాద్‌కు కేటాయించాలని జనసేన అడుగుతున్నట్లు సమాచారం.
వాస్తవానికి ఎంపీ కేంద్రమంత్రి మండలిలో జనసేనకు స్థానం లభించే అవకాశం వచ్చిన వదులుకున్నందున రాష్ట్రమంత్రివర్గంలో జనసేన అయిదు పదవులు కోరింది.అయితే చంద్రబాబు మూడు కీలక శాఖలను జనసేనకు అప్పగించారు.ఈ క్రమంలో మండలికి మంత్రి పదవిని డిమాండ్ చేస్తే పవన్ అన్ని పదువులు అగ్రవర్ణాలకు కట్టబెట్టారనే అపవాదును మూటగట్టుకోవడం ఇష్టం లేక ఆ దిశలో ఆలోచన విరమించుకుని స్పీకరు పదవికి తమకు ఇవ్వాలని చంద్రబాబును కోరినట్లు చెబుతున్నారు.చంద్రబాబు అయ్యన్న వైపు మొగ్గు చూపే అవకాశం ఉందంటున్నారు. అదే జరిగితే మండలికి 2014లో కూటమి ప్రభుత్వంలో లభించినట్లుగా డిప్యూటీ స్పీకరు పదవి లభించే అవకాశం ఉంది.

# వైద్య, ఆరోగ్యంలో గత ప్రభుత్వ అక్రమాలపై శ్వేత పత్రం
### - మంత్రి సత్యకుమార్



ఆదివారం బాధ్యతలు స్వీకరించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చు చేస్తామని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సత్యకుమార్‌కు సిఎం చంద్రబాబు నాయుడు వైద్యఆరోగ్యశాఖను కేటాయించారు. ఆదివారం ఉదయం మంత్రి వేదమంత్రోచ్ఛరణల నడుమ సచివాలయంలోని తనకు కేటాయించిన చాంబర్‌లో ప్రవేశించారు.మంత్రిత్వబాధ్యతలను స్వీకరించిన వెంటనే 18 సంవత్సరాల విద్యార్థులకు రాష్ట్రీయ స్వాస్థ కార్యక్రమం,క్యాన్సర్ రహిత ఎపి ఫైల్స్‌పై సంతకాలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సగటున ఏడాదికి 40వేల మంది చనిపోతున్నార >>2



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## త్వరలోనే మహిళలకు 'ఫ్రీ బస్సు'
### రవాణా, క్రీడా శాఖల్లో మార్పులు తెస్తా
### -మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:** తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజానీకానికి తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలిచిన తన మీద నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కూటమితో మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైందని మంత్రి వర్గంలో జనసేన, బిజెపి పాలుపంచుకోవడం శుభ పరిణామమన్నారు. గత 5 సంవత్సరాలుగా వైఎస్సార్సీ అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఆ పార్టీకి అతి ఘోర పరాజయాన్ని మూట కట్టి ఇచ్చారని ఇదే స్థాయిలో కూటమికి అత్యంత భారీ విజయాన్ని అందించారన్నారు. ప్రజలకు మేలు చేయకుంటే ఎవరైనా గద్దె దిగాల్సిందేనన్నారు. చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో నీతివంతమైన పాలనకు శ్రీకారం పలికిందన్నారు. మూడు పర్యాయాలు సిఎంగా చంద్రబాబుకు సుధీర్ఘ అనుభవం ఉందని, నవ్యాంధ్రలో తొలి సీఎంగా స్వర్ణ యుగం ప్రారంభమైందన్నారు.
అప్పట్లో జగన్ మాటలు నమ్మి వైఎస్సార్సీకి ప్రజలు అధికారం ఇస్తే కుక్కలు చించిన విస్తరిలా రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు మేనిఫెస్టో ప్రతి పార్టీ ప్రకటిస్తుందని కొందరు మాత్రమే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి చరిత్రలో నిలుస్తారని ఆ కోవకు చెందిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయక అరాచక పాలన చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన మరుక్షణమే ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీలపై తొలి సంతకాలు చేసి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చేసి 16వేలకు పైగా ఉద్యోగాలకు శ్రీకారం చుట్టారన్నారు. మన రాష్ట్రంలో మేధోశక్తి కలిగిన యువత ఉద్యోగ అవకాశాలు లేక వలస వెళ్లాల్సిన పరిస్థితి జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో తీసుకువచ్చిందన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ 2వ సంతకం చేశారని చంద్రబాబును కొనియాడారు. గత చంద్రబాబు పాలనలో ఏకంగా రూ.2వేలు పెంచిన పింఛను జగన్ రూ.3వేలకు నాలుగు వాయిదాలుగా పెంచారని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే పింఛను రూ.4వేలు పెంచుతూ 3వ సంతకం చేసి అవ్వా తాలకు అండగా ఉంటానని నిరూపించుకున్నారన్నారు. అలాగే స్కిల్ డెవలప్ మెంట్ మీద 4వ సంతకం చేసి >>2

## సీనియర్ ఐఎఎస్ శ్రీలక్ష్మికి చేదు అనుభవం!



మంత్రి నారాయణకు విగ్రహాన్ని బహూకరిస్తున్న శ్రీలక్ష్మి

### అభినందన పుష్పగుచ్ఛం అందుకోని సిఎం!
### ఫైలుపై సంతకం చేయని మంత్రి నారాయణ

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మికి ఆదివారం చేదు అనుభవం ఎదురైంది.మంత్రి పి.నారాయణ బాధ్యతల స్వీకరణ సందర్భంగా సంతకం కోసం ఆమె ఫైల్ తెచ్చారు.ఆమె తెచ్చిన ఫైల్‌పై సంతకం పెట్టేందుకు మంత్రి నారాయణ నిరాకరించారు. ఆ దస్త్రాన్ని తిప్పి పంపారు. ఇప్పుడు సమయం కాదంటూ తిరస్కరించారు.అయితే మంత్రిగా పి.నారాయణ బాధ్యతలను స్వీకరించిన వెంటనే శ్రీలక్ష్మి ఆయనకు శ్రీలక్ష్మీనరసింహారావు ప్రతిమను అందించారు.ఈ ప్రతిమను నారాయణ చిరునవ్వుతోనే స్వీకరించారు. అయితే >>2



## నేడు, రేపు పిడుగులు, వానలు
### విపత్తుల సంస్థ ఎండి కూర్మనాధ్

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాధ్ వెల్లడించారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉందని తెలిపారు. అలాగే అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు, శ్రీసత్యసాయి, వైఎస్సార్, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతోకూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.
అలాగే పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య,చిత్తూరు, తిరుపతి జిల్లాల్ల అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడే >>2



జమ్ము ఉగ్రదాడిలో గాయపడిన బాధితుని ఆదివారం పరామర్శిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# పోలవరానికి చంద్రబాబు

లోను తుది నిర్ణయాలు తీసుకోవాలి. పోలవరం పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు జలవనరుల శాఖాధికారులతో మాట్లాడుతూ వరదల నుంచి గత ప్రభుత్వం ఈ కట్టడాన్ని రక్షించలేకపోయిందన్నారు. ఎగువ కాఫర్ డ్యాంలో ఉన్న గ్యాప్‌లను సకాలంలో పూడ్చక పోవడం వల్లే వరదలు డయా ఫ్రం వాల్ ధ్వంస మైందన్నారు.

జాతీయ జలవిద్యుత్తు పరిశోధన కేంద్రం దీని సామర్ధ్యంపై పరీక్షలు చేసింది. దెబ్బతిన్న ప్రాంతంలో సమాంతర డయాఫ్రం వాల్ నిర్మించి,దాన్ని పాతవాల్‌కు యు ఆకారంలో అనుసంధానించాలని సూచించింది. అలా కాని పక్షంలో కొత్త డయాఫ్రంవాల్ నిర్మించాలని సిఫార్సు చేసింది. బావర్ కంపెనీ కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడమే మేలని స్పష్టం చేసింది.ఇందుకు రూ.600కోట్లు అవుతుంది.దీనిపై నిపుణులతో చర్చించాల్సి ఉంటుంది. ఇంకా కాపర్ డ్యామ్‌ల అంశంలోను నిర్ణయం తీసుకోవాలి.తాము ప్రాజెక్టును పరిశీలించి. జలవనరుల నిపుణులు,ఆ శాఖ యంత్రాంగంతో చర్చించి కీలకనిర్ణయం తీసుకుంటామన్నారు. నిరిష్ట కాలవ్యవధిని ప్రకటించి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు,ప్రాజెక్టు ప్రస్తుత నిర్మాణ వ్యయానికి అనుగుణంగా నిధుల కేటాయింపు కోసం కేంద్రంపై వత్తిడి తీసుకుని వస్తామన్నారు.

## సిఎం చంద్రబాబు పోలవరం పర్యటన వివరాలు

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం పర్యటనను అధికారులు ఖరారు చేశారు. ఉదయం 11 గంటలకు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు సిఎం చంద్రబాబు ఉండవల్లిలోని తననివాసం నుంచి బయలుదేరుతారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30గంటల వరకు పోలవరం ప్రాజెక్టును సిఎం సందర్శిస్తారు. మధ్యాహ్నం 2.05 గంటలనుంచి 3.05 గంటల వరకు పోలవరం ప్రాజెక్టుపై అధికారులతో సమీక్ష జరుపుతారు.మధ్యాహ్నం 3.10 నుంచి 3.40 గంటల వరకు అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు పోలవరంనుంచి ఉండవల్లికి బయలుదేరతారు.

## ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జూన్ 16,ప్రభాతవార్త ప్రతినిధి:** సర్వేశ్వరునికి మానవునికి మధ్య ఉన్న బంధం ,విశ్వాసం,నమ్మకం,త్యాగానికి బక్రీద్ ప్రతీకని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఈపర్వదినం ప్రేమతత్వాన్ని, మానవీయ బంధాల్లోని త్యాగాన్ని,అల్లాహ్ పట్ల అపారవిశ్వాసాన్ని బక్రీద్ బోధిస్తుందన్నారు.మానవీయ సంబంధాల్లో ఉన్న ఆప్యాయత, ఆకలితో ఉన్న వారికి అండగా ఉండటంవంటి మంచి లక్షణాలను కలిగిస్తోందన్నారు. అంతా ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు.స్వార్ధంలేని జీవన విధానానికి బక్రీద్ ఒక మార్గదర్శిని అన్నారు. ఇతరులకు తమకున్నం తలో అందివ్వాలనే ఆలోచన బక్రీదు కలిగిస్తుందన్నారు.

# అదే మాస్టర్ ప్లాన్

చేస్తామనే విషయాన్ని కుడా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధి పనులను మూడు దశల్లో నిర్వహించేందుకు గతంలో ప్రణాళిక రూపొందించిన ప్లాన్‌నే అమలు పరుస్తామన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధికి తొలిదశలో రూ.48వేల కోట్లు అవుతాయని అంచనా వేయడం జరిగిందన్నారు.ఈ తొలి పనులతో సీటీ నిర్మాణం పనులు పూర్తవుతాయన్నారు. రెండో దశలో మెట్రో రైలు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు.మంత్రి బాధ్యతలు స్వీకరించిన తరువాత నారాయణను రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి, సిడిఎంఎ శ్రీధర్, సీఆర్‌డిఎ కమీషనర్‌న వివేక్‌యాదవ్,అదనపు కమీషనర్ కట్టా సింహచలం,విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్,సీఆర్డీఏ చీఫ్ ఇంజినీర్ ఎన్‌వీఆర్‌కె ప్రసాద్,సిహెచ్ ధనుంజయ్ తదితరులతో పాటు పలువురు అధికారులు, అనదికారులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

**అన్న క్యాంటీన్లు ఏర్పాటుపై మంత్రి నారాయణ సమీక్ష**

అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై మంత్రి నారాయణ సమీక్షను నిర్వహించారు.మూడు వారాల్లో అన్న క్యాంటీన్లని ప్రారంభించేలా కార్యచరణకు మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.ఇప్పుడు కుడా గతంలో మాదిరిగా రూ.5కే అన్న క్యాంటీన్లల్లో భోజనం, టిఫిన్లు ఏర్పాటు చేస్తామన్నారు. 203 అన్న క్యాంటీన్లుకు గత టిడిపి ప్రభుత్వం అనుమతించిందన్నారు.వీటిలో చాలా వరకు భవనాల నిర్మాణంజరిగిందన్నారు. అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు.గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లని వేరే అవసరాలకు వినియోగించు కుందన్నారు.కండిషన్‌లోలేని నాటిక్యాంటీన్ల భవనాలను రెన్నొవేట్‌చేయాలని ఆదేశించామన్నారు.

రూ.73కు మూడు పూటల భోజనం పెడతామని ఇస్కాన్ చెప్పిందన్నారు.కానీ తాము పేదలను దృష్టిలో పెట్టుకుని సబ్సీడీపై రూ.5కు భోజనం పెట్టామని మంత్రి అన్నారు. రూ.58 మేం ఇస్కాన్‌కు నాటి తమ తెలుగుదేశం పార్టీ తరఫున చెల్లించిందన్నారు. అప్పట్లో రోజుకు 2.25 లక్షల మంది భోజనం చేసేవారని, టిడిపి హయాంలో 4.25 కోట్లు మంది అన్న క్యాంటీన్లును సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఇస్కాన్ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నా మన్నారు. ఇస్కాన్‌కే అన్న క్యాంటీన్ల నిర్వహణ బాధ్యత ఇవ్వొచ్చా? వేరే టెండర్లు పిలవాలా?అనే అంశంపై చర్చిస్తున్నామన్నారు. మూడువారాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు.తొలి విడుతలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించగలమని ఇస్కాన్ ప్రతినిధులు చెప్పారన్నారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఇస్కాన్ సంస్థకు ఉన్న సెంట్రలైజ్డ్ కిచెన్స్ కడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్16, ప్రభాతవార్త ప్రతినిధి :** ముస్లీం సోదర .సోదరీమణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ... అందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిలషించారు. బక్రీద్ ద్వారా మనలో ఆత్మవిశ్వాసం,మనతో దైవం ఉంటాడనే ప్రగాఢ నమ్మకం కలుగుతాయన్నారు.అదేసందర్భంలో ఉన్నదానిలోనే పొరుగు వారికి పంచాలనే ఓ ప్రబోదం మనకు కలుగుతుందన్నారు.తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## సీనియర్ ఐఎఎస్ శ్రీలక్ష్మికి చేదు అనుభవం!

ఆయన శ్రీలక్ష్మి సంతకం కోసం పెట్టిన ఫైల్‌ను తరువాత చుద్దామని వ్యాఖ్యానించడంపై పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనకుముందు వై.శ్రీలక్ష్మి ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చేందుకు ప్రయత్నించారు.ఆమె నుంచి పుష్పగుచ్ఛం తీసుకోకుండానిరాకరించినట్లు సమాచారం. ఇదే సందర్భంలో కీలక జీవోలపై శ్రీలక్ష్మి సంతకాలు ఉండకూడదని ప్రభుత్వ పెద్దలు ఆదేశించినట్లు ప్రచారం జరుగుతుంది. సిఎం చంద్రబాబు ఆమెను తన గది నుంచి వెలుపలికి వెళ్లిపోమ్మని ఆదేశించినట్లు సమాచారం. ఎపి సర్వీసులనుంచి తననుతిరిగి తెలంగాణ పంపాలని శ్రీలక్ష్మి ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరారు.ఆమెను తిరిగి తెలంగాణకు పంపడంగాని సాధారణ పరిపాలన శాఖ పరిధిలో పోస్టింగ్ లేకుండా చేసే అవకాశం ఉందంటున్నారు.



హరిద్వార్‌లో ఆదివారం పవిత్ర గంగా స్నానం కోసం తరలివచ్చిన వేలాది భక్తులు

## త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్

### - సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వార్ధం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరతిని వ్యాపింపచేయటమే బక్రీద్ పండుగ ముఖ్యఉద్దేశ్యమని సిఎం చంద్రబాబు అన్నారు. అన్నిగుణాల కన్నా దాన గుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశమని, పండుగ సందర్భంగా ఖుర్బానీ ద్వారా పేదలకు ఆహారం వితరణగా ఇస్తారన్నారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగను స్ఫూర్తిగా తీసుకుని సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దామని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# అక్రమాలపై శ్వేత పత్రం

న్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.600కోట్లు వ్యయం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో 5.30కోట్ల మందికి క్యాన్సర్ స్క్రినింగ్ టెస్టులు చేయిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సామాజిక ఆరోగ్యకేంద్రాలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా సేవలను విస్తృతం చేస్తామన్నారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యారోగ్యశాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వంలో నాడు,నేడు,ఆరోగ్యశ్రీలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యకళాశాలలు ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు.గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్ని సరిచేస్తామన్నారు. వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం, క్యాన్సర్ ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ,ఆసుపత్రుల్లోల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేసారు. వైద్యం కోసం కేంద్రం నుంచచి వచ్చిన రూ.వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. వైద్యరంగానికి రాష్ట్రం తన వంతు వాటా ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రులకు రూ.1500 కోట్లు నిధులు ఇవ్వకుండా బకాయి పెట్టారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశాఖకే అనారోగ్యం తెచ్చిందన్నారు. వైద్యశాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చే విధంగా ఉద్యోగులంతా పనిచేయాలని సూచించారు.ఇక మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయనకు ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముమ్మా తిరుమల కృష్ణబాబు,బిజెపి నాయకులు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:16/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 181913
2nd Prize Rs.7000/- 49318
3rd Prize Rs.3500/-
14203 16702 27615 49612 56534
56727 59169 69156 78009 80182
4th Prize Rs.200/-
1197 4714 5725 5757 6060 6324 8300
9187 9256 9716
5th Prize Rs.100/-
0633 1994 4038 5273 5691 5728 6403
6435 7820 9705
6th Prize Rs.50/-
0002 1362 2616 4226 5841 7249 8790
0093 1452 2823 4397 6049 7252 8819
0099 1476 2900 4420 6061 7261 8952
0114 1567 2940 4902 6088 7598 9141
0166 1693 3324 4924 6185 7656 9536
0286 1736 3531 4969 6267 7837 9560
0441 1741 3562 4972 6270 7946 9575
0502 2000 3694 5000 6420 7983 9750
0884 2020 3773 5133 6458 8112 9909
0910 2224 3786 5301 6523 8355 9975
1024 2283 3821 5386 6895 8415
1049 2430 3871 5477 6956 8495
1136 2502 3875 5559 7015 8524
1212 2541 4136 5572 7043 8655
1345 2593 4156 5823 7233 8771

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 921976
2nd Prize Rs.7000/- 00759
3rd Prize Rs.3500/-
04265 11720 14947 23609 43188
72220 77345 78379 83541 93658
4th Prize Rs.200/-
1209 2791 4624 4809 5266 5926 6076
6725 6840 7321
5th Prize Rs.100/-
0252 2591 2908 4596 5303 5895 8256
9200 9324 9540
6th Prize Rs.50/-
0107 1319 3297 4290 5796 7726 9549
0141 2024 3310 4380 5855 7783 9551
0149 2334 3353 4517 6010 7789 9559
0398 2397 3365 4685 6116 7882 9580
0479 2585 3397 4749 6132 7883 9617
0503 2618 3567 4785 6168 7968 9695
0543 2652 3593 4806 6194 8301 9846
0567 2861 3596 4825 6213 8371 9855
0710 3003 3601 4838 6508 8534 9886
0895 3015 3737 4869 6814 8543 9955
1023 3018 3800 4962 6941 8601
1067 3072 3810 5034 6979 8641
1107 3129 3845 5419 6988 8653
1200 3154 3966 5525 7556 8669
1294 3268 4077 5643 7706 8820

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:16/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 272757
2nd Prize Rs.7000/- 05807
3rd Prize Rs.3500/-
05943 20660 25603 43081 47753
63788 76141 84553 85404 99200
4th Prize Rs.200/-
0089 0940 2925 3135 3510 6478 7021
7149 8080 9094
5th Prize Rs.100/-
0194 0449 0725 1835 3924 5036 5056
5853 5897 9914
6th Prize Rs.50/-
0012 1239 3102 4458 5906 6796 8948
0126 1330 3181 4697 5911 6876 9051
0133 1652 3240 4724 5950 6896 9370
0233 1720 3266 4766 6052 7145 9453
0380 2023 3331 4797 6124 7163 9458
0465 2138 3371 4955 6161 7290 9676
0498 2222 3393 4969 6308 7410 9705
0547 2233 3773 5240 6340 7606 9744
0592 2320 3947 5360 6410 7902 9772
0597 2670 4034 5421 6514 8010 9927
0604 2711 4098 5426 6525 8207
0636 2991 4099 5649 6568 8575
0845 3003 4290 5710 6714 8623
1108 3044 4401 5763 6750 8705
1143 3051 4422 5833 6787 8868

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 324199
2nd Prize Rs.7000/- 02670
3rd Prize Rs.3500/-
00368 07963 33073 39716 45174
51099 74156 77529 79259 89795
4th Prize Rs.200/-
0464 3617 4211 5116 7134 7165 7491
8700 8746 9235
5th Prize Rs.100/-
1202 1274 3289 5273 5288 7117 7153
8487 8489 9044
6th Prize Rs.50/-
0044 2017 3601 5543 6799 7769 8955
0689 2120 3733 5596 6817 7778 8996
0756 2193 4038 5652 6940 7822 9125
1050 2201 4239 5701 6987 7850 9148
1052 2204 4256 5808 7030 8089 9283
1182 2228 4339 5886 7254 8098 9310
1486 2375 4395 5945 7425 8141 9737
1633 2399 4545 5976 7451 8205 9750
1670 2499 4588 5997 7483 8479 9870
1711 2544 4626 6307 7521 8597 9878
1719 2697 4658 6355 7558 8609
1735 2710 4829 6513 7564 8699
1746 3277 4991 6569 7567 8709
1879 3382 5294 6684 7574 8849
1933 3447 5313 6706 7614 8868

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:16/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 116343
2nd Prize Rs.7000/- 76735
3rd Prize Rs.3500/-
12708 16898 22635 24576 27949
40169 45758 49481 75441 80107
4th Prize Rs.200/-
0600 0756 1395 2901 3017 4060 5135
5573 6565 7276
5th Prize Rs.100/-
3481 4496 4788 5036 6182 6419 8136
8147 8501 9258
6th Prize Rs.50/-
0045 1187 2678 4552 6285 7783 9231
0175 1250 2905 4905 6352 7789 9292
0234 1337 3102 4948 6368 7824 9356
0336 1498 3313 5098 6402 7835 9372
0385 1532 3388 5205 6613 7860 9418
0434 1752 3409 5494 6704 7887 9524
0524 1797 3511 5695 6891 8141 9539
0585 1812 3712 5696 6995 8329 9661
0730 1881 3963 5750 7029 8389 9739
0777 1915 4051 5825 7125 8406 9942
0807 2056 4057 5855 7196 8674
1059 2325 4175 5898 7311 8702
1110 2326 4325 5999 7368 8753
1116 2560 4471 6217 7655 8960
1185 2674 4524 6229 7723 9027

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 863805
2nd Prize Rs.7000/- 98291
3rd Prize Rs.3500/-
02955 06878 14387 22380 25059
57755 60637 82102 87501 89172
4th Prize Rs.200/-
1089 1210 1426 1512 2838 4772 5546
6718 7235 9169
5th Prize Rs.100/-
1225 2162 4424 5392 5405 6272 8067
8171 9180 9389
6th Prize Rs.50/-
0022 1660 3728 5432 6597 8488 9204
0034 1684 3765 5437 6775 8516 9288
0122 1881 3879 5453 6804 8541 9495
0206 1923 4093 5619 6941 8560 9503
0232 1961 4285 5632 7169 8591 9511
0382 2098 4405 5645 7180 8640 9551
0459 2295 4645 5676 7218 8652 9700
0607 2484 4814 5705 7330 8705 9716
0625 2836 4838 5706 7537 8735 9749
0749 2850 4887 5832 7585 8788 9809
0919 2982 4924 6063 8222 8857
0922 3133 4967 6206 8226 8876
1184 3433 5084 6441 8261 8921
1238 3593 5169 6455 8438 9001
1585 3634 5193 6511 8444 9013

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:16/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 438202
2nd Prize Rs.7000/- 51410
3rd Prize Rs.3500/-
15718 25334 36562 51136 53326
59789 71307 84255 92560 94890
4th Prize Rs.200/-
0740 1983 2235 2826 3540 5173 5560
8904 9406 9475
5th Prize Rs.100/-
0546 0575 1032 1213 5119 5488 6764
6997 9101 9970
6th Prize Rs.50/-
0058 1776 3779 5170 6819 8004 9320
0117 1810 3818 5184 6840 8053 9412
0346 1898 3927 5304 6885 8157 9456
0371 2020 4031 5322 7103 8242 9517
0405 2140 4230 5402 7408 8511 9540
0529 2414 4263 5516 7550 8648 9707
0573 2787 4316 5597 7612 8717 9752
0774 2877 4438 5667 7639 8718 9831
0887 3032 4455 5972 7646 8819 9838
1182 3263 4510 6003 7680 8866 9895
1379 3268 4642 6405 7681 8929
1484 3466 4643 6407 7715 8975
1546 3668 4743 6414 7740 8998
1756 3697 4977 6521 7843 9064
1757 3732 5090 6787 7920 9309

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 685718
2nd Prize Rs.7000/- 01678
3rd Prize Rs.3500/-
08582 10429 35973 49131 53512
55617 57861 78630 81087 98985
4th Prize Rs.200/-
0027 0516 1214 2086 4423 4664 6089
6475 7442 8159
5th Prize Rs.100/-
0395 2744 2949 4344 5002 7559 8412
8469 9159 9557
6th Prize Rs.50/-
0075 1257 2565 4078 5989 7599 9054
0137 1336 2586 4197 6106 7706 9157
0153 1433 2619 4257 6139 7921 9161
0329 1501 2631 4352 6328 8117 9316
0366 1890 2638 4366 6587 8160 9397
0375 1905 2781 4421 6620 8167 9416
0393 2016 2953 4483 6699 8238 9476
0550 2223 3013 4702 6818 8409 9651
0710 2270 3050 4883 6920 8444 9749
0801 2343 3108 5178 7036 8600 9849
0802 2379 3644 5431 7152 8888
1014 2443 3753 5719 7359 8933
1033 2463 3802 5911 7422 8936
1117 2529 3830 5922 7448 8970
1132 2549 3879 5942 7517 8987

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:16/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 132528
2nd Prize Rs.7000/- 48731
3rd Prize Rs.3500/-
05610 12793 16598 22007 39498
42820 44003 54713 67173 71948
4th Prize Rs.200/-
0551 1366 1383 1447 2026 2705 3477
6063 6155 7687
5th Prize Rs.100/-
0285 1204 2285 2776 3279 4392 4761
5070 8135 9298
6th Prize Rs.50/-
0122 1880 3419 5111 6125 7993 8941
0334 1912 3604 5379 6228 8190 8962
0417 2032 3611 5585 6436 8206 8987
0465 2183 3677 5589 6708 8244 9078
0607 2241 3752 5592 6739 8290 9129
0632 2447 3839 5632 6779 8346 9246
0707 2532 4194 5644 6809 8609 9325
0717 2566 4358 5680 6829 8665 9354
1161 2575 4462 5704 6902 8681 9587
1252 2654 4522 5727 6987 8691 9643
1281 2677 4675 5844 7362 8702
1588 3095 4823 5948 7425 8727
1688 3104 4855 5990 7755 8868
1862 3122 4864 5994 7759 8880
1863 3232 4922 6067 7981 8897

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 556574
2nd Prize Rs.7000/- 36610
3rd Prize Rs.3500/-
12298 24671 41058 42461 55196
62669 74967 87745 94307 96368
4th Prize Rs.200/-
2736 3241 5354 6732 6808 7362 8223
8899 9281 9655
5th Prize Rs.100/-
1315 1675 1954 4551 6688 6904 7291
7557 7992 8582
6th Prize Rs.50/-
0136 1416 2668 4385 6315 7495 8989
0137 1628 2675 4399 6430 7565 9061
0207 1643 2745 4404 6549 7700 9139
0286 1683 2773 4588 6611 7834 9231
0347 1698 2924 4789 6703 7943 9270
0569 1712 2928 4830 6709 7964 9349
0832 2011 2956 4867 6749 7970 9452
0877 2080 3000 5005 6773 8130 9522
0891 2101 3071 5166 6856 8134 9823
1112 2152 3488 5234 6865 8496 9861
1178 2201 3750 5801 7006 8563
1223 2415 3796 5805 7119 8685
1251 2480 3848 5878 7125 8704
1256 2629 4122 5965 7205 8790
1300 2659 4261 6015 7249 8868

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:16/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 742123
2nd Prize Rs.7000/- 75744
3rd Prize Rs.3500/-
18674 29100 29909 31666 42352
42835 53996 75178 86404 97208
4th Prize Rs.200/-
0437 1329 2388 2601 3484 7180 8845
8987 9087 9364
5th Prize Rs.100/-
1251 2867 3817 4067 6022 6037 6562
7128 8418 9739
6th Prize Rs.50/-
0098 1576 2497 4201 6216 7676 9008
0101 1579 2585 4798 6223 7819 9142
0251 1588 2686 5009 6303 8062 9228
0295 1601 2879 5039 6332 8148 9454
0351 1612 2916 5053 6397 8271 9553
0425 1728 3153 5084 6430 8504 9606
0439 1730 3263 5167 6496 8610 9701
0453 1836 3449 5258 6738 8766 9784
0464 2001 3536 5621 6844 8767 9845
0662 2077 3691 5868 6983 8768 9867
0663 2122 3791 5977 7049 8808
1075 2199 3804 6054 7210 8813
1116 2441 3879 6071 7253 8853
1159 2455 4040 6095 7479 8890
1555 2476 4159 6206 7548 8960

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 574836
2nd Prize Rs.7000/- 17985
3rd Prize Rs.3500/-
17611 28801 39140 41425 52478
63816 74717 85528 96349 96931
4th Prize Rs.200/-
0528 0853 1900 2345 2604 3060 4642
5817 9435 9743
5th Prize Rs.100/-
0508 2749 3157 3858 5563 6618 7700
8566 9653 9896
6th Prize Rs.50/-
0426 2369 3666 4787 5949 6995 8364
0663 2489 3769 4795 6040 7239 8367
0666 2710 4072 4830 6104 7317 8651
0741 2777 4099 5116 6142 7319 9003
0843 2843 4108 5236 6201 7328 9061
1206 2931 4226 5339 6260 7349 9091
1354 3103 4340 5364 6294 7362 9123
1358 3148 4355 5435 6304 7514 9508
1436 3199 4366 5509 6514 7643 9652
1574 3272 4436 5546 6525 7838 9683
1969 3287 4452 5576 6614 7849
2030 3373 4563 5599 6663 7853
2087 3456 4577 5719 6694 7960
2186 3633 4722 5772 6764 8146
2324 3635 4750 5903 6989 8250

# లోక్‌సభ కొత్త స్పీకర్ 26న ఎన్నిక

మేకర్లుగా మారిన టిడిపి,జెడియుల్లో ఒకపార్టీకి రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎంవిఎ నేత ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ స్పీకర్ బరిలోకి దిగితే టిడిపికి ఎంవిఎ మద్దతిస్తుందని ఒక ఫీలర్ విసిరారు. ఎన్డీయే మిత్రపక్షాలకే దక్కుతుందా లేక ఈసారి కూడా కేవలం బిజెపి అభ్యర్థికే స్పీకర్ పదవి వెళుతుందా అన్నది జోరుగాచర్చ సాగుతోంది. 2014లో తొలిసారి ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మధ్యప్రదేశ్‌కు చెందిన సుమిత్రా మహాజన్ స్పీకర్‌గా పనిచేసి అందరి మన్ననలు పొందారు. అలాగే 2019లో రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఓంబిర్లాకు స్పీకర్‌పదవి వరించింది. ఆయన హయాంలోనే ట్రిపుల్ తలాక్, జమ్ముకాశ్మీర్ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణచట్టం, జనభా నమోదు పట్టిక వంటి బిల్లులు ఆమోదం పొందాయి. ఇపుడు 2024లో కొత్తగా ఆయన్నే వరించినా ఆశ్చర్యంలేదు. అయితే మధ్యప్రదేశ్‌నుంచి వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ వంటి వారు కూడా ఎన్నికయినందున ఈసారి ఎన్డీయే మిత్రపక్షాలకు వెళుతుందా లేక స్వపక్షంలోనే సీనియర్ నాయకులకు వెళుతుందా అన్నది అంతుబట్టకుండా ఉంది. ఒకవేళ ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే కూటమికే ఆ పదవి వెళుతుంటే ఎవరికి వెళ్లవచ్చన్న భావన కూడా వ్యక్తం అవుతోంది.

ఇందులో గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన దగ్గుబాటి పురందీశ్వరి పేరుకూడా చర్చకు వస్తోంది. అయితే 24తేదీ తర్వాత కానీ బిజెపి ఈ స్పీకర్ ఎంపికపై నోరు మెదపకూడదని నిర్ణయించుకుంది. ఈలోపే హైకమాండ్‌లోని టాప్ సీనియర్లు స్పీకర్ పదవికి అర్హులైన క్రోడీకరించిన అభ్యర్థుల జాబితాపై కసరత్తులుచేసారని అంచనా. అయితే ఇదే విషయమై 17వ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా స్పందిస్తూ లోక్‌సభ స్పీకర్ ఎంపిక తనపరిదిలో ఉండదని, స్పీకర్ ఎన్నిక నియామకం ఎంపిక అన్నీ కూడా రాజకీయ పార్టీలపరిధిలోనే ఉంటుందని స్పష్టంచేసారు.

# నేడు, రేపు పిడుగులు, వానలు

టపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు, గొర్రెల కాపరులు చెట్లు, స్తంభాలు, టవర్స్ కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి కాకినాడ రూరల్‌లో 83 మిమీ, ఏలూరు జిల్లా నిడమర్రు 80.7మిమీ, విజయనగరంలో 70మిమీ, అల్లూరి జిల్లా కూనవరంలో 48.5 మిమీ, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 47.5 మిమీ, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 45మిమీ, కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 31.5 మిమీ చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు.

**విజయవాడ, మంగళగిరి, గుంటూరులో భారీ వర్షం**

ఆదివారం రాత్రి విజయవాడ, గుంటూరుతోపాటు మంగళగిరి ప్రాంతాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది.సుమారు 40 నిముషాలపాటు పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఆ తర్వాత తెనాలి, గుంటూరు మీదుగా విస్తారంగా వర్షం కురిసింది. దీంతో ఆయా మార్గాల్లో ట్రాఫిక్‌కు ఒకింత అంతరాయం కలిగింది. రోడ్లు, సైడుకాల్వల్లో భారీగా వర్షం నీరు చేరుకోవటంలో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు.

# త్వరలోనే మహిళలకు 'ఫ్రీ బస్సు'

యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రణాళిక చేపట్టారన్నారు.

**రవాణా, క్రీడా శాఖలలో పెన్ను మార్పులు తీసుకువస్తాం**

రవాణా శాఖలో పెను మార్పులు తీసుకొచ్చి రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రతి తల్లిదండ్రుల కంట్లో కన్నీరు రాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. రూ.4700 కోట్ల లాభం గడించిన 4వ అతి పెద్ద శాఖలో రవాణా శాఖ ఒకటన్నారు. మహిళల ఉచిత ప్రయాణం విషయంలో పక్క రాష్ట్రాలలో కొన్ని సమస్యలు తలెత్తాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రక్షాళన చేసి త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడా శాఖలో గత ప్రభుత్వం కోట్లు అవినీతి జరిగిందని త్వరలో అన్నీ బయటకు తీస్తామని తెలిపారు. గ్రామీణ, పేద వర్గాలకు చెందిన క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వారికి క్రీడా రంగంలో ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగు తుందని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి కుటుంబ అక్రమాలను బయటికి తీస్తామని మంత్రి రాముడు అన్నారు. మేలు చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే అధిక స్థాయిలో ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసి ప్రజల సొమ్మును కాజేసిన కుటుంబం పెద్దిరెడ్డి దన్నారు.

ఆరు నెలల్లో పెద్దిరెడ్డి చిట్టా తీసి అన్నీ బయట పెడతామని తెలిపారు. గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి ఓటమి భయంతో కోట్లు ఖర్చు చేసి కేవలం స్వల్ప ఓట్లతో గట్టున పడ్డారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. రెవెన్యూ వ్యవస్థలో అధికంగా అక్రమాలు జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన భూమిని రెగ్యులైజేషన్ చేసుకోవడానికి కార్యాలయానికి వెళ్తే 30-40 వేలు డిమాండ్ చేశారన్నారు. సర్వేయరు వద్ద నుంచి ఆర్ఐ, తహసీల్దారు, ఆర్డీవో ఇలా ఒక్కో మెట్టుకు ఒక్కో ధర కల్పించి పేద ప్రజల ఉసురు పోసుకున్నారన్నారు. అసైన్‌మెంట్ కమిటీ విషయంలో నూతన ప్రణాళికలను రూపొందించే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## సంస్కరణలు

జేయాలన్నారు.దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడవుందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్‌ను సిద్ధం చేయాలని తెలిపారు.బైజూస్ కంటెంట్,ఐఎఫ్‌బి వినియోగం మీద సమగ్ర నోట్ ఇవ్వాలని సూచించారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విషయంలో ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 17-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి పూర్తి,
చిత్త మ.1.50,
వర్జ్యం రా.7.55-9.39,
దు.మ.12.42-1.35, 2) మ.3.20-4.13
శుభ సమయం : ఉ.6.44-7.15,
సా.4.30-5.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. కోపతాపాలకు వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు వేధిస్తున్న సన్నిహితుల సహాయంతో తీరుస్తారు. భాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇతరుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ఊహించని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. ధన, వస్తు, లాభాలు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు చికాకు కలిగిస్తాయి. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**మకరం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మీనం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి భక్తుడిలో సంతోషం చూసేలా పనిచేస్తా

## సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

## సిఎం విజన్‌కు తగ్గట్లు తిరుమలలో పాలన

## టిటిడి నూతన ఇఒ శ్యామలరావు



ఆదివారం టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు స్వీకరిస్తున్న జె.శ్యామలరావు, అనంతరం ధ్వజస్థంభానికి ప్రణమిల్లుతున్న దృశ్యం

**తిరుమల,జూన్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా స్వామిని చూశామని వెళ్ళేలా పనితీరు సాగిస్తానని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తానని టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ప్రతి భకుడిలో భగవంతుని చూసుకునేలా చక్కటి,సంతృప్తికర దర్శనమ్ చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తానన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌కు తగ్గట్లు తిరుమలలో చక్కటి వ్యవస్థను ఏర్పాటు చేస్తానన్నారు. టిటిడి నూతన ఇఒగా నియమితులైన జె.శ్యామలరావు ఆదివారం మధ్యాహ్నం వేంకటేశ్వరస్వామి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. సెలవులో ఉన్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి నుండి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. సాంప్రదాయం ప్రకారం నూతన ఇఒ శ్యామలరావు దంపతులు రంగనాయకుల మండపంలో ఇఒగా ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, గౌతమి నూతన ఇఒకు ఆలయ మర్యాదలతో అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హిందువులకు పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల అని, ఇక్కడ పవిత్రతను కాపాడేలా చూస్తానన్నారు. టిటిడి ఇఒగా స్వామివారి చెంత సేవచేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టమన్నారు. ఆ దేవదేవుని దయతోనే తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో పనిచేసే భాగ్యం దక్కిందన్నారు. టిటిడిలో మంచి పరిపాలన సాగించేలా చూస్తానన్నారు. జవాబుదారీ తనంతో తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా వెళ్ళేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆగమోక్తంగా స్వామివారికి కైంకర్యాలు సక్రమంగా నిర్వహించడంతోబాటు తిరుమలకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భక్తులకు చిన్నపాటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. టిటిడి నిధులు సక్రమంగా వినియోగించేలా చూస్తానన్నారు. అంతకుముందు నూతన ఇఒ శ్యామలరావు దంపతులు ఆలయ సాంప్రదాయం మేరకు తోలుత వరాహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వెంకన్న ఆలయంకు చేరుకుని ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడిసివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,డిప్యూటీ ఇఒ పెంచలకిశోర్ ఉన్నారు.

### నిమిషాల్లోనే భక్తుల సౌకర్యాలపై ఆరా

సామాన్యభక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని, భక్తులు స్వామివారిని దర్శించుకుని సంతోషంగా వెళ్ళేలా చూస్తానని చెప్పిన మాట ప్రకారమే నూతన ఇఒ శ్యామలరావు తనదైన రీతిలో పనితీరు మొదలుపెట్టారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన నిమిషాల్లోనే కిలోమీటర్లు దూరం బారులుతీరిన సామాన్య భక్తుల క్యూలైన్లను ఆయన తనిఖీ చేశారు. అక్కడ క్యూలో నిలబడిన భక్తులను పలకరించి వారికి అందుతున్న సౌక ర్యాలు, ఇబ్బందులును అడిగి తెలుసుకున్నారు. ఇలా వెలుపల క్యూలైన్లలో భక్తులకు చిన్నపాటి ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## భోగశ్రీనివాసుడికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం



**తిరుమల,జూన్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని పంచబేరాలలో ఒకటైన భోగశ్రీని వాస మూర్తిని పల్లవరాణి సామవై ప్రతిష్ఠించిన రోజు గుర్తుగా ఆదివారం ఉదయం ఆలయంలో భోగశ్రీనివాస మూర్తికి ప్రత్యేక సహస్రకళశాభిషేకం నిర్వహించారు. ఆలయంలోపల గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాస మూర్తిని, విశ్వక్సేనులనుకొలువుదీర్చారు. శ్రీనివాసమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో అబిముఖంగా కౌతుకమూర్తి భోగశ్రీనివా సమూర్తిని, ఆయనకు అభిముఖంగా విశ్వక్సే నుల వారిని ఉంచారు. అనంతరం మూలమూర్తిని భోగశ్రీనివా సమూర్తికి కలుపుతూ దారంకట్టి అనుసం ధానం చేశారు. భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చకులు ప్రత్యేక సహస్రకళశాభిషేకం వైభవంగా జరిపించారు. ఆర్జితసేవలన్నీ యధావిధిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంప తులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ దీక్షి తులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పడికావలి ఏఇఒ నాయక్ ,అర్చకులు పాల్గొన్నారు.




ఆదివారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు, పాల్గొన్న సభ్యులు

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌ను బలోపేతం చేయాలి


### టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టిఎ) రాష్ట్ర కార్యవర్గ వర్గ సమావేశం ఆదివారం ఇక్కడి ఎన్టీఆర్ భవన్‌లో సహాధ్యక్షుడు సిహెచ్.పద్మావతి అధ్యతన జరిగింది. ఈ సమావేశంలోపలు తీర్మానాలు ఆమోదించారు.. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షుడు మూలక అప్పారావుకు ఘననివాళులర్పించారు. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. అదే విధంగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను బదిలీ చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర శిక్షణా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని విజ్ఞప్తి చేవారు. జీవో 117ను రద్దుచేయాలని, మునిసిపల్ ఉపాధ్యాయుల జీవో నెంబర్ 84ను రద్దుచేయాలని తీర్మానం చేశారు. అన్ని యాజమాన్యాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. ఖాళీ అయిన ఎన్‌టిఎ అధ్యక్ష స్థానంలో నడిపినేని వెంకట్రావు (ప్రకాశం) మిగిలిన ఖాళీల్లో ప్రధాన కార్యదర్శిగా బొనిగల హైమారావు (గుంటూరు), ఆర్థిక కార్యదర్శిగా జె.శ్రీనివాసరావు (కృష్ణా)లను నూతనంగా నియమించటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి సభ్యుడు పి. అశోక్‌బాబు మాట్లాడుతూ, ఎన్‌టిఎ సంఘాన్ని బలోపేతం చేయాలని, అన్ని జిల్లాలో ఎన్‌టిఎ సభ్యత్వం చేపట్టాలని కోరారు. మరో ముఖ్యఅతిథి కృష్ణా,గుంటూరు జిల్లాల మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ, నూతన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అన్నారు. ఎన్‌టిఎ సీనియర్ నాయకుడు సిహెచ్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, ఎన్‌టిఎని సభ్యత్వంలో రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలపాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సంఘ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.నరేంద్ర, చింతా నాగరాజు, రెడ్డి రమేష్, బివి నాగేశ్వరరావు, పిటి రంగనాథ్, ముజీయిద్దీన్, రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమరావు ప్రకటన చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు రైల్వే కొత్త ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్

**గుంతకల్లు రైల్వే, జూన్ 16 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ కొత్త ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్‌ను నియమిస్తూ రైల్వేశాఖ నిర్ణయించింది. రైల్వే బోర్డు యాజమాన్యపు ప్రత్యేక సంచాలకులు రవిందర్ పాండే ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పిసిఇగా పని చేస్తున్న రామకృష్ణ ఈ నెల 30న పదవి విరమణ గావిస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం నైరుతి రైల్వే జోన్‌లో పిసిఇగా పనిచేస్తున్న బ్రహ్మానందంను నియమించారు.

## రెండోరోజు నారా లోకేష్ 'ప్రజాదర్బార్'



**మంగళగిరి,జూన్ 16,ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చిన విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెండో రోజు "ప్రజాదర్బార్" నిర్వహించారు.ఉండవల్లిలోని నివాసంలో యువనేత స్థానిక ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు."ప్రజాదర్బార్" కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి విశేషమైన స్పందన వచ్చింది,పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. డిఎస్సీ-2008, జీవో నెం.39 ప్రకారం ఎంటిఎస్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 2,193మందిని రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యువనేతను కలిసి విన్న వించారు.గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా చెల్లించనందున తన పాలిటెక్నిక్ సర్టిఫికేట్లు నూజివీడు కాలేజి నుంచి ఇప్పించాలని జగదీష్ అనే విద్యార్థి కోరారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సేవలను 62ఏళ్ళ వరకు కొనసాగించాలని సిబ్బంది కోరారు.నులకపేట ఎంపియూపి ఉర్దూ ప్రభుత్వ పాఠశాల్లో 9వ తరగతి విద్యా బోధనకు అనుమతి ఇవ్వాలని పాఠశాల పేరేంట్స్ కమిటి సభ్యులు యువనేత దృష్టికి తీసుకొచ్చారు.అరుదైన వ్యాధితో బాధపడుతున్న 5నెలల తన మేనల్లుడికి వైద్యసాయం అందించాలని మంగళగిరికి చెందిన షేక్ నజీనా కోరారు.డిగ్రీ,ఎంబియే పూర్తిచేసిన తనకు,తన సోదరికి ఉద్యోగాలు కల్పించాలని తాడేపల్లికి చెందిన కె.కిరణ్‌బాబు,కే. మౌనిక విజ్ఞప్తి చేశారు.దివ్యాంగుడైన తనకు 40ఏళ్ళు వచ్చినా ఉద్యోగం రాలేదని,గత ప్రభుత్వంలో నష్టపోయానని, జీవనోపాది కల్పించాలని తాడేపల్లికి చెందిన బి.శ్రీనివాసరావు లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.శాశ్వత నివాసం లేనందున తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వడ్డేశ్వరం రాధా రంగా నగర్‌కు చెందిన యర్రంశెట్టి సీతారాములు,బొంతల మారుతీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.అంగన్‌వాడీ హెల్పర్‌గా పనిచేస్తున్న తనకు ధర్నా చేశామనే నెపంతో గత ప్రభుత్వం ప్రమోషన్ నిలిపివేసిం దని,ఇప్పించాలని ఉండవల్లికి చెందిన కొలనుకొండ రాజేశ్వరీ లోకేష్‌ను కలసి కోరారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన పెదపూడి మార్తమ్మ విజ్ఞప్తి చేశారు.ఆయా సమస్యలను విన్న లోకేష్ పరిష్కారానికి కృషిచేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## త్యాగనిరతిని పెంపొందించే బక్రీద్: మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో త్యాగనిరతిని పెంపొందించే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు అని రాష్ట్ర విద్య,ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందని తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

## 19న బాధ్యతలు స్వీకరించనున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్



**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ ఈనెల 19న తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ,సాంకేతిక శాఖల బాధ్యతలను పవన్‌కు కేటాయించిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ ఆలోచనలకు, జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్న శాఖలను కేటాయించటంతో పార్టీశ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## రైతును హతమార్చిన ఒంటరి ఏనుగు

### రామకుప్పంలో సంఘటన, ఐదు లక్షల ఆర్థికసాయం



కన్న నాయక్(ఫైల్)

**కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్దగల పశువుల క్షేత్రంనుంచి ఇంటికి తిరిగి వస్తున్న ఓ రైతుపై హఠాత్తుగా ఒంటరి ఏనుగు దాడి చేసి హతమార్చిన సంఘటన రామకుప్పం మండలం పులిమడుగు తాండాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు పులిమడుగు తాండాకు చెందిన రైతు కన్న నాయక్ (73) శనివారం రాత్రి తమ వ్యవసాయ పొలాల వద్దగల పశువుల షెడ్డులో పశు వులకు మేతపెట్టి ఇంటికి రోడ్డు మార్గంలో తిరుగుప్రయాణ మయ్యాడు. మార్గమధ్యలో సౌందర్ నాయక్ అనే రైతు టమోటా పొలంలో నుంచి ఒక్కసారిగా వచ్చిన ఒంటరి ఏనుగు కన్ననాయక్‌పై దాడికి దిగింది. తన తొండంతో ఒక్కసారిగా కన్ననాయక్‌ను పైకి ఎత్తి దూరంగా విసిరేసినట్లు తెలిపారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ కన్న నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం వద్దకు వెళ్లిన కన్ననాయక్ ఎంతసేపటికి తిరిగిరాకపోవడంతో కుటుంబీకులు గాలించగా తీవ్రగాయాలతో ఉన్న రక్తనాయక్ మృతదేహాన్ని గుర్తించారు. విషయాన్ని అటవీ అధికారులకు తెలియజేశారు. ఆదివారం ఉదయం చిత్తూరు అటవీ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి, కుప్పం డిఎస్పీ శ్రీనాథ్, ఎఫ్ఆర్వో జయశంకర్‌లు సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి, దేశం నేతలు ఆనందరెడ్డి, కృష్ణా నాయక్, మునస్వామి, పత్ర నారాయణ, తదితరులు ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

## ఫర్నిచర్ అప్పగించని జగన్ నీతులు చెప్పడమా?

### నాడు 'కోడెల'పై అసత్య ఆరోపణలు చేసి పొట్టన పెట్టుకొన్నారు: మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష నేత జగన్ ఇంట్లో ఉన్న ప్రభుత్వ ఫర్నిచర్ సరెండర్ చేయకుండా వాడు కుంటూ, వైఎస్సార్సీ నేతలు నీతులు చెప్పటం సిగ్గుచేటని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాదన పేర్కొ న్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, గతంలో ఫర్నిచర్ విషయంలో టిడిపి నాయకుడు, ఎపి రాష్ట్ర మాజీ స్పీకర్ దివంగత కోడెల శివప్రసాద్‌పై అసత్య ఆరోపణలు చేసిన వైఎస్సార్సీ నాయకులు ఇపుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కోడెల శివప్రసాద్ తప్పు చేసి చనిపోలేదని, వైఎస్సార్సీ నేతల వేధింపులకు గురై చనిపోయారన్నారు. కోడెలది ఆత్మహత్య కాదని, వైఎస్సార్సీ నేతలు చేసిన హత్య అని అన్నారు. నాడు కోడెల శివప్రసాద్‌పై లేనిపోని నిందలు వేసి మంచి మనిషిని పొట్టనబెట్టుకోవటమే కాక కోడెల కుటుంబాన్ని మొత్తం మానసిక క్షోభకు గురిచేశారన్నారు. కె.ట్యాక్స్ అని, ఫర్నిచర్ అని 30 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబంపై లేని మరకలు మోపారన్నారు. తన ఇంటి నుంచి ఫర్నిచర్ తీసుకెళ్లాలని, అప్పటి స్పీకర్‌కు రెండు సార్లు కోడెల లేఖలు రాసినా పట్టించుకోకుండా తప్పుడు కేసులు పెట్టటం మీ కక్షసాధింపు చర్యలకు నిదర్శనం కాదా? అని ప్రశ్నిం చారు. తాడేపల్లి, లోటస్ పాండన ఇళ్లకు రూ.50 కోట్లు సిఎంఒ ఖాతా నుంచి తీసుకువచ్చి ఫర్నిచర్, ఇతర వసతు లను తన నివాసంలో అమర్చుకున్నారని అన్నారు. ఆ ఫర్ని చర్‌ను తిరిగి అప్పగిస్తానని ప్రతిపక్షనేత జగన్ ఇప్పటివరకు ప్రభుత్వానికి ఒక్కలేఖ కూడా రాయలేదన్నారు. నేడు ఆ భగ వంతుడు కోడెల కుటుంబాన్ని కడిగిన ఆణిముత్యం లాగా జనాల్లోకి నిలిపారన్నారు. వారిపై నిందులు మోపిన వారి దొంగబుద్ధిని రాష్ట్ర ప్రజలు మొత్తం తెలుసుకునే విధంగా చేశాడన్నారు. కర్మసిద్ధాంతం ప్రతిఒక్కరూ నమ్మాల్సిందేనని మంత్రి 'అనగాని' పేర్కొన్నారు. జగన్‌రెడ్డి కోడెలకే చేసిందే ఈరోజు తనకు తిరిగి వచ్చిందన్నారు. అది కూడా ఒక్క ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత, ప్రజలు జగన్ దొంగ బుద్ధి చూసి నేడు ఛీ కొడుతున్నారని తెలిపారు. ప్రజల్లో ఈ అరాచకాలపై చర్చజరగాలని అనగాని పేర్కొన్నారు. జగన్‌కి ఏమాత్రం నైతిక విలువలున్నా, ప్రభుత్వ సొమ్ముతో తన ఇంట్లోకి కొనుగోలు చేసిన ఫర్నిచర్‌ను ప్రభుత్వానికి అప్పగించాలని మంత్రి 'అనగాని' అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడు మృతి

### మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**రేణిగుంట, జూన్ 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి శ్రీకట్ట పుట్టాలమ్మ దేవస్థానం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. **వివరాలు** తెలంగాణ జడ్జర్లకు చెందిన గిరి(40), తిరుపతికిచెందిన మహేష్, హైదరాబాద్‌కు చెందిన అరుణ్ తిరుపతిలోని రెడ్డిభవన్ హోటల్‌లో ప్లంబింగ్ వర్క్ చేస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో ఓ ద్విచక్రవాహనంపై రేణిగుంట మండలం మామండూరు వాటర్ఫాల్ వద్దకు వెళ్లారు. విహార యాత్ర ముగించుకుని అదే ద్విచక్రవాహనంలో తిరిగి వస్తుండగా కరకంబాడి శ్రీకట్ట పుట్టాలమ్మ దేవస్థానం వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను 108 ద్వారా చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి గిరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. రేణిగుంట అర్బన్ సిఐ మల్లికార్జున్ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐపిఎస్ అధికారి బిందు మాధవ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత



**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపీఎస్ అధికారి గరికపాటి బిందు మాదవ్‌పై ఉన్న సస్పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయనను వెంటనే సర్వీసుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులో ఆదేశించింది. ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లాల్లో అల్లర్లు జరిగాయి. హింసాత్మక ఘటనలు జరిగిన నేపథ్యంలో అప్పటి పల్నాడు జిల్లా ఎస్పీగా ఉన్న బిందుమాదవ్‌ను సస్పెండ్ చేస్తూ గతంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఘటనలు జరిగిన ఐపిఎస్ అధికారి బిందుమాదవ్ వివరణ ఇచ్చారు. వివరణను పరిశీలించిన అనంతరం సంతృప్తి చెందిన అధికారులు సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసారు.పల్నాడులో పోలింగ్ రోజున అవాంఛనీయ ఘటనలు పలు చోటు చేసుకున్నాయి. పలు స్టేషన్లలో ఇందుకు సంబంధించి కేసులు నమోదైయ్యాయి. ఈవీఎంల ధ్వంసం ఘటనలు ఈ జిల్లాలో చోటు చేసు కున్నాయి. ఇందుకు బింధు మాధవ్ ముందుస్తు చర్యలను తీసుకోనందునే ఇలా జరిగాయనే ఫిర్యాదులు ఇసి వరకు వెళ్ళి సస్పెన్షన్‌కు గురయ్యారు. ప్రభుత్వం ఇప్పుడు ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేసింది.

## రాష్ట్ర టిడిపి నూతన అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు

### జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు వెల్లడి



**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను నిమమించినట్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదివారం రాత్రి ప్రకటించారు. విశాఖపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షునిగా సమర్ధవంతంగా పనిచేసిన పల్లా శ్రీనివా సరావు యాదవ్ నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీని నడిపించటంలో అద్భుత పనితీరు కనబరిచిన పార్టీసీనియర్ నేత, రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు అభినందనలు అని చంద్రబాబు తెలిపారు. ప్రతిపక్షంలో అనేక సమస్యలు, సవాళ్లను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి అచ్చెన్నాయుడు ఎనలేని కృషిచేశారని చంద్రబాబు పేర్కొన్నారు.

## పారిశ్రామిక వేత్తల సహకారంతో గురుకులం రూపు రేఖలు మార్చేస్తా

### ఒక ఇరుకు గదిలో 25 మంది విద్యార్థినులా?: అవాక్కయిన ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి




ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్,జూన్ 16 ప్రభాతవార్త:** ఐదేళ్ళ పాటు నిరుపేద విద్యార్థులు చదువుకునే హాస్టళ్ళను గురించి పట్టించుకోలేదు. నాడు నేడు అంటూ నిధులు మంజూరు చేసుకొని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన అనుచరులు భోంచేసేసారు. రాబోవు ఆరు నెలల్లో చుట్టు పక్కల ఉన్న పారిశ్రామికవేత్తల సౌజన్యంతో గురుకులాలు, హాస్టళ్ళ రూపురేఖలను మార్చి వేస్తానని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తిలోని దళిత బాలికల గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన ఒకచిన్న ఇరుకు గదిలో 25 మంది ఉన్నట్లు గుర్తించి అవాక్కయ్యారు. ఇంత దారుణమా? వయస్సుకు వచ్చిన అమ్మాయిలు పాతిక మంది ఒక గదిలో ఉంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఇక్కడ పరిస్థితి కనీస సదుపాయాల్లేదు. మరుగుదొడ్ల అధ్వాన్నం.పారిశుధ్యం అస్తవ్యస్తం. డైనింగ్ హాల్ చక్కగా నిర్వహిస్తున్నందుకు అధికారులను అభినందించారు.

### ఆర్నెల్లలో శ్రీకాళహస్తి రూపు రేఖలు మార్చేస్తాం

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం రూపు రేఖలను ఆర్నేల్ల లోపల మార్చేస్తానని బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. దళిత బాలికల గురుకులాన్ని పరిశీలించిన తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల వ్యవస్థల్ని వైకాపా శాసనసభ్యుడు బియ్యపు మధు సూదనరెడ్డి తన చెప్పు చేతుల్లో పెట్టుకొని తన స్వార్థానికి వాడుకుంటూ నిరీర్యం చేసారన్నారు.తాను గెలిచిన వారం నుంచి వ్యవస్థలపై దృష్టి సారించానన్నారు. మొదట అవినీతికి ఆలవాలంగా మారిన ఆలయంలో సంస్కరణలు చేపట్టామ న్నారు. తరువాత నిరుపేదల ఇళ్ళకు సంబంధించిన టిడ్కో ఇళ్ళ ఎదుట కొందరు ఆక్రమణ దారులు అడ్డంగా కాంప్లెక్సులు నిర్మించి దారిలేకుండా చేసారన్నారు.వాటిని తొలగించా మన్నారు.మున్సిపాలిటిలో ఆక్రమణలను తొలగించమని గతంలో పలుకుబడికి తలొగ్గిన అధికారులు స్వేచ్ఛగా పని చేయమని సూచించామన్నారు. ఆర్నెల్లలో పుణ్యక్షేత్రం రూపు రేఖలు మార్చటానికి కంకణం కట్టుకున్నామన్నారు.నిరుపేదలు స్వేచ్ఛగా బతకాలన్నది లక్ష్యం అన్నారు.ఐదేళ్ళలో కనీస సదుపాయాల గురించి,సమస్యలను పట్టించుకోలేదన్నారు. మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ఆర్నేల్లో గ్రీన్ ప్యానల్,కజారియా పరిశ్రమల దారులను భాగస్వాముల్ని చేసి ఈ ఆహ్లాదకర వాతావరణంతో కార్పొరేట్ పాఠశాలగా తీర్చిదిద్దుతామని వివరించారు. నిరుపేద విద్యార్థులు చదువు కునే విద్యాసంస్థల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. మీడియా కూడా సమస్యలను నిర్భయంగా రాయాలని సూచించారు.ప్రజలుమార్పు కోరుకొని తమకు అవకాశం కల్పించారు.నేను ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేయాలి. నాతో పాటు అధికారుల తీరు మారాలన్నారు. సుధీర్‌రెడ్డి ప్రిన్సిపల్ ప్రభావతికి, వార్డెన్ సలోనిలకు పలు సూచనలు చేసారు. ఆయనతో పాటు విజయకుమార్ నాయుడు, కంఠా రమేష్, షాకిర్ అలి, కాసరం రమేష్,ముని రాజానాయుడు, పోలూరు శ్రీనివాసులురెడ్డి, గ్రీన్‌ప్యానల్ పరిశ్రమ ఎజిఎం హెచ్ఆర్ డి.బాల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 24th June 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal Outstanding as on 14-06-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | KURNOOL | MASHAPOGU RANGASWAMY | 4667828 | 1 | 138260 | 28 |
| 2 | KURNOOL | SHAIK ANWAR BASHA | 4721127 | 2 | 280536.5 | 57 |
| 3 | KURNOOL | MADIGA DASTAGIRI | 4723953 | 1 | 149673 | 30.42 |
| 4 | KURNOOL | KOLA GOWTHAMI | 4726387 | 1 | 106421 | 21.58 |
| 5 | KURNOOL | DEVID | 4731862 | 1 | 41962.25 | 8.6 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

KURNOOL | 17 June 2024

వార్త

నేరస్తులను శిక్షించటమే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.

-ఆల్బర్ట్ కామూ

# జి7 వేదికపై 'గ్లోబల్‌సౌత్' సవాళ్లు

ప్రపంచంలోని సంపన్న దేశాలకూటమి జి7 సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొన్న మోడీ ప్రపంచ దేశాలకు ఇచ్చిన పిలుపు గ్లోబల్ సౌత్ సాధికారత దిశగానే సాగిందని చెప్పాలి. సాంకేతిక రంగంలో గుత్తాధిపత్యం ఉండకూడదని అది ఏ ఒక్క ప్రాంతానికి పరిమితం కారాదని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు ప్రపంచ దేశాలను ఆలోచింప చేసింది. ఆధునిక సాంకేతికతలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాల్సిన బాధ్యత సంపన్న దేశాలు,అగ్రరాజ్యాలపైనే ఉందని భారతప్రధాని నొక్కిచెప్పారు.సమ్మిళిత సమాజానికి పునాదులు వేయడం ద్వారా అసమానతలు వాటికవే కనుమరుగవుతాయని ఉద్ఘాటించారు. గ్లోబల్‌సౌత్‌కు ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావించి ఈదేశాలను ఒకవిధంగా హెచ్చరించారు. తన 50వ శిఖరాగ్ర సదస్సులో ఏడు సంపన్న దేశాల కూటమి ప్రధానంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, ఉక్రెయిన్‌కు ఆర్థికసాయం, గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం, ఆఫ్రికా వలసలు, ఆర్థికభద్రత, కృత్రిమ మేధపై అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపైనే చర్చించేందుకు జి7కూటమి సమావేశమైంది.ఇక రెండు దేశాలపై జరుగుతున్న యుద్ధాలు ప్రధానచర్చకు వచ్చాయని చెప్పాలి. ఉక్రెయిన్‌పై దండయాత్రను ప్రారంభించిన తర్వాత రష్యా సెంట్రల్ బ్యాంకుకు చెందిన సుమారు 300బిలియన్ డాలర్ల ఆస్తులను యూరోపియన్, అగ్రరాజ్యాలు స్తంభింపచేసాయి.ఇప్పుడు వడ్డీరూపంలో వచ్చే50బిలియన్ డాలర్లు రుణంరూపంలో ఉక్రెయిన్‌కు అందించాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన విధివిధానాలు కూడా రూపొందించాలని తీర్మానించాయి. గాజాలో యుద్ధం ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను జి7 దేశాలు అన్నీకూడా సమర్థించాయి. అయితే ఈలోపు పుతిన్ ప్రతిపాదించిన సంధి సూత్రం ఇందుకు అడ్డంకులు వేసేందుకేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తక్షణమే కాల్పులు విరమించాలని, సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంతోపాటు నాటోలో చేరబోమని లిఖితపూర్వక హామీఇస్తే వెంటనే తమ సైన్యాన్ని వెనక్కి రప్పిస్తామంటూ పుతిన్ జి7 దేశాల కూటమి నేతలకు తనవంతు ప్రతిపాదనగా చూపారు. అయితే రష్యా ఆస్తులు స్తంభింపచేసిన కూటమికి తగినట్లుగానే ధీటుగా రష్యావద్ద ఉన్న యూరోపియన్ ఆస్తులను స్తంభింపచేసే సత్తా తమకు కూడా లేకపోలేదంటూ సంకేతాలిచ్చిన పుతిన్‌కూటమి ప్రతిపాదనలకు తలొగ్గుతారా అన్నది ప్రశ్నార్థకమే. దాదాపు రెండేళ్లకు పైబడి ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రతో ఆచిన్న దేశం వణికిపోయింది. నాటో మద్దతు లేకుండా ఈదేశం పూర్తి స్మశానంగా మారేదని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బ్రిటన్, అమెరికా,ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాలు అందిస్తున్న సాయంతోనే ఉక్రెయిన్ రష్యాపై ధీరోదాత్తంగా పోరాడుతోంది. తాజాగా అందిస్తున్న 50 బిలియన్ డాలర్ల రుణం కూడా ఆదేశానికి ఆపత్‌సమయంలో ఎంతోమేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పగలం. గతఏడాది జరిగిన జి7సదస్సులో చైనా, రష్యావంటి దేశాలు తమ ఆర్థికబలంతో ఇతరులపై ఇష్టాయిష్టాలను రుద్దకుండా ఉండేందుకు 'యాంటీ కోర్సిన్‌ప్యాక్ట్'అవసరమన్న తీర్మానాన్ని జి7కూటమి ఆమోదించింది. అలాగే ఆనాడు జపాన్‌లో జరిగిన ఈ సదస్సులోఅత్యంత విశ్వసనీయమైన కృత్రిమమేధను విశ్వవ్యాప్తం చేయాలని నిర్ణయించారు.కానీ ఇక్కడ ఒక విషయంమనం గుర్తుంచుకోవాలి. ఈ జి7 కూటమికి ఎలాంటి చట్టాలను కూడా చేసే అధికారాలుండవు.అయితే ఆర్థికపరంగా అన్ని దేశాలకు సాయం అందచేతలో కీలకంగా వ్యవహరిస్తాయి. మూడేళ్లక్రితం నిర్వహించినసదస్సులో ఆర్థికమంత్రులు సమావేశమై బహుళజాతి కంపెనీల నుంచి అధికపన్ను కట్టేలావ్యవస్థలు అమలు చేయాలని నిర్ణయించాయి. అలాగే అభివృద్ధిచెందుతున్న దేశాలకు ఆర్థికసాయంచేయడం,వాతావరణంలో ఏర్పడే మార్పులు, అధికవేడిని నివారించే కార్యాచరణ చేపట్టడం వంటివి జి7ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి. తాజాగా ఇటలీలోని అపూలియాలో జరిగిన జి7కూటమి సదస్సులో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, గాజాపై ఇజ్రాయిల్ నరమేధం వంటి వాటిపైనే చర్చకు వచ్చాయి. పనిలోపనిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు స్విట్జర్లాండ్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు అందరినీ ఆహ్వానించడం,రూ.25 వేలకోట్ల మేర రుణప్యాకేజిని జి7 కూటమి అందించేందుకు నిర్ణయించడంపై ధన్యవాదాలు తెలిపేందుకు హాజరైె భారత ప్రధానిమోడీకి కూడా ఆహ్వానంపలికారు. జి7కూటమిలో భారత్ సభ్యదేశం కాదు. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశం మాత్రమే.అయితే ఇటలీ ప్రధాని ఆహ్వానంమేరకు విశిష్ట అతిథిగా హాజరైన ప్రధాని మోడీ అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావించి ప్రపంచదృష్టిని ఆకర్షించారు.ప్రపంచ దేశాల్లోని అనిశ్చిత పరిస్థితులు, ఉద్రిక్తతల ప్రభావం ఒత్తిడి గ్లోబల్ సౌత్‌దేశాలకు సవాలుగానే మారుతోందని మోడీ ఈకూటమికి గుర్తుచేసారు. గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతపై అంతర్జాతీయ వేదికల్లోప్రస్తావించడం భారత్ తనబాధ్యతగా గుర్తించింది. అందువల్లనే జి20కూటమిలో ఆఫ్రికాదేశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామనికూడా గుర్తుచేసారు. కృత్రిమ మేధపై జాతీయ వ్యూహాన్ని రూపొందించిన కొద్దిదేశాల్లో భారత్ కూడాచేరిందని కృత్రిమమేధకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలని కూడా మోడీ అభిలషించారు. వాతావరణ మార్పులపై తక్షణ స్పందన కోసం మిషన్‌లైఫ్ అమలును ఈవేదికపై మోడీప్రస్తావించి ఇతరదేశాలకు మార్గదర్శకమయ్యారు.మొక్కలు నాటడం మహోద్యమంగా మార్చాలని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించినమోడీ ఎన్నికల్లో తమ గెలుపును ప్రజాస్వామ్య విజయంగా మోడీ సంపన్న కూటమికి వివరించారు.మొత్తంగా చూస్తేజి7 కూటమి వేదికను ప్రధానిమోడీ గ్లోబల్‌సౌత్ నినాదానికి వినియోగించుకోవడంలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు.

మనం ఎంత పనిచేయబోతున్నామన్నదే ముఖ్యం కాదు. ఎలా చేయబోతున్నామనేది ముఖ్యం.




సెయింట్ థెరిసా

మాట ఇవ్వటానికి తొందరపడొద్దు. ఇచ్చిన మాట నెరవేర్చటానికి వెనుకాడవద్దు.



లియో టాల్‌స్టాయ్

# ప్రజావాక్కు



## జనరల్ బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారారాకపోకలు సాగిస్తున్నారు.జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం,స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. రెండోఅతిపెద్ద రవాణావ్యవస్థగా ఉన్న రైల్వేలు,ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. అదేసమయంలో దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్‌క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. స్లీపర్ స్థానంలో ఎసిబోగీల సంఖ్యను పెంచుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో స్లీపర్ క్లాస్‌బోగీలకు కోతపడుతోంది. ఫలితంగా సీటు, బెర్త్ దొరక్క ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## యువతకు ఉపాధి కల్పించాలి

**యువతకు** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతిపెద్ద సవాల్ అని ఇటీవలి రాయిటర్స్ సంస్థ అధ్యయనం తెలియచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం,ఆరుశాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుతుశాతం మంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగాసదరు అధ్యయనం పేర్కొంది.2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 20-24యేళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని, మార్చి 2021 నాటి దేశవ్యాప్తంగా 9.79లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం నివేదిక తెలియచేస్తోంది. ఇందులో ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ఇవికాక వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## చిన్నారులను రక్షించాలి

**దేశంలో** గంజాయి విక్రేతలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. యువత, చిన్నారులను లక్ష్యంగా చేసుకొని, వారి భవితని చిదిమేస్తున్నారు. పోలీసులు గట్టి నిఘా పెట్టి, దాడులు చేసి, యువత చిన్నారుల్ని రక్షించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## అవకతవకగా నీట్

**దేశవ్యాప్తంగా** వైద్యకళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష, ఆశావహ విద్యార్థులకు వేటుగా మారడం కడు శోచనీయం.అవకతవకల విధానంగామారి,లక్షలాది విద్యార్థుల భవితను డోలాయానంలో పడవేయడం ఖండనీయం. ఈ దుస్థితికి కేంద్రం బాధ్యత వహించాలి. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు వైద్యకళాశాలలో ప్రవేశానికై ఈ పరీక్ష రాస్తుంటారు. ఒక సీటు పొందడానికి పాతిక మంది పోటీ పడుతుంటారు. వారి కుటుంబాలు ఈ పరీక్షకు సన్నద్ధం చేయడం కోసంలక్షల రూపాయల్ని వెచ్చిస్తుంటారు.పేద, మధ్య తరగతి కుటుంబాలు ఈ పరీక్షస్థాయికి తమ పిల్లలు చేరడానికే అప్పులపాలవుతుంటారు. ఇంకోవైపు కోచింగ్ సెంటర్లలో విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి. ఆత్మహత్యల దాకా వెళ్లే పరిస్థితి. ఇంతమంది ప్రతిష్టాత్మకంగా భావించే, ఇంత పోటీ ఉన్న ఈ ప్రవేశ పరీక్షను కేంద్రం ఎంత పకడ్బందీగా జరపాలి? అర్హులైన విద్యార్థులు నష్టపోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## పాఠ్యపుస్తకాల్లో రాజకీయాలా?

**ఇటీవల** తెలంగాణలో విడ్డూరం జరిగింది. విద్యార్థుల పాఠ్య పుస్తకాలలోబిఆర్‌ఎస్‌నాయకుల గురించి ముందుమాట ముద్రించారు.ఇది సిగ్గుచేటు.ఇది గమనించిన ప్రస్తుత సర్కార్ వెంటనే వాటిని తొలగించే ప్రయత్నంచేసింది. అసలు విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో రాజకీయాలు ఎందుకు? అంతగా ప్రచార ఆర్భాటం భారసాకు అవసరమా?బడిపిల్లలు మనసులని కలుషితం చేయడం భావ్యమా? అనిఆలోచించాలి.దీనివల్ల పిల్లలకు ఎటువంటి లాభమో తెలియచెప్పాలి. మరోసారి ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టిచర్యలు తీసుకొని జరిగిన తప్పులని వెంటనేసరిదిద్ది తక్షణం విద్యార్థులకు పుస్తకాలు అందచేయాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఉచిత విద్య, వైద్యం అవసరం

**అమరావతి** రాజధానిగా నూతన ప్రభుత్వం చేపట్టబోయే ప్రజా పథకాల్లో హెచ్చుశాతం ప్రజలు సీనియర్ సిటిజన్లు, ఉచిత వైద్యం, విద్య ప్రధానంగా కోరుతున్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కన్నా 50శాతం రాయితీ సమంజసం. రాజధాని అభివృద్ధి,పోలవరం నిర్మాణం,పోస్టుల భర్తీఎన్నో సమస్యలను పరిష్కరిస్తుంది. ఇప్పటికే మార్చిన ముఖ్య నిర్ణయాలు హర్షదాయకం.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తీవ్రవాదం తీవ్రత తగ్గేదెప్పుడు?

**ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్యతగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020- 21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తత లు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి.**

డి.జయరామ్

టెర్రర్ అంటే భయం అని అర్థం. ఉగ్రవాదం మానసికంగా చూస్తే ఇదో రుగ్మత. సామాజికంగా చూస్తే ఇదో పైశాచికత్వం. మతపరంగా చూస్తే ఇది నిషిద్ధం. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాల మూలంగా ఎంతో మంది అమాయకులైన ప్రజలు బలవుతున్నారు. ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రచురించిన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ (జిటిఐ) 2024 నివేదిక ఇటీవల విడుదలైంది. జిటిఐ ప్రపంచ తీవ్రవాద పోకడలపై అత్యంత సమగ్రమైన వనరులను అందిస్తుంది. ఇది మొత్తం ఉగ్రవాద సంఘటనల సంఖ్య. ఉగ్రవాదుల పట్ల సంభవించిన మొత్తం మరణాల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం గాయాలు, ఉగ్రవాదుల ద్వారా బందీలుగా ఉన్న మొత్తం సంఖ్య అనే నాలుగు సూచికల ఆధారంగా 163 దేశాలకు ర్యాంక్ ఇచ్చింది. మొదటి ఐదు స్థానాలలో బుర్కినా ఫాసో, ఇజ్రాయెల్, మాలి, పాకిస్థాన్, సిరియా దేశాలు ఉన్నాయి. చివర్లో ఉన్నది జింబాబ్వే దేశం. మనదేశం 14వ స్థానంలో ఉంది. ఈ నివేదిక తీవ్రవాదం ప్రపంచానికి ఓ ముప్పుగా మారిందని పేర్కొంది. జిటిఐ నివేదికలో 2023 సంవత్సరానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రాజకీయ అస్థిరత ప్రాంతాల్లో తీవ్రవాదం వృద్ధిచెందింది. మత ప్రేరేపిత ఉగ్రవాదం గణనీయంగా తగ్గింది. తీవ్రవాద మరణాలు 2015లో 57 దేశాలలో, 2022లో 44 దేశాలలో జరగగా 2023లో మాత్రం 41 దేశాలకు తగ్గింది. బుర్కినాఫాసో దేశం తీవ్రవాదంలో మొదటిస్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ దాడులు 17 శాతం తగ్గినప్పటికీ మరణాలు 68శాతం పెరిగాయి. 2014 నుంచి ఈ దేశంతోసహా పొరుగున ఉన్న మాలి, నైజర్లలో కూడా ఉగ్రవాదం యేటా క్షీణిస్తోంది. 2023లో జరిగిన మొత్తం ఉగ్రవాద మరణాల్లో కేవలం పది దేశాలు మాత్రమే 87శాతంగా ఉన్నాయి. గత దశాబ్దంలో ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాల కేంద్రీకరణ తీవ్రమయ్యాయి.ప్రపంచంలో తీవ్రవాద సంఘటనలు22శాతం తగ్గి3350గా నమోదయ్యాయి. 22 శాతం పెరుగుదలతో 8352 మంది మరణించారు. 2017 తరువాత ఇదే గరిష్టం. హమాస్ దాడులను మినహాయించినా మరణాలు ఐదు శాతం పెరిగాయి. కనీసం ఒక్క మరణమైనా నమోదు చేసిన దేశాల సంఖ్య 2015లో 57 ఉండగా 2023లో 41 దేశాలకు పడిపోయింది. పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో తీవ్రవాద సంఘటనలు 2022తో పోలిస్తే 55 శాతం తగ్గుదల కనిపించింది. 23 దాడుల్లో 21 మరణాలు సంభవించాయి. ఇది 15 సంవత్సరాల కనిష్ట స్థాయిని సూచి




స్తుంది. అమెరికా ఏడు దాడులలో 76 శాతం మరణాలను నమోదు చేసింది. తీవ్రవాద కేంద్రం మధ్యప్రాచ్యం నుండి సహెల్ ప్రాంతంలోకి మారింది. ఇక్కడ మొత్తం తీవ్రవాద మరణాలలో సగం కంటే ఎక్కువ. అక్టోబర్ 7న హమాస్ దాడులు తరువాత ఉత్తర ఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికాతోపాటు మధ్యప్రాచ్యంలో తీవ్రవాద సంఘటనలు తగ్గాయి. సంఘర్షణ దేశాల్లో 2023లో 90 శాతంపైగా దాడులు, 98 శాతం మరణాలకి సంఘర్షణ ప్రధాన కారణం. 2022లో తీవ్రవాద ప్రభావిత పది దేశాలు సాయుధ పోరాటంలో పాల్గొన్నవే. తీవ్రవాద తీవ్రత ఈ దేశాల్లో సంఘర్షణ లేని వాటికంటే ఎక్కువగా ఉంది. సంఘర్షణ లేని దేశాలలో ఒక్కో దాడికి 0.48 మరణాలు సంభవిస్తే, ఉన్న దేశాలలో 2.7 మరణాలు సంభవించాయి. సంఘర్షణకు ముందు పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్‌లో భద్రతా పరిస్థితి క్షీణించింది. 2023 మొదటి పది నెలల్లో ఇజ్రాయెల్ పాలస్తీనాలో 2500 కంటే ఎక్కువ మత హింస కేసులు నమోదయ్యాయి. అక్టోబరు 7న ఇజ్రాయెల్ హమాస్ నేతృత్వంలోని అత్యంత ఘోరమైన ఉగ్రవాద సంఘటనలో 1200 మంది చనిపోయారు. 2024 ఫిబ్రవరి మధ్య నాటికి ఇజ్రాయెల్ సైనికఆపరేషన్ కారణంగా ముప్పైవేలకుపైగా పాలస్తీనీయన్లు మరణించారు. గతదశాబ్దంలో తీవ్రవాద మరణాలు 99 శాతానికి తగ్గడంతో ఇరాక్ మెగురుపడింది. 2007లో గరిష్ట స్థాయినుండి 2023లో 69కి చేరుకుంది. గత యేడాది మరణాలు 65 శాతానికి తగ్గడంతో తీవ్రవాద ప్రభావిత పది దేశాలలో ఇరాక్‌లేదు. 2023కి ముందు జిటిఐ ప్రారంభమైనప్పటి నుండి ప్రతి సంవత్సరం ఇరాక్ మొదటిపది స్థానాల్లో ఉండేది. జిటిఐ ర్యాంకింగ్స్‌లో మనదేశం 2022 సంవత్సరం కంటే ఒక స్థానం మెరుగుపడి 14వస్థానంలో నిలిచింది. దక్షిణాసియాలోని ఏడు దేశాలలో పాకిస్థాన్ (4) అఫ్ఘానిస్థాన్ (6) తర్వాత భారతదేశం (14) మూడవ అత్యధిక ర్యాంక్‌ను పొందింది. ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్యతగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020-21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతలు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి. ●

# ప్రజాస్వామ్యమా! ధనస్వామ్యమా?

డాక్టర్ తిరునహరి శేషు

రాజరిక ప్రభుత్వాలు నియంతృత్వ ప్రభుత్వాల కంటే ప్రజాస్వామిక ప్రభుత్వాలు సంక్షేమ ప్రభుత్వాలుగా ప్రజల కోసం ముఖ్యంగా పేద ప్రజల కోసం వారి సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తాయని బలంగా విశ్వసిస్తారు. ప్రపంచంలో పేదలు అధికంగా ఉన్న దేశాలలో భారత దేశం కూడా ఒకటి. దేశంలో 25 కోట్ల మంది పేదరికంలో ఉన్నారని దరిదాపు 11.2 శాతం మంది పేదరికపు రేఖ దిగువన నివసిస్తున్నారని 2023లో నీతి ఆయోగ్ విడుదల చేసిన తన రిపోర్టులో వెల్లడి చేసింది. దేశంలో 80కోట్ల పేద కుటుంబాలు ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్నా యోజన లాంటి పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న దేశంలో ఇటీవల 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో 93శాతంమంది కోటీశ్వరులు 50శాతం మంది క్రిమినల్ కేసులు ఉన్నవారు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ తన అధ్యయనంలో వెల్లడి చేసిన నేపథ్యంలో భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికలు ధనస్వామ్యంగా నేరస్వామ్యంగా మారినాయా అనే ఆందోళన కలగకమానదు. 18వ లోక్‌సభ ఎన్నికైన మొత్తం 543 మంది లోక్‌సభ సభ్యులలో 504 మంది అంటే 93 శాతం సభ్యులు కోటీశ్వరులే అని ఏడిఆర్ అనే సంస్థ తన నివేదికలో వెల్లడి చేసింది. అలాగే వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న బిజెపి నుండి 240 మంది లోక్‌సభ సభ్యులు విజయం సాధిస్తే వారిలో 227 మంది లోక్‌సభ సభ్యులు కోటీశ్వరులే. అలాగే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుండి 92 మంది కోటీశ్వరులు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. ప్రస్తుత ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్య పక్షాలైన టిడిపి నుండి గెలిచిన 16 మంది లోక్‌సభ సభ్యులు జెడి(యూ) నుండి గెలిచిన 12 మంది లోక్‌సభ సభ్యులందరూ కోటీశ్వరులే. 2009 లోక్‌సభ



ఎన్నికల నుండి ప్రతి ఎన్నికలోనూ లోక్‌సభకు ఎన్నికయ్యే కోటీశ్వరుల సంఖ్య పెద్దఎత్తున పెరుగుతూనే ఉన్నదని గణాంకాలు చెప్తున్నాయి. 2009లో 315 మంది, 2014లో 443 మంది, 2019లో 475 మంది 2024లో 504 మంది కోటీశ్వరులు లోక్‌సభకి ఎన్నికైనారు. ఇదే ధోరణి కొనసాగితే లోక్‌సభకి చట్టసభలకి ఎన్నికయ్యే కోటీశ్వరుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. లోక్‌సభకు ఎన్నికవుతున్న వారిలో ఒకపక్క కోటీశ్వరుల సంఖ్య పెరుగుతుంటే మరొకవైపు క్రిమినల్స్, క్రిమినల్ కేసులు, క్రిమినల్ రికార్డ్స్ ఉన్న వారు కూడా పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయమే. 18వ లోక్‌సభలో క్రిమినల్ కేసులు ఉన్నవారు 50 శాతం క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు 46 శాతం మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. వీరిలో బిజెపి నుండి 94 మంది కాంగ్రెస్ నుండి 49 మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. మరీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే మహిళలపై దాడులు అత్యాచారాలు చేసిన 15 మంది విద్వేషపు ప్రసంగాలు చేసే 43 మంది కూడా లోక్‌సభ సభ్యులుగా ఎన్నికవ్వటం. క్రిమినల్ కేసులు ఉన్నవారు సంఖ్య కూడా లోక్‌సభలో పెరిగిపోతూనే ఉన్నారు. 2009లో 162 మంది 2014లో 185 మంది,2019లో 233 మంది, 2024లో 251 మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు.కోటీశ్వరులు, నేరగాళ్ల క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు, బ్యాంకులకు డబ్బులు ఎగవేతదారులు లోక్‌సభ లాంటి అత్యున్నత విధాన నిర్ణయాక సభలలోకి అడుగుపెడుతుంటే సభలో వారిసంఖ్య పెరుగుతుంటే ఆ సభకి గౌరవం పెరుగుతుందా?సంపన్నులైన లోక్‌సభ సభ్యులు దేశంలోని పేదలకోసం వారిసంక్షేమం కోసం పనిచేస్తారా?ఆ సమయం తీరిక వారికిఉంటుందా? పేదల స్థితిగతులు సమస్యలు వారికి అవగతం అవుతాయా? చట్టసభలలో జరిగే చర్చలలో వారు పాల్గొంటారా? పాల్గొన్నా సహేతుకమైన సూచనలు చేస్తారా? అనేసందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి చట్టసభలకు నేరగాళ్లని,సొంత లాభాల కోసం వ్యాపారాలు చేసే కార్పొరేట్లనుకాకుండా దేశాభివృద్ధి కోసం పేదల సంక్షేమంకోసం పని చేసేవారిని ప్రజలు ఎన్నుకునే రోజులు రావాలని ఆశిద్దాం. ●

# బిఆర్‌ఎస్ ఉనికిని కోల్పోతున్నదా?



మోటె చిరంజీవి

అసెంబ్లీ ఎన్నికల్లోను,పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది భారత రాష్ట్రసమితి. ఇలా ఓడిపోవడానికి చాలా కారణాలున్నాయి. తెలంగాణ స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసినటువంటి తెలంగాణ రాష్ట్ర సమితి అనే పదంలోనే తెలంగాణ ఉంది.రాష్ట్ర సాధన కోసం మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, సబండ వర్గాలు అందరి సమిష్టి కృషితో తెలంగాణ సాధించడం జరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేసేందుకు, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారనేటువంటి ఉద్దేశంతో కెసిఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో అనేక సమస్యలతో ఉన్న రాష్ట్రాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటాడనేటువంటి ఆశతో కెసిఆర్‌కు అవకాశం ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే మొదటి దఫా పాలన సాగింది. 2018లో రెండో దశలో జరిగినటువంటి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు పూర్తి చేయడానికి వీలుంటుందనేటువంటి అవకాశంతో మరొక్కసారి భారీ మెజారిటీతో తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కెసిఆర్ నాయకత్వంలో మరొకసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటివరకు బాగానే ఉంది.కానీ రెండోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేధావులను, ఉద్యోగులను, విద్యార్థి నాయకులను, ఉద్యమకారులను కెసిఆర్ ప్రభుత్వం విస్మరించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు సైతం అపాయింట్మెంట్ ఇవ్వని దుస్థితి దాపురించింది. వారి సమస్యలను విన్నవించుకుందామనేటువంటి నాయకులు సైతం కొన్ని ఏళ్ల పాటు నిరీక్షించి నిస్పృహతో ఇతర పార్టీల్లోకి వెళ్లడం జరిగింది. కెసిఆర్ కుటుంబంలో ఉన్నటువంటి వారే వారి ఆధ్వర్యంలోనే ప్రభుత్వాన్ని నడిచే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నారనే విమర్శ ఉంది. ద్వితీయ, తృతీయశ్రేణి నాయకుల గోడు వినేనాథుడే కరువయ్యాడు. ఒక్కమాటలో చెప్పాలంటే క్యాడర్ను కానినవారే లేరు. తమ జిల్లాలకు వచ్చిన తమ నియోజకవర్గాలకు వచ్చిన కనీసం తమను కలవనీయకపోవడం, వారితో మాట్లాడకపోవడం, వారిసమస్యలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అలాంటి ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులు పార్టీకి దూరమయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఇబ్బంది పడినటువంటి ఉద్యమకారులకు కనీస గుర్తింపు లేదు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాస్ అని చెప్పినటువంటి టిఆర్‌ఎస్ పార్టీ అంతకుముందు ఉన్నటువంటి ఉద్యమకారులను,సీనియర్ నాయకులను కలుపుకొనిపోక, వారి మధ్య సఖ్యత లేక, అనేక మంది ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి ఎమ్మెల్యేల వల్ల పార్టీ జెండాలుమోసిన వారికి ఎన్నోఅవమానాలు జరిగాయి. అవినీతి, అక్రమాలు, కబ్జాలు పెరిగిపోయాయి. ఇలా ఎమ్మెల్యేలపైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది.ఆ వ్యతిరేకతే పార్టీ కొంపముంచింది. మూడోసారి అధికారంలోకి రావాలనుకున్నటువంటి టిఆర్‌ఎస్ పార్టీని బిఆర్‌ఎస్ పార్టీగా మార్చడం కూడా తప్పయింది. ఎన్నికల ముందు కొంత మంది ఎమ్మెల్యేల ప్రవర్తన, వారు ఓడిపోతారని తెలిసి కూడా వారికే టికెట్లు కేటాయించిన కెసిఆర్‌కు తగిన గుణపాఠం జరిగింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి ట్యాగ్‌లైన్‌తో ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో నియామకాల విష యంలో టిఎస్‌పిఎస్‌సి చేసినటువంటి పేపర్ లీకేజీలో భాగ స్వాములైనటువంటి వారిని ఆ పదవుల నుండి తొలగించ లేదు. నిరుద్యోగభృతి ఇస్తానని ఇవ్వలేదు. అది నిరుద్యోగుల్లో నాటుకుపోయి ఈసారి ఎలాగైనా బిఆర్ ఎస్ పార్టీని గద్దెదించాలనే దృఢనిశ్చయంతో ఉన్న యువతీ యువకులు మార్పుకోసం అన్వేషించి మార్పును తీసుకొచ్చారు. నీళ్ల విషయంలో గొప్పగా చెప్పినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు సైతం ఎన్నికలు సమీపిస్తుండగా మేడిగడ్డ కృంగిపోవడం, కెసిఆర్ కుమార్తె శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ కావడం కెసిఆర్ ప్రభుత్వాన్ని డామేజ్ చేసింది. సంక్షేమ పథకాలలో కొన్ని పథకాలు కొన్ని వర్గాలకే ఉండడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. అవికూడా బిఆర్‌ఎస్ పార్టీ ఓటమికి కారణమయ్యాయి. గత కొన్ని సంవత్సరాల కిందటే డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకట్టి కూడా ఇవ్వలేని పరిస్థితి. ఇలా ఒకటికాదు, రెండుకాదు, కర్నుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లుగా బిఆర్‌ఎస్ పార్టీ పతనానికి ఎన్నో కారణాలున్నాయి. ఒకే నియోజకవర్గం నుండి ఇద్దరు లేదా ముగ్గురు ఆశావాహులు ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలని ఉంటే వారిని సమన్వయం చేయడంలో బిఆర్‌ఎస్ పార్టీ విఫలమైంది. సభలకు, సమావేశాలకు, రోడ్‌షోలకు జనాన్ని తరలించడం తప్ప, వచ్చినటువంటి జనాల ఓట్లను వేయించుకునేటువంటి పరిస్థితి రాలేదు. ఓటర్ నాడీ పట్టలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు విలువ ఇవ్వలేదు. పార్టీని నమ్ముకుని పని చేసినటువంటి కార్యకర్తకు, నాయకులకు న్యాయం జరగలేదనేటువంటి మాట వాస్తవం. ఎప్పుడు చెప్పుడు మాటలు వినుకుంటూ, వారి మాటలకే వత్తాసు పలుక్కుంటూ, చెవులు కొరికినటువంటి వారికి ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి వారికి బిఆర్‌ఎస్ పార్టీలో పెద్దపీట వేశారే తప్ప, పార్టీని పట్టుకొని ఏడ్చిన వారికి ఎవరికి కూడా సరైన సమయంలో న్యాయం జరగ లేదు.అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత కూడా కెసిఆర్, కెటిఆర్ పంథా మారలేదు. ఎందుకు ఓడిపోతున్నాం అనే దానికి గల కారణాలను సైతం ఎవరైనా చెబితే వారి మాటలను వినే పరిస్థితి లేదు. ఇప్పటికీ వారు చెప్పిందే వేదంఅన్నట్లుగా నడుస్తుంది.గ్రామ,మండల, జిల్లా స్థాయి పార్టీకమిటీలు సైతం లేకపోవడం దౌర్భాగ్యం.నియోజక వర్గాల వారీగా సమీక్షలుసైతం నిర్వహించకపోవడం, అందులో కొందరిని మాత్రమే మాట్లాడించి కొందరి అభిప్రాయాలను వినకుండా, మాట్లానివ్వకుండా చేయడం కూడా ఒక కారణం.ప్రతి నియోజకవర్గంలో ఎన్నో నామినేటెడ్ పోస్టులు కూడా ఉన్నా వాటిని భర్తీ చేయలేనటువంటి అసమర్థ ఎమ్మెల్యేల వల్లే ఈరోజు కెసిఆర్‌కు ఈ గతి. అందుకే బిఆర్‌ఎస్ పార్టీ ఓటమిపాలైంది. ఇప్పటికీ నాయకులలో ఐక్యత లేదు.ఒకరంటే ఒకరికి పడదు. సమిష్టిగా పోరాటం చేయాలి. సమిష్టిగా గెలవాలి అనేటువంటి సంకల్పం లేదు. అందువల్ల పార్లమెంటు ఎన్నికల్లో సైతం ఓటమిపాలై, కనీసం లోక్‌సభలో బిఆర్‌ఎస్ పార్టీ ఉనికే లేకుండాపోయింది. ఇప్పటికైనా తమ తప్పును తెలుసుకొని,అందరితో మాట్లాడి, వారి అభిప్రాయాలు విని, సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళితేనే పార్టీకి మనుగడ ఉంటుంది. లేకపోతే పార్టీయే తెలంగాణలో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు పోతారో, కొందరి మాటలు విని పార్టీని నడుపుతారో ఆలోచించుకోవాలి. తప్పులను సరిదిద్దుకుంటూ, సరైన ప్రణాళికతో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తే వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం. కానీ చాలా మంది నాయకులు కాంగ్రెస్, బిజెపివైపు వెళ్లడానికి చూస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి పోవడం జరిగింది. ఇప్పుడున్న ఎమ్మెల్యేల్లో ఎంత మంది ఉంటారో, ఎంతమంది ఇతర పార్టీలకు వెళ్తారో తెలియనటువంటి పరిస్థితి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీని నమ్ముకొని ఉన్నటువంటి కార్యకర్తను కాపాడుకునేటువంటి బాధ్యత బిఆర్‌ఎస్ పార్టీపైన ఉంది. అదే పార్టీకి శ్రీరామరక్ష. ●

# ఉగ్రవాదాన్ని తక్షణమే పారద్రోలాలి

## జమ్ముకాశ్మీర్‌పై ఉన్నతస్థాయి సమీక్షలో మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రహోంశాఖ

## అమిత్‌షా అధ్యక్షతన కీలక సమావేశం: 29 నుంచి ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర

**న్యూఢిల్లీ,జూన్ 16:** జమ్ముకాశ్మీర్‌లో వరుసగా చోటు చేసుకుంటున్న ఉగ్రఘటనలు కలకలం రేపుతున్నాయి. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మురంచేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి శాంతిభద్రతలపరిస్థితిపై కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఆదివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఉగ్రవాదం అణచివేతను వేగవంతం చేయడానికి ఆయన మార్గదర్శకాలు జారీచేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్29నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడతీసుకోవాల్సిన భద్రతా చర్యలపైనా అమిత్‌షా సమీక్ష చేసారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో బలగాల మోహరింపు చొరబాటు యత్నాలు తిప్పికొట్టడం ఉగ్రవాద నిర్మూలనా కార్యకలాపాలపై షా అధికారులతో చర్చించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే జమ్ముకాశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు చోటు





చేసుకున్నాయి. అక్కడిపరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్‌షా, ఎన్ఎస్ఏ అజిత్‌దోవల్, జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హాలతో ఇటీవలే సమీక్ష చేసారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం నిర్మూలనకు పూర్తిస్థాయిలో శక్తి సామర్థ్యాలను వినియోగించాలని ప్రధాని ఆదేశించారు. ఆయన ఆదేశాలమేరకు చర్యలను ముమ్మరంచేస్తున్నారు. నేటి సమీక్షలో ఆర్మీచీఫ్‌జనరల్‌మనోజ్‌పాండే, లెఫ్టినెంట్ జునరల్ ఉపేంద్ర ద్వివేది సహా ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారంరోజునే యాత్రీకులే లక్ష్యంగా పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తాయిబాకు ముసుగుసంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. రానున్న రోజుల్లో మరిన్ని దాడులుచేస్తామని కూడా హెచ్చరికలు చేసింది. సమావేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరోచీఫ్ తపన్ డేకా, చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాప్ జనరల్‌మనోజ్‌పాండే, చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాప్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్‌జ నరల్ అనిశ్ దయాల్ సింగ్‌లున్నారు. గతవారంలోనే తొమ్మిది మంది యాత్రీకులు చనిపోగా 41 మంది ముష్కరుల కాల్పులకు గురయ్యారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందికొరుచనిపోయారు.

2019లో జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా తొలగించినతర్వాత మౌనంగానే ఉన్న ఈ ప్రాంతంలో భారీ ఎత్తున ముష్కరుల కదలికలు పెరిగాయి. ఈనెల 29నుంచి అమర్‌నాథ్‌యాత్ర ప్రారంభం కాను న్నది. లక్షలాదిగా యాత్రీకులు జమ్ముకాశ్మీర్, బల్టాల్ పహల్గామ్ రెండురూట్ల లోను ప్రయాణిస్తారు. గత ఏడాది నాలుగు లక్షలమంది ఈ మందిరాలను సందర్శించుకున్నారు.

# నీట్ అవకతవకలపై సుప్రీం ప్రత్యేక బృందం దర్యాప్తు అవసరం

### కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్



**న్యూఢిల్లీ, జూన్ 16:** నీట్‌లో అవకతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసే బృందంతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర మానవవనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండ్ చేసారు. భవిష్యత్తులో ఈపరీక్షను సమర్థవంతంగా ఎలా నిర్వహించాలనే దానిపై అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రధాన మంత్రి మౌనంగా ఉండటం సరికాదన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాలని సిబల్ విజ్ఞప్తిచేసారు. అయితే ఇది చర్చకు రాకపోవచ్చుని కోర్టుపరిధిలో ఉందని చెపుతూ ప్రభుత్వం దీనిని అనుమతించకపోవచ్చున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విధానంలో అవినీతి జరిగిందని ప్రచారం గుప్పుమంది. గుజరాత్‌లో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు ఎంతో కలవసరపరిచాయి. జాతీయ స్థాయిలోను తీవ్ర అందోళన కలిగించిందని తాజా పరిణామాలపై మాట్లాడుతున్న కొందరు యుపిఎ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని డైరెక్టర్లు 2010లోనే నీట్ నిబంధనలు రూపొందించారని, ఎంసిఐ అనేది ఆరోగ్యశాఖపరిధిలోకి రాదని, విద్యాశాఖ కిందకు వస్తుందని అందుకే హెచ్‌ఆర్‌డి మంత్రిగా నాకు దాంతో సంబంధం లేదని కపిల్‌సిబల్ అన్నారు. బిజెపి హాంలో 2019లో ఐఎంసిఎ 1956 స్థానంలో ఎన్ఎంసిఎ చట్టాన్ని ఆమోదించారని అందులోని సెక్షన్ 14లో నీట్‌ప్రస్తావన ఉందన్నారు. 2020 అక్టోబరు 29లో సుప్రీంకోర్టుకూడా ఈచట్టాన్ని సమర్థించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన గత యుపిఎ ప్రభుత్వానికి దీనితో సంబంధంలేదన్నారు. ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని దేశవ్యాప్తంగా ఈపరీక్ష నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈనేపథ్యంలో సిబిఐతో దర్యాప్తు జరిపితే అధికారులను కాపాడే అవకాశాలు ఉన్నాయని అందుకే సుప్రీంకోర్టు ఏర్పాటుచేసే స్వతంత్ర దర్యాప్తు బృందం లేదా ప్రభుత్వంతో సంబంధంలేని నిపుణులతో దర్యాప్తు జరిపించాలని కపిల్ సిబాల్ డిమాండ్ చేసారు.

# ఢిల్లీ నీటిపైపులైన్లకు పోలీస్ కాపలా..




**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశ రాజధాని నీటి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సంగతి తెలిసిందే. యమునానదికి ప్రవాహం తగ్గడంతో నగరానికి నీటి ఇక్కట్లు పెరిగాయి. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు యత్నిస్తున్నట్లు ప్రభు త్వం గుర్తించింది. ఈక్రమంలోనే ఢిల్లీ జలమంత్రిత్వ శాఖ నగరానికి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారాకాయాలని పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. యమునా నదికి ప్రవాహం తగ్గింది. రోజుకు 70 మిలియన్‌గ్యాలన్ల నీటికొరత ఏర్పడుతోంది. దీనితో నగరంలోని చాలాప్రాం తాలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ప్రతి నీటిబొట్టు విలువైనదేనని పంపిణీ వ్యవస్థను పరిరక్షించు కోవాలని కమిషనర్‌కు రాసిన లేఖలో ఢిల్లీమంత్రి అతిశి పేర్కొన్నారు, నగరానికి నీటిని సరఫరాచేసే ప్రధానపైపులైన్ల వద్ద ఢిల్లీ జల్‌బోర్డు ఇప్పటికే గస్తీబృందాలను ఏర్పాటు చేసిందన్నారు. నగరానికి నీటిని పం పిణీచేసే ప్రధానపైపులైన్లలో అనేక చోట్ల బోల్టులను తొలగించడంతో లీకేజీలు ఏర్పడుతున్నట్లు గుర్తించామని మంత్రి అతిశి పేర్కొన్నారు. వీటి వెనక ఏదో దురుద్దేశం లేదా విధ్వంసం ఉందనే అనుమానం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో నగరానికి వచ్చే నీటిపైపులను ట్యాంపరింగ్ చేయకుండా రక్షించేందుకు 15రోజులపాటు గస్తీ నిర్వహించాలని పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు. లేదంటే తాజా సంక్షోభం మరింత తీవ్రతరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు.

# రాజస్థాన్ కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

## 11కు పెరిగిన విద్యార్థుల మరణఘోష



**కోట(రాజస్థాన్), జూన్ 16:** రాష్ట్రంలోని కోటాలో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఐఐటి జెఇఇకి సిద్ధం అవుతున్న ఒక విద్యారిథ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఏడాది ఇది 11వ మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌లోని మోతీహారికి చెందిన ఆయుష్‌జైస్వాల్ అనే 17 ఏళ్ల విద్యార్థి రెండేళ్లుగా సామ్రాట్‌చౌక్‌ప్రాంతంలో ఉంటూఐఐటి జెఇఇకి సిద్ధం అవుతున్నాడు. శనివారం రాత్రి ఆతడు గది బయటకు రాకపోవడంతోస్నేహితులు అద్దె ఇంటి యజమానికి తెలిపారు. ఎన్నిసార్లుపిలిచినా ఆయుష్ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికిచేరుకుని తలుపులు పగలగొట్టిచూస్తే గదిలో ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులు ఆ విద్యార్థిని వెంటనే న్యూ మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. గదిలో ఎటువంటి లేఖలు కనిపించలేదు. ఆత్మహత్యకు గల కారణాలు కూడా తెలియలేదు. ఆతడి కుటుంబానికి సమాచారం ఇచ్చామని, వారు వచ్చాక పోస్టుమార్టం నిర్వహిస్తామన్నారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధిచెందిన కోటాలో విద్యార్థులు ఒత్తిడి కారణంగానే బలవన్మరణాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్‌ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. అక్కడి విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబరు అందుబాటులో ఉంచినా ఆత్మహత్యలు తగ్గడంలేదు.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నాం: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**టొరంటో, జూన్ 16:** భారత్ కెనడా సంబంధాలు తీవ్ర ఒత్తిడిలోఉ న్న సమయంలో ఇరుదేశాధినేతలు జీ7 సదస్సు సందర్భంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై భారత్‌తో కలిసి పనిచేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆదేశ ప్రధాని జస్టిన్‌ట్రూడో అన్నారు. భారత ప్రధాని మోడీతో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలుచేసారు. ఇరుదేశాలు కలిసి పనిచేయాల్సిన సున్నితమైన అంశాల వివరాలజోలికి తాను వెళ్లడంలేదని, కానీ కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని భవిష్యత్తులో చాలా ముఖ్యమైన పనులను మేం డీల్‌చేస్తామనిట్రూడో జీ7 చివరిరోజు మీడియాకు తెలిపారు. ప్రధాని మోడీతో ట్రూడో కరచాలనం చేస్తున్న ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడోను జీ7 సదస్సులో కలిసాను అంటా దానికి క్యాప్షన్ జతచేసారు. మరోవైపు కెనడా ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ఇరుదేశాధినేతలు ద్వైపాక్షిక అంశాలపై సంక్షిప్తంగా చర్చించారని పేర్కొంది. మోడీ తిరిగి ప్రధానిగా ఎన్నిక కావడంతో ట్రూడో శుభాకాంక్షలు తెలిపారని వెల్లడించింది. జి20 సదస్సు తర్వాత కెనడా ప్రధాని భారత్‌పై నేరుగా ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు వచ్చాయి. గత ఏడాది జులై 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య జరిగింది. దీని వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. తగిన ఆధారాలివ్వాలని ఆతర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ఈ కేసులో తాజాగా ఎడ్మంటన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న కరణ్ ప్రీత్‌సింగ్(28), కమల్‌ప్రీత్‌సింగ్(22) కరణ్‌బ్రార్(22)లను కెనడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో కేంద్ర మంత్రి సెల్ఫీలు

**న్యూఢిల్లీ,జూన్ 16:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రమంత్రి శిరాజ్‌సింగ్‌చౌహాన్ ఢిల్లీనుంచి బోపాల్‌కువెళ్లారు. నిరాడంబర నేతగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తన సతీమణితో కలిసి శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. తమతో కలిసి ప్రయాణిస్తున్న కేంద్ర మంత్రిని చూడగానేప్రయాణీకులు ఆశ్చర్యం వ్యక్తంచేసారు. కొందరు ఆయనతో సెల్ఫీలు దిగారు. తనరైలు ప్రయాణ అనుభ వాలను కేంద్ర మంత్రి తన సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ప్రధాని మోడీ మార్గదర్శ కత్వంలో మంత్రి అశ్వినివైష్ణవ్ కృషితో భారతీయ రైల్వేలో విప్లవాత్మక మార్పులు చోటుచేసు కున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆశాఖ నిరంతరం శ్రమిస్తోందని అభివర్ణించారు.



ఈ పోస్ట్‌సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు కేంద్రమంత్రి నిరాడంబరతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌కు దీర్ఘకాలం ముఖ్య మంత్రిగా పని చేసిన శివరాజ్‌సింగ్ చౌహాన్ ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విదిశ నియోజకవర్గం నుంచి పోటీ చేసారు. అక్కడ ఆయన 8.2లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు. మోడీ 3.0 మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు.

# రమేష్‌నాయక్‌కు కేంద్రసాహిత్య అకాడెమీ యువపురస్కారం



**న్యూఢిల్లీ,జూన్ 16:** నిజామాబాద్ జిల్లా యువరచయిత గిరిజన పుత్రుడు రమేశ్ కార్తీక్ నాయక్(26)కు కేంద్రసాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది. ఈ ఏడాది వివిధ భాషల్లో అత్యుత్తమ రచనలుచేసిన రచయితకు శుక్రవారం యువ బాల సాహిత్య పురస్కారాలను ప్రకటించింది. ఇంగ్లీష్ రచయిత కె వైశాలి, హిందీ రచయిత గౌరవ్ పాండే సహా 23 మంది రచయితలను యువ సాహిత్య పురస్కార అవార్డు లకు ఎంపికచేసింది. అలాగే 24 మందిని బాల సాహిత్య పురస్కారాలకు ఎంపికచేసారు. జావేద్ అంబర్ మిషాబీకి ఉర్దూలో యువసాహిత్య పురస్కారం లభించగా బాలసాహిత్య పురస్కారం అందుకున్నవారిలో పి చంద్రశేఖర్ ఆజాద్(తెలుగు) షంషుల్ ఇస్లామ్ ఫరూఖి (ఉర్దూ) ఉన్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నపుడే సాహిత్యంపై మక్కువ పెంచుకున్న రమేశ్ కార్తీక్‌ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎ తెలుగు, ఇంగ్లీష్‌చేసారు. ప్రస్తుతం దూరదర్శన్ లో సాహిత్య కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. యువ, బాల సాహిత్య పురస్కారాల కింద విజేతలకు రూ.50వేల నగదు రాగిఫలకాన్ని అందచేస్తారు.

# టెక్సాస్‌లో కాల్పుల మోత



**వాషింగ్టన్, జూన్ 16:** అమెరికాలో మరోసారి కాల్పుల మోతమోగింది. టెక్సాస్‌లో రెండు గ్రూపులమధ్య జరిగిన ఘర్షణ కాల్పులకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం రాత్రిరౌండ్ రాక్‌లోని పార్కులో ఒక ఈవెంట్ జరిగింది. స్థానికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఈవెంట్‌కు సమీపంలో రెండుగ్రూప్‌లమధ్య వివాదంచోటు చేసుకుంది. దీనితో ఓ వర్గం మరోవర్గంపై కాల్పులకు పాల్పడింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

# డిజెబి కార్యాలయం ధ్వంసం.. ఆప్, బిజెపి మాటల యుద్ధం


**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశ రాజధాని ఢిల్లీలో తలెత్తిన నీటి సంక్షోభం మరింత ముదురుతోంది. ఆప్, బిజెపి కార్యకర్తల మధ్య నిరసనల పర్వం క్రమంగా విధ్వంసకాండకు దారితీస్తోంది. నీటి సంక్షోభంపై ఆగ్రహించిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఛతర్పూర్‌లోని ఢిల్లీ జల్‌బోర్డు (డిజెబి) కార్యాలయాన్ని ఆదివారం ధ్వంసం చేశారు. కార్యాలయం అద్దాలు, మట్టికుండలు పగిలినట్లు పలు విడియోలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ విధ్వంసానికి సంబంధించిన ఒక విడియో ఆమ్ ఆద్మీ పార్టీ షేర్ చేస్తూ, బిజెపి కార్యకర్తలే ఈ విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించింది. బిజెపి జిందాబాద్ అంటూ ఆపార్టీ కార్యకర్తలు ఎలాంటి విధ్వంసం సృష్టించారో చూడండని 'ఆప్' సామాజిక మాధ్యమం 'ఎక్స్'లోమండిపడింది. ఒకవైపు హర్యానాలోని బిజెపి ప్రభుత్వం ఢిల్లీకి నీటి వాటా ఇవ్వ కుండా అడ్డుకుంటోందని, మరోవైపు ఢిల్లీప్రజల ఆస్తులను బిజెపి ధ్వంసం చేస్తోందని ఆరోపించింది.




**ప్రజాగ్రహం సహజమేనన్న బిజెపి:** కాగా, ప్రజల ఆగ్రహం సహజమేనని, ఆగ్రహంలో ఉన్నప్పుడు ప్రజలు ఏదైనా చేస్తుంటారని బిజెపి నేత రమేశ్ బిదూరి వ్యాఖ్యానించారు. ఆగ్రహించిన ప్రజలను అదుపుచేస్తున్న బిజెపి కార్యకర్తలను తాను అభినందిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం, ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని హితవు పలికారు. ప్రజాగ్ర హానికి ఆప్ ప్రభుత్వ అవినీతి, నిర్వహణాలోపాలే కారణమని బిజెపి ఎంపి హర్ష మల్హోత్రా తప్పుపట్టారు. ప్రజల అవసరాలకు తగినంత నీరు ప్రభుత్వం అందుకుంటోందని, అయితే ప్రభుత్వ అవినీతి, సరైన ప్రణాళిక, కార్యాచరణ లేకపోవడమే ప్రస్తుత నీటి కొరతకు కారణమని ఆయన ఆరోపించారు. కాగా, ద్వారకా జిల్లాలోనూ కామన్ వాటర్ ట్యాప్ నుంచి నీళ్ల పట్టుకునే విషయంలో తలెత్తిన ఘర్షణలో ముగ్గురు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.


ఇందులో ఎలాంటి మతపరమైన కోణం లేదని, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# రెండురోజుల్లోనే మృత్యు ఒడికి చేర్చే కొత్త వైరస్



**న్యూఢిల్లీ, జూన్ 16:** జపాన్‌లో కరోనా కాలం ఆంక్షలు సడలించిన తర్వాత కొత్త వైరస్ వేగంగా వ్యాప్తిచెందుతోంది. మనిషి మాంసాన్ని తినేసే బ్యాక్టీరియా కారణంగా ఈ వ్యాధి సోకుతుందని ఈ బ్యాక్టీరియా ప్రాణాంతకమని దీని బారిన పడిన బాధితులు రెండురోజుల్లోనే మృతిచెందే అవకాశం ఉందని జపాన్ వైద్యనిపుణులు చెపుతున్నారు. కరోనా పీరియడ్ ఆంక్షలు సడలించిన అనంతరం ఈ వ్యాధి వేగంగా వ్యాప్తిచెందుతూ వస్తోంది. వైద్యుల అంచనాల ప్రకారం ఈ వ్యాధి మనిషిని 48 గంటల్లోనే మృత్యు ఒడికి చేరుస్తుంది. ఈ బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధిని స్ట్రెప్టోకోకల్ టాక్సిక్ షాక్ సింద్రోమ్ అని చెపుతున్నారు. జపాన్‌లోనినేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫెక్షనల్ డిసీజెస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి ఈ వ్యాధి కేసులు 977కిచేరాయి. గత ఏడాది 941 కేసులునమోదయ్యాయి. ఈ సంస్థ 1999నుంచి ఈ వ్యాధికి సంబంధించిన రికార్డులు భద్రపరుస్తోంది. మొదట గొంతునొప్పితో మొదలవుతుంది. అలాగే శరీరంలోని వివిధ అవయవాల్లో వాపు నొప్పి జ్వరం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. ఇది శ్వాస సమస్యలు అవయవ వైఫల్యానికి దారితీసి చివరికి బాధితుడిని మృత్యు ఒడికి చేరుస్తుంది. 50 ఏళ్లపైబడిన వారిలో ఈవ్యాధి వచ్చే ప్రమాదం అధికంగా ఉంటున్నదని సర్వేల్లో తేలింది ఈ వ్యాధిపై టోక్యో ఉమన్ మెడికల్ యూనివర్సిటీ అంటువ్యాధుల ప్రొఫెసర్ కెన్ కికుచి మాట్లాడుతూ ఈ వ్యాధి సోకినపుడు మరణం 48 గంటల్లో సంభవించే అవకాశం ఉన్నదన్నారు. జపాన్‌లో ఈఏడాది చివరినాటికి ఈ కేసుల సంఖ్య 2500కి చేరుకోవచ్చని కికుచి తెలిపారు.

# ఐసియు వార్డులో పెళ్లి, విడియో వైరల్, తండ్రి కోరిక నెరవేర్చిన కుమార్తెలు



**లక్నో, జూన్ 16:** అనారోగ్యంతో ఆస్పత్రిలోని ఐసియులో ఉన్న తండ్రి కోరికను ఇద్దరు కుమార్తెలు నెరవేర్చారు. వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఆయన కళ్లెదుట వివాహం చేసుకున్నారు. ఈ అసాధారణమైన పెళ్లికి సంబం ధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మోహన్‌లాల్‌గంజ్ గ్రామానికి చెం దిన 70 యేళ్ల జునైద్ మియాన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చావు బతుకుల మధ్య ఉన్న ఆయనకు లక్నో హాస్పిటల్‌లోని ఐసియులో చికి త్స అందిస్తున్నారు. కాగా, జునైద్ మియాన్ ఇద్ద రు కుమార్తెలకు పెళ్లి సంబంధాలు కుదిరాయి. మరికొన్ని రోజుల్లో వారికి వివాహం జరగాల్సి ఉంది. అయితే తండ్రి జునైద్ ఆస్పత్రిపాలు కావడంతో కుమార్తెలు ఆందోళన చెందారు. వారి పెళ్లి చూడాలన్న తండ్రి కోరికను నెర వేర్చారు. ఆయన కళ్ల ముందే పెళ్లి చేసు కోవాలని నిర్ణయించారు. దీంతో ముంబైకి చెందిన వరులు లక్నో చేరుకున్నారు. మరోవైపు శనివారం జునైద్ కుమార్తెలు, వరులు, నిఖా జరిపే మత పెద్ద, ఒకరిద్దరు బంధువులు మెడికల్ దుస్తులు ధరించారు. ఐసియులోని మిగతా రోగులకు ఇబ్బంది కలుగకుండా, వైద్యుల సమక్షంలో చాలా సింపుల్‌గా ఐదు నిమిషాల్లో పెళ్లి తంతు పూర్తి చేశారు.

అసాధారణ రీతిలో జరిగిన ఈ పెళ్లికి సంబంధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# మద్యం ఫ్యాక్టరీలో బాలకార్మికులు 50 మందిని రక్షించిన ఎన్సీపిసిఆర్

**భోపాల్, జూన్ 16:** మద్యం ఫ్యాక్టరీలో పిల్లలు పనిచేస్తున్నట్లు జాతీయ బాలల పరిరక్షణ కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈక్రమంలో మద్యం తయారీ సంస్థపై దాడిచేసారు. సుమారు 50 మంది పిల్లలను రక్షించారు. అయితే ఆ తర్వాత ఆ పిల్లలు అక్కడినుంచి మాయమయ్యారు. మధ్యప్రదేశ్‌లోని రైసిన్‌జిల్లాలో ఈసంఘటన జరిగింది. సెహత్ గంజ్‌లోని సోమ్ డిస్టిలరీస్, బ్రూవరీస్‌లో బాలకార్మికులతో పనులుచేయిస్తున్నట్లు బచ్‌పన్ బచావో ఆందోళన్ సంస్థ నుంచి తమకు ఫిర్యాదు అందిందని ఎన్సీపిసీఆర్ చైర్మన్ ప్రియాంక్ కనుంగో తెలిపారు. శనివారం తమ బృందంతో కలిసి అక్కడ రైడ్ చేసినట్లు చెప్పారు. సుమారు 50 మంది బాలబాలికలను రక్షించినట్లు వెల్లడించారు. కాగా పిల్లలను స్కూలుబస్సులో మద్యం ఫ్యాక్టరీకి తరలించి పనులు చేయి స్తున్నట్లు తమకు తెలిసిందని ప్రియాంక్ కనుంగో తెలిపారు. రసాయనాల వల్ల పిల్లల చేతులు పాడయ్యాయని అన్నారు. రక్షించిన పిల్లలను అధికారులకు



అప్పగించినట్లు తెలిపారు. అయితే కొన్ని గంటల తర్వాత ఆ పిల్లలు మద్యం ఫ్యాక్టరీనుంచి మాయ మయ్యారని ఎన్సీ పిసీఆర్ చైర్మన్ ఆరోపించారు. మరోవైపు మధ్య ప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈసంఘటనపై స్పందించారు. కార్మిక, ఎక్సైజ్ పోలీస్‌శాఖలనుంచి సమగ్ర నివేదికలనుకోరామని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. బాధ్యులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులు




దుర్గమ్మకు హారం అందించిన దాతలకు,సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 16, ప్రభాతవార్త:** దుర్గమ్మను ఆదివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏరా ్పట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తి రసభరితం కూచిపూడి నృత్యం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా ఆదివారం తెనాలికి చెందిన శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య కళాకేంద్రం నేతృత్వంలో నాట్యాచారిణి ఎ వేంకటలక్ష్మి శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో భక్తులను అలరించారు. మహాగణపతిం, చిదంబరాష్టకం, శ్రీచక్రరాజసింహాస నేశ్వరి, అయిగిరినందిని, కథన కుతూహల థిల్లాన తదితర కీర్తనలకనుగుణంగా కూచిపూడి నృ త్య ప్రదర్శనతో భక్తులను సమ్మోహితులను చేశారు.




మంత్రి నారాయణకు,మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**దుర్గమ్మ సేవలో రాష్ట్ర మంత్రులు:** దుర్గమ్మను ఆదివారంరాష్ట్రమంత్రులు డి నారాయణ, సత్యకుమార్ యాదవ్‌లు దర్శించుకున్నారు.వారికి ఆలయ ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏరా ్ట్లుచేశారు.అనంతరం వారికి దుర్గమ్మ ప్రసా దం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. మంత్రు లకు ఇఒ కనకదుర్గా వైభవం పుస్తక ప్రసాదం అందించారు.

**దుర్గమ్మకు బంగారు హారం విరాళం:** దుర్గమ్మకు ముంబైకు చెందిన అహిల్య వసంతరావు పాటిల్ మరియు వారి కుటుంబసభ్యులు 59 గ్రాముల బరువైన బంగారు హారాన్ని ఆదివారం కానుకగా సమర్పించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తుల రద్దీ:** ఆదివారం సందర్భంగా దుర్గమ్మను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. మైక్ ప్రచార కేంద్రం తనిఖీ చేసి అక్కడి వివరాలు తెలుసుకుని సూచనలు చేశారు.

**దుర్గమ్మకు రికార్డు ఆదాయం:** దుర్గమ్మ ఆలయానికి గత మూడు రోజులుగా రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఆదివారం మొత్తం రు.54,09,483ల ఆదాయం లభించిందని తెలిపారు. అలాగే శనివారం రు.33,39,481లు, శుక్రవారం రు.39,74,900లు ఆదాయం పలు రకాల సేవల టికెట్లు, ప్రసాదాల ద్వారా, విరాళాల ద్వారా లభించిందన్నారు.

## ఆ మేక ఖరీదు రూ. 7.50 లక్షలు!

### బక్రీద్ పండుగకు భారీగా జీవాల అమ్మకాలు



**లక్నో, జూన్ 16:** బక్రీదు పండుగ ఈ నెల 17న జరగనుంది. ముస్లిం సోదరులు జరుపుకొనే ఈ పర్వదినం సందడి అప్పుడే మొదలైంది. ఈద్ ఉల్ జుహా, బక్రీద్, ఈద్ ఖుర్బాన్, ఖుర్బాన్ బైరామీ వంటి పేర్లతో ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను త్యాగానికి ప్రతీకగా భావిస్తారు. ఖుర్బానీ ఇవ్వడం ఈ పండుగ ప్రత్యేకత. మాంసాన్ని దానం చేయడం కూడా ఆనవాయితీగా వస్తుంది. హైదరాబాద్‌లో ఈ పండగ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రార్థనలు నిర్వహించే మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అలాగే మసీదులు, ఈద్గాలకు దారితీసే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఇక బక్రీదు సందర్భంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గొర్రెలు, మేకల అమ్మకాలు ఊపందుకున్నాయి. ఈ గొర్రెలు, మేకల కొనుగోలు కోసం ముస్లింలు బారులు తీరుతున్నారు. ఫలితంగా వాటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

సాధారణ రోజులతో పోల్చుకుంటే బక్రీద్ సందర్భంగా వీటి రేట్లు రెట్టింపు అవుతున్నాయి. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో గొర్రెలు, మేకల రేట్లు రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఒక్కో మేక రూ. 50 వేల నుంచి 7లక్షల 50 వేల వరకు అమ్ముడవుతున్నాయి.

తాను పెంచిన రాఫ్తార్ అనే ఓ మేకను రూ. 7 లక్షలకు విక్రయించినట్లు సయ్యద్ షాదాబ్‌అలీ అనే వ్యాపారి తెలిపారు. దీని బరువు 155 కిలోలు. అలాగే షాన్-ఎ-భోపాల్ అనే మరో మేకను నాలుగు లక్షల రూపాయలకు విక్రయించానని వెల్లడించారు. ముంబై, పుణె, నాగ్‌పూర్, రత్నగిరి, అహ్మదాబాద్, సూరత్, భరూచ్, రాజ్‌కోట్ వంటి నగరాలకు తాను గొర్రెలు, మేకలను అమ్ముతుంటానని చెప్పారు. ఇప్పుడు మరో మేకను రూ. 7,50,000 లకు అమ్మకానికి ఉంచినట్లు తెలిపారు.

## ఎపి మాజీ సిఎం జగన్ హైదరాబాద్ ఇంటి ముందు నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలిచ్చిన అధికారి బదలీ

### సాధారణ పరిపాలనా విభాగంలో రిపోర్ట్‌కు ఆదేశం

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని లోటస్‌పాండ్ భవనం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇంటిముందు నిర్మాణాలను కూల్చివేత ఘటనలో ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడేపై వేటుపడింది.హేమంత్‌ను సాధారణ పరిపాలనా విభాగానికిఅటాచ్ చేస్తూ జీహెచ్ఎంసీ ఇన్‌చార్జ్ కమీషనర్ ఆమ్రపాలీ ఆదేశాలు జారీ చేశారు. కాగా జగన్ ఇంటి ముందు నిర్మాణాల కూల్చివేత అంశం రెండు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశంగా మారడంతో ఏం జరిగిందోనని ప్రభుత్వ వర్గాలు ఆరా తీశాయి.వెంటనే గ్రేటర్ కమీషనర్ ఆమ్రపాలీ పూర్తి వివరాలు తెప్పించుకుని కూల్చివేతల గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు, అయితే కూల్చివేతల అంశంపై జోనల్ కమీషనర్ హేమంత్ ఉన్నతాధికారులతో చర్చించకుండా, కనీసం సమాచారం ఇవ్వకుండా కూల్చివేత ప్రక్రియ సాగించడంతో ఉన్నతాధికారులు ఈ విషయంలో సీరియస్‌గా రియాక్ట్ అవడం జరిగింది. సున్నితమైన విషయాలపై నిర్ణయాలు తీసుకునే సందర్భంలో కిందిస్థాయి అధికారులు కనీసం ఉన్నతాధికారుల సలహా అయినా తీసుకుంటారు. కానీ ఇవేమీ పాటించకుండా అవి అక్రమ నిర్మాణాలు అయినా సరే కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చి ఇపుడు బదిలీ దాకా హేమంత్ తెచ్చుకున్నారని జీహెచ్ఎంసీ అధికారులు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## తెలంగాణలో ఐదురోజుల పాటు వానలు.. ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణలో రాగల ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్,నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అలాగే ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో అసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ,సూర్యపేట,మహబూబాబాద్, రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డిన జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈనెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.

## రికార్డు స్థాయిలో రాహుకేతుపూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జూన్ 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు అందించిన సమాచారం మేరకు 30వేలమందిపైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకోగా 6వేలు రాహుకేతు పూజలు జరిగినట్లు ఆలయంలో సంస్కరణలతో ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 8వేల మంది భక్తులు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహలాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకు న్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలు కుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలు కుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 30 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ,నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది.రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. వారం రోజులుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు.ఎవరైనా భక్తుల నుంచి నగదు తీసుకుంటే సిసి కెమెరాల సాక్షిగా సస్పెన్షన్ అవుతున్నారు మరో వైపు ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి.అయితే దళారులు అడ్డదారుల్లో తీసుకెళ్ళి వారికి ఇబ్బందికరంగా మారింది. అంతేకాక స్థానికంగా పాలన మారింది.ఇక్కడ గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు సుదర్శనం అవకాశం కల్పించాలని మళ్ళీ మళ్ళీ రావాలనే భావన కలగాలని ఎందుకొచ్చామబ్బా అనే నిరాశ ఉండరాదని సూచనలు చేసారు.

**తగ్గని జనం:** శ్రీఘ్రదర్శనం 2990, ప్రత్యేక దర్శనం చేసుకున్న భక్తులు 4385 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. చైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది.ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహు కేతు దోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమా చారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 3153 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1515, రూ.1500ల టిక్కెట్లుతో 453మంది., రూ.2500ల టిక్కెట్లు 333, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 78 మంది పూజలు జరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 79 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 46. రికార్డు స్థాయిలో నిర్వహించారు. రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 6వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరు పుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిటకిట లాడింది.

## ముంబయి నార్త్‌వెస్ట్‌లో ఫోన్‌హ్యాక్ అవాస్తవం

### ఇవిఎంలకు ఇంటర్నెట్, బ్లూటూత్ లింక్ ఉండదు

### నియోజకవర్గ అధికారి స్పష్టీకరణ

### మంగేష్, ఇతర అధికారి సిబ్బందిపైనా ఎఫ్ఐఆర్ నమోదు



**న్యూఢిల్లీ,జూన్ 16:** ముంబయి నార్త్‌వెస్ట్ నియోజకవర్గంలో ఈవీఎంను ట్యాంపరింగ్‌చేసారని, కౌంటింగ్ కేంద్రం బయట మొబైల్‌ఫోన్‌తో హ్యాక్‌చేసారన్న వార్తలను ఎన్నికలసంఘం అధికారి ఒకరు తీవ్రంగా ఖండించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌కు ఎలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థ ఉండదని, ఇంటర్నెట్ సదుపాయంతో వినియోగించడం, బ్లూటూత్ సౌకర్యాలు వంటివి ఉండవని స్పష్టంచేసారు. అయితే కౌంటింగ్ కేంద్రం పరిధిలోమొబైల్‌ఫోన్ వినియోగంపై వచ్చిన కథనం పూర్తి అవాస్తవమని ఈ కథనం ప్రచురించిన పత్రికకు నోటీస్ జారీచేసినట్లు తెలిపారు. ఎలాంటి ఒటిపిలు అవసరం లేదని, కేవలం బటన్ నొక్కడం ద్వారా మాత్రమే అంతా కొనసాగుతుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి వందనా సూర్యవంశి ముంబయిలో మీడియాతో మాట్లాడుతూ వోటింగ్‌మెషిన్లకు ఎలాంటి ఒటిపిలు అవసరం లేదన్నారు. శివసేన ఎంపి రవీంద్ర వైకార్ బంధువు పై ఎఫ్ఐఆర్‌కూడా నమోదు చేసారు. ఈఫోన్‌సాయంతోనే ఈవీఎంను అన్‌లాక్‌చేసారని ప్రతిపక్ష నేతలు ఆరోపించడం అపోహ మాత్రమేనన్నారు. విపక్ష నేతలు మాత్రం ఈ ఈవిఎం హ్యాకింగ్‌పై పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. సాంకేతిక పరంగా పూర్తి శక్తివంతంగారూపొందిన యంత్రమని, వైర్‌లైస్ లేదా వైర్‌సాయంతో కమ్యూనికేషన్ లింక్ ఉండదని సూర్యవంశి తెలిపారు. మొబైల్‌ఫోన్ సాయంతో ఈ ఈవీఎంను అన్‌లాక్‌చేసారనడం పూర్తి అవాస్తవమన్నారు. ఈవిఎంలవరకూ ఎలాంటి ఒటిపి అవసరం లేదని, కేవలం బటన్ నొక్కడంద్వారానే ఫలితాలు వస్తాయన్నారు. అధికారిక ధృవీకరణ లేకుండా ఈ దినపత్రిక అవాస్తవాలనుప్రచారంచేసిందని దీనిపై కొందరు నాయకులు అపోహలు పడుతూ రీకౌంటింగ్ డిమాండ్‌చేయడం అర్థరహితమన్నారు. ఎన్నికల సంఘం ఇప్పటికే ముంబయి కేంద్రంగా ఉన్న దినపత్రికకు ఐపిసి సెక్షన్లకింద పరువునష్టంకేసు నోటీసు జారీచేసిందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రోటోకాల్స్ అన్నింటినీ పాటించామని ఓట్లలెక్కింపులో ఎలాంటి అవకతవకలు లేవని, రెండురోజులూ కౌంటింగ్ ఏజెంట్లు పోలింగ్ ఏజెంట్లుకూడా ఉన్నారన్నారు. కేవలం 48 ఓట్ల ఆధిక్యతతో రవీంద్ర వైకార్ ఈస్థానంలో శివసేన యుబిటి అభ్యర్థిగా గెలిచారు. ఇండియా బ్లాక్ అభ్యర్థిగా చెపుతున్న అమోల్ సహాజనన్ కిర్తికార్ తానే గెలిచినట్లు ప్రకటించుకున్నారు. అయితే ఎన్నికల సంఘం తుదివిడతగా రవీంద్రవైకార్ గెలిచినటు ప్రకటించింది. ముంబయి పోలీసులు ఇప్పటికే మంగేష్ పండిల్‌కార్‌పై ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. పోలింగ్ అధికారి దినేష్ గౌరవ్‌పైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారి సుచిత్రా పాటిల్ పిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. ఈఫోన్‌ను నిరంతరం సైలెంట్ మోడహాలో ఉంచి ఇటిపిబిఎంఎస్ అన్‌లాక్‌చేసేందుకు ఒటిపికోసం వాడారన్న అభి యోగాలు నమోదయ్యాయి.

అది వినియోగంలో లేనపుడు మొబైల్‌ఫైన్ సీనియర్ ఎన్నికల అదికారికి అందచేయాలి. అయితే మంగేష్ అలాచేయలేదని అందుకే నేరం కిందకు వస్తుందని ఆయనపై ఎఫ్ఐఆర్‌నమోదు చేసామన్నారు. ఎలాంటి ఎలక్ట్రా నిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించరని, ఇందుకు విరుద్ధంగా ఆరోపణలు వచ్చినందున అందుకు బాధ్యులని ఎన్నికల అధికారి, సిబ్బందిపై చర్యలుతీసు కుంటామని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

## సిసిఎస్ ప్రక్షాళనకు శ్రీకారం

### 12 మంది ఇన్‌స్పెక్టర్లు, నలుగురు ఎస్ఐలపై కొత్వాల్ వేటు

### మల్టీ జోన్-2కు బదలీ చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నగర నేర పరిశోధనా విభాగం (సెంట్రల్ క్రైం స్టేషన్, సిసిఎస్)ను ప్రక్షాళన చేసేందుకు కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నడుం బిగించారు. ఇంతకు ముందు పంజాగుట్ట పోలీసు స్టేషన్ సిబ్బందిని మూకుమ్మడిగా బదలీ చేసి సంచలనం రేపిన కమిషనర్ తాజాగా సిసిఎస్‌లో ఒక ఎసిపి మరో ఇ న్స్పెక్టర్ అవినీతి, అక్రమాలకు పాల్పడి ఎసిబికి పట్టుబడిన నేపథ్యంలో ఈ విభాగాన్ని చక్కదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. పది రోజుల క్రితం ఎసిని ఉమామహేశ్వర రావు ఏకంగా ఐదు కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తుల కేసులో దొరికిపోగా ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సిసిఎస్ ఎదురుగా పార్కింగ్ ప్రాంతంలో ఫిర్యాదిదారుడి నుంచి మూడు లక్షల రూపాయలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ రెండు ఉదంతాలు సిసిఎస్ పరువును బజారు పాలు చేశాయి. ఎసిపి ఉమామహేశ్వర రావు విషయానికి వస్తే ఆయన కీలకమైన సాహితీ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ కంపెనీ గోల్‌మాల్ కేసును పర్యవేక్షిస్తున్నారు. మూడు వేల కోట్ల రూపాయలకు పైగా అమా యకుల నుంచి రియల్ ఎస్టేట్ పేరిట లూటీ చేసిన సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ చీటింగ్ కేసును పర్యవేక్షించిన ఎసిపి ఉమామహేశ్వరరావు బాధితుల పక్షాన కాకుండా మో సం చేసిన నిర్వాహకుల పక్షం వహించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు స్వయంగా ఉన్నతాధికారులకు వెల్లడించడం గమనార్హ ం. ఉమామహేశ్వర రావు విషయం ఇలావుంటే ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఏకంగా సిసిఎ స్ ఎదుటే మూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోగా చి వరి నిమిషంలో ఎసిబి అధికారుల నుంచి తప్పించుకుని పారిపోయేందుకు విఫలయత్నం చేశాడు. రోడ్డుపై కొద్దిదూరం పరిగెత్తగా ఎసిబి అధికారులు వెంటాడి పట్టుకు న్నారు. ఈ ఘటన కూడా సంచలనం రేపింది. ఈ రెండు ఘటనలు ఎలావున్నా సిసిఎస్‌లో పనిచేస్తున్న పలువురు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లపై అనేకరకాల అవినీతి ఆరోప ణలు వున్నాయి. అసలు ఈ విభాగంలో బదిలీపై వస్తున్న వారిలో అనేక మంది అంతకు ముందు ఎసిబికి పట్టుబడ్డ వారు లేదా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన వా రు, అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన వారే ఎక్కువగా వుండడం విశేషం. అవినీతి, అక్రమాలకు అలవాటుపడ్డ వారు సవ్యంగా వుండాలనుకోవడం ఉన్నతాధికా రుల అత్యాశే అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో ఏకంగా సిసిఎస్‌తో పాటు సిట్ బాస్‌గా పనిచేసిన అదనపు సిపిపైనే తీవ్రమైన అవినీతి ఆరోపణ లు రావడం అప్పట్లో సంచలనం రేపింది. దీనిపై నాటి పోలీసు కమిషనర్ సదరు అదనపు పోలీసు కమిషనర్‌పై స్వయంగా విచారణ చేసి, ఆయనను బదిలీ చేయించ డం అప్పట్లో సంచలనం రేపింది. సాక్షాత్ ఐజి స్థాయిలో వున్న అదనపు సిపిపైనే అవినీతి ఆరోపణలు వస్తే ఎసిపి, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలపై రావడంలో వింత ఏముం టుందో అందరికి తెలిసిందే. ఇక గతంలో సిసిఎస్‌కు చెందిన అనేక మంది ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు ఇతర సిబ్బంది ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా లేదా ఆదాయానికి మించి ఆ స్తులు కలిగిన కేసుల్లో దొరికిపోయిన ఉదంతాలున్నాయి. దీని తరువాత సిసిఎస్‌లో బదిలీపై వస్తున్న వారిపై కొంతకాలం నిఘా వుండేది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు శాఖలో కొత్తగా అనేక విభాగాలు ఏర్పాటు కావడం, అదనపు పోస్టులు నియామకమవడంతో నిఘా చాలా వరకు తగ్గింది. ఈ క్రమంలోనే సిసి ఎస్‌లో మళ్లీ అక్రమార్కులు కాలర్ ఎగురవేయసాగారు. అయితే సిటీ కొత్వాల్‌గా కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేబట్టిన తరువాత అక్రమార్కులపై వరుసగా చర్యలు తీసుకోసాగారు. ఇందులో ముందుగా చెప్పాల్సింది పంజాగుట్ట పోలీసు స్టేషన్ గురించి. బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్ హిట్ అండ్ రన్ కే సులో అతనికి బదులు మరొకరిని అరెస్టు చేసిన ఘటన, ఈ సందర్భంగా ఇక్కడి పోలీసులు వ్యవహరించిన శైలి వివాదాస్పదం కావడంతో మొత్తం సిబ్బందిని కమిషన ర్ మూకుమ్మడిగా బదిలీ చేశారు. సిటీ పోలీసు విభాగంలో పోలీసుస్టేషన్ సిబ్బందిని మూకుమ్మడిగా బదలీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆ తరువాత ప్రస్తుతం సిసిఎస్‌లో అక్రమార్కుల భరతం పట్టేందుకు సిపి చర్యలు తీసుకోసాగారు. సిసిఎస్‌లో 12 మంది ఇన్‌స్పెక్టర్లు, నలుగురు ఎస్ఐలను ఉన్న పళంగా బది లీ చేయడంతో పాటు వీరిని మల్టీ జోన్ 2కు రిపోర్టు చేయాలని ఆయన ఆదేశించారు. కాగా ఈ బదిలీల తరువాత సిసిఎస్‌లో మరికొందరిపైనా వేటు పడే వీలుందని తెలుస్తోంది. దీని తరువాతైనా సిసిఎస్ దారికి వస్తుందో? లేదో? చూడాలి.

## తుంగభద్రకు జలకళ తెచ్చిన రుతుపవనాలు

### సుంకేశుల నుంచి నీటి విడుదలకు శుభారంభమైన వానకాలం

### జూరాలకు పెరుగుతున్న జలప్రవాహం

### 6.27 టిఎంసిలకు చేరుకున్న నీటి నిల్వ

**హైదరబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతుండటంతో కర్ణాటక, మహారాష్ట్రాలో ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణా,తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ఈ ఏడాది జలకళ సంతరించుకే శుభసంకేతాలు వెలువడుతున్నాయి. నైరుతి రుతుపవనాలు వర్షించడం ప్రారంభించిన తొలి పదిరోజుల్లోనే తుంగభద్ర నదికి వరద ప్రవాహం పెరగడంతో రాజోలి శివారులోని సుంకేశుల రిజర్వాయర్‌కు చెందిన రెండు గేట్లను కూడా ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ప్రారంభించారు.

సుంకేశుల రిజర్వా యర్‌లోకి ఎగువ నుంచి 18500 కూసెక్కుల నీరు వస్తుండటంతో రెండు గేట్లను ఒక మీటరు వరకు ఎత్తి 8500 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేశారు. సుంకేశులలో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 1.20 టిఎంసిలు. ప్రాజెక్టులో 292 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వచేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అందులో 291.50 మీటర్ల వరద వచ్చి చేరుతున్నది.ప్రస్తుతం 1.10 టిఎంసి నీరు నిల్వ అయినది.

**జూరాలకు పెరిగిన వరద**

కృష్ణానదిపై కురువాపూర్‌లో 1,045 గరిష్ఠ అడుగులతో నీటిని నిల్వ చేసు కొనేందుకు నిర్మించిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు నీటివరద పెరుగుతోంది.

11.94 టిఎంసిలనీటి ఉన్న జూరాల ప్రాజెక్టుకు శనివారం ఉదయం 9,560 కూసెక్కుల నీటి ప్రవాహం ఎగువనుంచి వస్తున్నది ప్రస్తుతం 6.27 టిఎంసిల నీరు జూరాలకువచ్చిచేరింది. ఇలాగే వరద మరో రెండు రోజులు కొనసాగితే 9.657 టిఎంసిల నీరు జలాశయంలోకి వచ్చిచేరుతుందని ప్రాజెక్టు ఇంజనీరు అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ఆశించిన మేరకు ఉండటంతో నెట్టం పాడు, భీమా, కోయల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలకు 1,504 కూసెక్కుల నీటిని కూడా తరలిస్తున్నారు.

## బెల్టు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

### 96.50 లీటర్ల మద్యం జప్తు, ఐదుగురి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నగరంలో మద్యం దుకాణాలకు అనుబం ధంగా ఆయా ప్రాంతాలలో గల బెల్టు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వరుసగా దాడులు చేశారు. ఈ సందర్భంగా బెల్టు దుకాణాల నిర్వాహకులు ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు 96.50 లీటర్ల మ ద్యం సీసాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. నగరంలో మద్యం దుకాణాల కు అనుబంధంగా పలుచోట్ల బెల్టు దుకాణాలు వుండడం తెలిసిందే. వీటివల్ల ఆయా ప్రాంతాలలో జరిగే న్యూసెన్స్ వల్ల ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు కూడా విదిత మే. దీనిపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదు మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగరంలోని కుల్సుంపురా, ఛత్రినాక, ముషీరాబాద్, కాచిగూడ పోలీసు స్టేషన్ల పరిధుల్లో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు దాడిచేశారు. కుల్సుంపురాలో ఒకటి, ఛత్రినాకలో రెండు, కాచిగూడలో ఒక బెల్టు దుకాణంపై దాడిచేశారు. దాడుల సందర్భంగా కార్వాన్‌లో వినీత్ సింగ్ (21), అలియాబాద్‌లో కురాడి సచిన్ (24), దుర్గం చంద్రశేఖర్ (18), ఫూల్‌బాగ్ చమన్ ప్రాంతంలో రవి కుమార్ (28) , వారాసిగూడలో రత్నాల రాజు (27) అనే ఐదుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద మొత్తం 242 బాటిళ్లలో గల 96.50 లీటర్ల మద్యం సీసాలు పట్టుబడ్డాయి. వీటి వి లువ లక్షా 12 వేల రూపాయలుగా తేలింది. ఇవన్నీ పలురకాల బ్రాండ్లవి కావడం గమనార్హం. టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. పట్టుబడ్డ నిందితులను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు. బెల్టు దుకాణాల నిర్వాహకులు తమ దందాలను వెంటనే మానుకోవాలని డిసిపి పెరుమాళ్ కోరారు.

# కాంగ్రెస్ అంటేనే సామాన్యులపై భారం

## పెట్రోల్ ధరలు పెంచడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అంటేనే అధిక ఇంధన ధరలు, అధిక ద్రవ్యోల్బణం, సామాన్య ప్రజలపై భారం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కర్ణాటకలో పెట్రోల్ అమ్మకాలపై పన్ను పెంచడంపై కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇంధన ధరలు పెరుగుతున్నాయని ధ్వజమెత్తారు. కర్నాటకలో లీటరు పెట్రో ధర రూ.103.44 ఉంటే తెలంగాణలో రూ.109.41 ఉందని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో రూ.94.44 ఉత్తర ప్రదేశ్‌లో రూ. 94.70, ఉత్తరాఖండ్‌లో రూ.93.82, హర్యాణాలో 95.46లు, గోవాలో 95.36లు ఉందన్నారు. ఎన్నికలు ముగియడానే ప్రజలపై కాంగ్రెస్ సర్కార్‌భారం మోపుతుందని దూయబట్టారు.

# వ్యవసాయశాఖ పేరును మార్చాలి

## వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ డా.చిన్నారెడ్డి

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ పేరును వ్యవసాయ - రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైఎస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులను కోరారు. రైతుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేసే వ్యవసాయ శాఖ పేరుతో రైతు సంక్షేమం అనే పేరును జోడిచాలన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖగా పిలిచేవారని, అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ శాఖగా మాత్రమే మార్చారన్నారు. రైతు సంక్షేమం పేరును తొలగించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖగా అమలు చేస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అధికారంలోకి రాగానే వ్యవసాయ - రైతు సంక్షేమశాఖగా నామకరణం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టో పేర్కొందన్నారు. అందులో భాగంగానే వ్యవసాయ రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలన్నారు.

వ్యవసాయ - రైతు సంక్షేమశాఖగా నామకరణం చేస్తే రైతులకు ఈ శాఖ తమ కోసం ఉన్నట్లుగా భావన కలుగుతుందన్నారు. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు తీసుకోవాలన్నారు.




# స్విఫ్ట్ జడ్ సీరిస్‌తో మారుతి సుజికి కొత్త చరిత్ర ఆరంభం

## 25.75 కి.మి లీటరు ఇంధన వినియోగం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** స్విఫ్ట్ జడ్ ఫోర్త్‌జనరేషన్ సీరిస్‌తో మారుతి సుజికి కొత్త చరిత్రకు ఆరంభం పలికిందని టిఎస్ఎం ఎంఎస్ఐఎల్ కౌశిక్, వరుణ్ మోటార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్‌సి రాజు, జనరల్‌మేనేజర్ కె. కృష్ణకుమార్ అన్నారు. దేశంలో 2005 నుంచి 29లక్షల మంది వినియోగ దారులు స్విఫ్ట్ ప్రయాణికుల కార్లను ఉపయోగిస్తునానరు. మారుతి డ్రైవింగ్‌స్కూల్ బాలనగర్ వద్ద 175 కార్ దిఎపిక్ న్యూసిఫ్ట్ మాస్ డెలివరీ ఆదివారం జరిగింది. దిఎపిక్ న్యూ సిఫ్ట్ జడ్‌సీరిస్ ఇంజన్ సంబందించిన 50 వాహనాలు వరుణ్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ బాలనగర్ మారుతి డ్రైవింగ్ స్కూల్ వద్ద వినియోగదారుడికి విడుదల చేసింది. ఫోర్త్ జనరేషన్ స్విఫ్ట్ ఇంధన పొదుపు విషయంలో హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్ కలిగి ఉండి 25.75కిలోమీటర్లు లీటర్ ఇంధనంతో వెళుతుంది. ఇది 14శాతం ఇతర వాహనాల కంటే మెరుగైన ఫలితాలు ఇస్తుంది. 4వతరం స్విఫ్ట్ సరికొత్త క్యాబిన్ ప్రియం ఇంటీరియర్ ఉండటంతో స్పోర్టీ భావోద్వేగంతో కూడిన ఉత్సాహం యువతకు కలిగిస్తుంది. క్రూయిస్ కంట్రోల్, కీలెస్ ప్రవేశం స్వీటోసీట్లు, ఎసి వెంట్‌లు వెనుక కూడా ఉండటం దీనికి ప్రత్యేక ఆకర్షణ యాంటి లాకింగ్ బ్రేకింగ్ సిస్టమ్‌కు ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబూషన్ హాచ్‌బ్యాక్ అదనపు సౌకర్యం కూడా ఉంది. వెనుక కూడా కెమెరా ఉండటంతో రివర్స్ చేయడంలో కూడా సులభంగా ఉంటుంది. 1197సిసి ఇంజన్ ఉండటంతో జడ్ సీరిస్ 60కెడబ్ల్యు ఉంది. షో రూమ్ ధర 6.49లక్షలు ఉండటంతో మధ్య తరగతి పేదలకు ఇతర ఉన్నత వర్గాలకు ఈ జడ్ సీరిస్ అత్యంత అందుబాటులో ఉండే ప్యాసింజర్ వాహనంగా మన్నన పొందుతున్నది.

## విచారణ కమిషన్‌కు కెసిఆర్ రాసిన లేఖపై

# సిఎం, డిప్యూటీసిఎం ఎందుకు స్పందించడం లేదు?

### బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన విచారణ కమిషన్‌కు మాజీ సిఎం కెసిఆర్ రాసిన లేఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఎందుకు స్పందించడం లేదని బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. కమిషన్ విచారణను కెసిఆర్ ఎలా తప్పువడతారన్నారు. మాజీ సిఎం కెసిఆర్ రాసిన లేఖ అప్రజాస్వామికమని అన్నారు.

ప్రభుత్వంన అపాయింట్ చేసిన పవర్ కమిషన్‌పై కెసిఆర్ ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ఈ విషయంలో రేవంత్, భట్టి స్పందించడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలు బయటకు రావాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం అమలుపై ఆరోపణలు అవాస్తవం

## టిజిఎస్ఆర్టీసీ స్పష్టం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం అమలు విషయంలో వస్తున్న ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఖండించింది. ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు మేరకు బోర్డు అనుమతితోనే ఈ వ్యవస్థను సంస్థ అమలు చేయడం జరుగుతోందనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని వస్తున్న నిరాధారమైన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈమేరకు ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో నియమ నిబంధనలకు లోబడి బోర్డు అనుమతితోనే సంస్థలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంను అమలు చేయాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం 2022లోనే నిర్ణయించింది. బస్సుల్లో యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్‌కార్డ్, మొబైల్ టికెట్స్, మొబైల్ బస్‌పాస్‌ల సౌకర్యం కల్పిస్తూ సేవలను మరింతగా సులభతరం చేయడమే ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ వ్యవస్థ వల్ల రియల్ టైం సమాచారం ఎప్పటికప్పుడు క్షణాల వ్యవధిలో సంస్థకు తెలుస్తుంది. ఈ సమాచారంతో ప్రయాణికుల డిమాండ్ మేరకు రద్దీని బట్టి సర్వీసులను ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రస్తుత టికెటింగ్ వ్యవస్థ కంటే ఇది ఎంతో మెరుగైంది. నిబంధనలకు విరుద్ధంగా ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం అమలు జరుగుతుందనే ఆరోపణల్లో వాస్తవం లేదనీ, సంస్థ నియమ నిబంధనలకు లోబడి బోర్డు అనుమతితోనే సర్వీస్ ప్రొవైడర్ ఎంపిక జరిగిందని స్పష్టం చేసింది. సంస్థకు సంబంధించిన టెండర్, ఒప్పందాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రవాణా మంత్రిత్వ శాఖకు గానీ, ఎలాంటి ప్రమేయం ఉండదు. పూర్తిగా బోర్డు అనుమతి మేరకే సంస్థలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ సౌకర్యవంతమైన వేగవంతమైన సేవలందిస్తూ ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింతగా సేవ చేసేందుకు రెండున్నరేళ్లుగా ఎన్నో కార్యక్రమాలను సంస్థ అమలు చేస్తూ వస్తోంది. అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి విప్లవాత్మక మార్పులను సంస్థలో తీసుకురావడం జరిగింది. బోర్డు పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుని వాటిని సమర్థవంతంగా అమలు చేయడం వల్లనే అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా నేడు టీజీఎస్ఆర్టీసీ నిలిచింది. దీనికి విరుద్ధంగా టీజీఎస్ఆర్టీసీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది.

# హనుమంతరావుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి

## సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికపై నుంచి ఆయనకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి హనుమంతరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చేఫోటోతో ఎక్స్ వేదికపై శుభాకాంక్షలు సందేశం పంపారు. భగవంతుడు ఆయురారోగ్యాలు విహెచ్‌కు ప్రసాదించాలని కాంగ్రెస్‌పార్టీకి ఆయన మరింత సేవలు చేయాలన కోరుతూ రేవంత్ ట్వీట్ చేశారు.

# త్యాగం, సహనానికి ప్రతీక బక్రీద్

## ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ త్యాగం, సహనంకు ప్రతీక అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరిస్తూ పండుగ ప్రశాంత వాతావర్ణంలో జరుపుకోవాలని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ముస్లిం సోదరసోదరి మణులకు బక్రీద్ సందర్భంగా ఆయన తన శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థన తరువాత వాహనా ర్యాలీని ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవాలని యువతను కోరారు. కరుణ, భక్తికి, విశ్వాసానికి ఐక్యతకు ఈ పండుగ ఒక సంకేతం అని ఆయన అన్నారు. అల్లా మహ్మద్ ప్రవక్త ఆశిస్సులతో తెలంగాణలో ప్రజలు సుఖశాంతులతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఆదాయం పెంపు లక్ష్యంగా రాష్ట్రంలో పెరగనున్న మద్యం ధరలు?

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మద్యం ధరలు పెరగనున్నట్లు తెలిసింది. సాధారణంగా ప్రతీ రెండేళ్లకు ఒకసారి మద్యం ధరలు పెంచుతారు. రాష్ట్రంలో 2022 మార్చిలో లిక్కర్ రేట్లు పెంచారు. మళ్లీ ఏడాది మార్చిలోనే పెంచాల్సి ఉంది. కానీ పార్లమెంటు ఎన్నికల కారణంగా ధరల పెంపు వాయిదా పడింది. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రంలో లభ్యమవుతున్న అన్ని



రకాల బ్రాండ్ల మద్యంపై 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెంచనున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా ఏటా రూ.37 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది. తెలంగాణకు ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు కొంత అదనపు ఆదాయం కావాలి. ఈమేరకు ప్రస్తుతం మద్యం ధర పెంచితే అదనపు ఆదాయం వస్తుంది. ఇలా అన్ని రకాల ఆల్కహాల్ బ్రాండ్ల ధరలను 20 నుంచి 25 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అయినా ప్రధాన ఆదాయ వనరుల్లో మద్యం కూడా ఒకటి. ఈ ధరలు పెంపుపై వచ్చిన ఆదాయాన్ని రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఏటా ప్రభుత్వానికి రూ. 37 వేల కోట్ల వరకు సమకూరుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సంక్షేమ పథకాలు అమలుకు ఈ పెరిగిన ఆదాయం కచ్చితంగా అక్కరకు వస్తుంది. కాబట్టి దాదాపుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచే అవకాశమే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో మద్యం విక్రయాల ద్వారా అధిక ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల కొన్ని కొత్త బ్రాండ్లకు అనుమతి ఇచ్చింది. అయితే, మద్యం ప్రియుల నుంచి వస్తున్న వ్యతిరేకతతో పాటు కొత్త కంపెనీల నుంచి వస్తున్న ఉత్పత్తుల నాణ్యత, ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

కొత్త మద్యం బ్రాండ్ల వ్యవహారం తలనొప్పిగా మారడంతో కొత్త కంపెనీలకు ఇవ్వాల్సిన అనుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలో కొత్త బీర్లు సరఫరా చేసేందుకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఇటీవల ఐదు కొత్త కంపెనీలకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఐదు కంపెనీలు తెలంగాణలో దాదాపు 27 రకాల బీర్‌లను ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేశాయి. అయితే, లైసెన్స్ పొందిన కంపెనీలకు సరైన నేపథ్యం లేకపోవడం, కొన్ని చోట్ల కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు కథనాలు రావడంతో ప్రజలు, మద్యం ప్రియుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ఆయా కంపెనీల ప్రతినిధులతో చర్చించి వాటికి ఇచ్చే అనుమతులను ప్రస్తుతానికి ప్రభుత్వం నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు, కొత్త నరబాండ్ బీర్‌లకు అనుమతులపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు ప్రయత్ని స్తోందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదనీ, పరిశీలించలేదని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల విక్రయాలకు సంబంధించి బేవరేజెస్ కార్పొరేషన్ మాత్రమే అనుమతి మంజూరు చేస్తుందనీ, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మద్యం ధరల ధరలు పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం.

# మెదక్ ఘటనపై హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరా

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో జరిగిన ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరా తీవారు. పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమాజంలో అశాంతి నెలకొల్పే విధంగా ఎవరు వ్యవహరిం చినా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల పక్షాన పోలీసులు నిలబడటమే కాకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులపై అక్రమ కేసులు బనాయించడంకానీ, అమాయకులను ఇబ్బందులకు గురిచేసే చర్యలను కానీ చేపట్టవద్దని స్పష్టం చేశారు. మెదక్ ఘటనలో పోలీసులు తీసుకునే చర్యల ఆధారంగానే పరిస్థితులు చక్కబడతాయని వెల్లడిం చారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో ఏ ఒక్కరికి కొమ్ముకాయకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు.

# పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములను పంచాలి

## విముక్త చిరుతల కక్షి(విసికె) రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 16, ప్రభాతవార్త:** భూమిలేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం భూమి పంచాలని విముక్త చిరుతల కక్షి(విసికె) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ(బొజ్జాతారకం) ఆధ్వర్యంలో ఆ పార్టీ కోఆర్డినేటర్ జన్ను సాంబన్న అధ్యక్షతన 'భూమిని పంచు-బడ్జెట్ పెంచు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా భూమి కోసం పోరాటాలు జరిగాయని, భూ సంస్కరణ చట్టాలు రావడంతో మిగులు భూములు ఏర్పడ్డాయని, రాష్ట్రంలో 4లక్షల ఎకరాల మిగులు భూములున్నాయని, వాటిని గత కెసిఆర్ ప్రభుత్వం వేలం వేసి అమ్ముకుందన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్‌ను ఓడించి రేవంత్ రెడ్డికి అధికారాన్ని అప్పగించారని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను వేలం వేస్తుందని విమర్శించారు. పట్టణ, గ్రామీణ గరిష్ట భూపరిమితి చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల భూమిని ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలల్లో ఇచ్చిన హామీమేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సభకు అధ్యక్షత వహించిన జన్ను సాంబయ్య మాట్లాడుతూ భూమి ఉంటేనే ఆర్థిక అసమానతలు తొలగిపోతాయన్నారు. సభను అంకేశ్వరపు రమేశ్ సమన్వయం చేయగా విసికె అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, ఆలిండియా ఓబీసీ జాక్ నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ సీనియర్ నాయకులు శ్రీరాములు పైడి తదితరులు పాల్గొన్నారు. కాగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా జన్ను సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



సన్మానగ్రహీతలు అష్టావధాని, పృచ్ఛకులతో డా. కె.వి.రమణాచారి, వెంకటరమణ, దత్తాత్రేయశర్మ, విజయకుమార్ తదితరులు

# అసాధారణ అష్టావధానం

## సంగీత సాహితీ సమర్చనం అద్భుత ప్రక్రియ : డా.కెవి రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 16, ప్రభాతవార్త:** ప్రముఖ గీతావధాని యల్లంశెట్టి ఉమామహేశ్వరావుచే అష్టావధానం అద్భుతమని, సంగీత సాహితీ సమర్చనాలు మహాద్భుత ప్రక్రియలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. సంగీత సాహిత్య కళానిధి, హరికథా చూడామణి, గానకళాప్రపూర్ణ, అష్టావధాన సార్వభౌమ శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల శతజయంతి సందర్భంగా శ్రీ కళామంజరి, నవ్యసాహితీ సమితి సంయుక్త నిర్వహణలో సంగీత సాహితీ సమర్చనలో గీతావధాని యల్లంశెట్టి ఉమామహేశ్వరరావుచే అష్టావధానం, సంగీత సమర్చన, సంగీత నీరాజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో గౌరవ అతిథులు డా. రేవూరి అనంత పద్మనాభరావు, మరుమాముల వెంకటరమణశర్మ, ఆచార్య ఫణీంద్ర, వేమరాజు విజయకుమార్ తదితరులతో కలిసి డా. కె.వి.రమణాచారి అవధాని ఉమామహేశ్వరరావు, పృచ్ఛకులు చిటితోటి విజయకుమార్, ప్రభాకరరావు, డా. మల్లిపూడి రవిచంద్ర, పాలపర్తి హవీలా, సుసర్ల సుధన్వ, వనారస శ్రీనివాసరావు, సాహిత్, డా. మరుమాముల దత్తాత్రేయశర్మ తదితరులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా శతావధాన విద్వన్మతాళ ఆముదాల మురళి ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యుల సాహితీ వరివస్య అనే అంశంపై ఉపన్యాసం కావించారు.

# అన్ని శాఖల్లో పదోన్నతుల ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలి

## వ్యవసాయ శాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైద్యనాథ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని శాఖల్లోని ప్రమోషన్ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైద్యనాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర నాయకులు ఏలూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వైద్యనాథ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించినటువంటి అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా జీవో 317 సమస్యలను పరిష్కరించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులకు వాహన సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏవిజికె.ప్రసాద్, కోశాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు

## 164 కిలోల గంజాయి, మూడు కార్లు జప్తు




అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్, చిత్రంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాసరావు తదితరులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** జంట నగరాలలో గంజాయి వ్యసనసరులతో పాటు వీటిని అమ్మే చిన్నపాటి నేరగాళ్లకు, ఎపి, మహారాష్ట్రలోని ఇతర స్మగ్లర్లకు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న రెండు ముఠాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 164 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు మూడు కార్లు, సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను జప్తు చేశారు. ఇందులో మొదటి ముఠా మొహదీపట్నం పరిధిలో పట్టుబడగా రెండవ ముఠా పాతబస్తీలోని భవానినగర్‌లో దొరి కింది. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. మొదటి ముఠా వివరాలు ఇలావున్నాయి. కామారెడ్డి జిల్లా కోర్నపల్లి తాండకు చెందిన ధరావత్ రవి (40) చాలా కాలంగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఒడిషాలోని గోవింద్ రవి అనే వ్యక్తితో పాటు మరికొందరు వ్యక్తు ల నుంచి తక్కువ ధరకు గంజాయి కొంటూ దానిని తెలంగాణ సహా మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేయసాగాడు. ఈ క్రమంలో ఇతను మహారాష్ట్రలోని వార్ధతో పాటు కామా రెడ్డిలో పోలీసులకు దొరికి పోయాడు. కాగా ఇతని ముఠాలో మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సయ్యద్ బహదూర్ (28), అదే ప్రాంతానికి చెందిన ఆనంద రాంజి కదం (35) (ఇతను డ్రైవర్‌గా వు న్నాడు) కీలకంగా వుండసాగారు. కాగా రవి కొద్ది రోజుల క్రితం ఒడిషాలోని ముచుంపుట్ అనే ప్రాంతానికి వెళ్లి అక్కడ తనకు తెలిసిన గోవింద్ రవి అనే వ్యక్తి దగ్గర 100 కిలోల నాణ్యమైన గంజాయిని ఖరీదు చేశాడు.

అనంతరం దీనిని 32 ప్యాకెట్లలో భద్రపరిచి కారులో దాచాడు. ఈ కారులో రవితో పా టు డ్రైవర్ కదం, బహదూర్‌లు కలిసి రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. అనంతరం వీరు తమ వద్ద వున్న గంజాయిని మొహదీపట్నం పరిధిలోని పా రామౌంట్ కాలనీలో దాచే ందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు శ నివారం రాత్రి దాడిచేసి పట్టుకు న్నారు. ఈ సందర్భంగా గంజాయితో పాటు కారును, నిందితుల వద్ద వున్న నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం హుమాయూన్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

రెండో ముఠా వివరాలిలా ఉన్నాయి. కార్వాన్‌లోని జిర్రా ప్రాంతానికి చెందిన షేక్ పర్వేజ్ (42) ఈ ముఠాకు నాయకుడు. ఇతను కూడా అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్, ఒడిషాలోని మారు మూల ప్రాంతాలలో గల గంజాయి స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకుని వారి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయిని కొంటూ దానిని ఎక్కు వ ధరకు ఎపితో పాటు తెలంగాణలో అమ్మడం ఇతని వృత్తి. ఈ క్రమంలో ఇతనిపై లంగర్‌హౌజ్‌తో పాటు ఎపిలోని రావులపాలెంలో కేసులున్నాయి. కాగా ఇతని ముఠాలో పాతబస్తీలోని వట్టేపల్లికి చెందిన అబ్దుల్ రవూఫ్ (30) (ఇతను కారు డ్రైవర్ )తో పాటు వికారాబాద్ జిల్లా పూడూరుకు చెందిన మహమ్మద్ అన్వర్ (33) (ఇతను కూడా కార్ డ్రైవరే) కీలకంగా వున్నారు. ఇందులో రవూఫ్‌పై రాచకొండ, నిర్మల్, ఛత్రినాకలో గంజాయి స్మగ్లింగ్ కేసులున్నాయి. అన్వర్‌పై నిర్మల్‌లో గంజాయి స్మగ్లింగ్ కేసు వుంది. ఈ ముఠా వారం రోజుల క్రితం ఒడిషాలోని కలిమెలకు వెళ్లి అక్కడ గంజాయి సాగుతో పాటు స్మగ్లింగ్ చేసే దీపక్ అనే వ్యక్తి నుంచి 64 కిలోల నాణ్యమైన గంజాయిని ఖరీదు చేశారు. అనంతరం రెండు కార్లలో గంజాయిని హైదరాబాద్‌కు రక్షణ వలయంలో తరలించారు. రెండు కార్లలో పర్వేజ్, రవూఫ్ వుండ గా అన్వర్ హైదరాబాద్ వరకు కారులో వచ్చి అనంతరం ఒక మోటార్ సైకిల్‌పై పైలట్‌గా వున్నాడు. కాగా ఈ ముఠా కదలికలపై నిఘా వుంచిన దక్షిణ, తూర్పు మ ండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి భవానినగర్ పరిధిలో ముగ్గురిని పట్టుకున్నారు. వీరి వద్ద 64 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశా రు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం భవానినగర్ పోలీసులకు అప్పగించారు. కాగా రెండు గంజా యి ముఠాలను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులను డిసిపి రష్మీ పెరుమాళ్ అ భినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.




# 'హరోం హర'కి అద్భుతమైన రెస్పాన్స్

## ప్రొడ్యూసర్స్ సుబ్రహ్మణ్యం, సుమంత్

నవ దళపతి సుధీర్‌బాబు లేటెస్ట్ సెన్సేషనల్ హిట్ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ దర్శకత్వం వహించారు. జూన్ 14న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. ఈ నేపథ్యలోఓ నిర్మాతలు సుబ్రహ్మణ్యం, సుమంత్ జి. నాయుడు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

ముందుగా సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ అందరికీ థాంక్‌యూ సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చాలా మంచి రేటింగ్స్ వచ్చాయి. మంచి సినిమా చేశామని అందరూ అభినందిస్తున్నారు. ఖచ్చితంగా ఓ మంచి సినిమా తీస్తామని ముందునుంచి చెబుతున్నాం. ఇప్పుడు అదే జరిగింది. కలెక్షన్స్ చాలా బావున్నాయి. అన్ని చోట్ల హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. దర్శకుడు సాగర్ మీద పూర్తి నమ్మకం పెట్టాం. ఆ నమ్మకాన్ని నిలబెట్టాడు అన్నారు. సుమంత్ గారు మాట్లాడుతూ.. డాడీ బిజినెస్ కారణంగా రాజమండ్రిలో ఉండేవారు. ఈ సినిమా షూటింగ్‌లో వందశాతం నా ఇన్వాల్వ్‌మెంట్ వుండేది. ప్రీప్రొడక్షన్ పోస్ట్ ప్రొడక్షన్ అన్ని దగ్గరుండి చూసుకున్నాను. సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ సుధీర్ బాబుగారితో కలసి పనిచేడయయం చాలా బావుంది. చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. సుధీర్‌బాబుగారి సమ్మోహనం నేనే చేయాలి. ఇంద్రగంటిగారితో రెండు మూడు మీటింగ్‌లు కూడా అయ్యాయి.కాని కొన్ని కారణాల వల్ల అది చేయడం కుదరలేదు. హీరోయిన్ గురించి మాట్లాడుతూ మాళవిక చాలా మంచి యాక్టర్. తన ఫెర్ఫార్మెన్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది.తను లా చదువుతోంది. ఎగ్జామ్స్ వల్ల ప్రమోషన్స్‌కి రావడం కుదరలేదన్నారు. ఈ సినిమాలో తండ్రి కొడుకుల సెంటిమెంట్ చాలా నచ్చింది. నేను మా అబ్బాయికూడా అలానే వుంటా. ఏదున్నా షేర్ చేసుకుంటాం. ఫైట్స్ కూడా చాలా బాగున్నాయి అన్నారు.



క్రితి సనన్



# ఆగస్టు 15న రానున్న 'డబుల్ ఇస్మార్ట్'

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేనల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్‌తో తిరిగి వస్తున్నారు మేకర్స్ ఈ రోజు సినిమా విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్లు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ప్రీక్వెల్‌కి డబుల్ ఇస్మార్ట్ సినిమా డబుల్ మ్యాడ్‌నెస్‌తో ఉండబోతుంది. పూరి జగన్నాథ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లోప్రెజెంట్ చేశారు. రామ్ డబుల్ ఇస్మార్ట్‌న డబుల్ స్కిల్స్‌తో అదరగొట్టారు. సంజయ్‌దత్ విలన్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రామ్ సరసన కావ్యాథాపర్ హీరోయిన్. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె. నాయుడు, జియాని జియానెలి సినిమాటోగ్రాఫర్‌లు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'డియర్ నాన్న' జూన్ 14 నుంచి ఆహాలో స్ట్రీమింగ్

యంగ్ ట్యాలెంటెడ్ చైతన్య రావ్, యష్ణ చౌదరి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'డియర్ నాన్న'. సూర్యకుమార్ భగవాన్ దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్స్‌డే స్పెషల్‌గా ఈ చిత్రం జూన్ 14నుంచి ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన డియర్ నాన్న ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. కరోనా బ్యాక్‌డ్రాప్, ఫాదర్ ఎమోషన్, చైతన్యరావ్, సూర్యకుమార్ భగవాన్ దాస్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి. ఈ చిత్రలో సివిఎల్ నరసింహం, ఆదిత్య వరుణ్, వినీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.





# శామ్ సెల్వన్ హీరోగా 'నిమ్మకూరు మాస్టారు'

ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ చంద్ర మనుమడు 'శ్యామ్ సెల్వన్'ను హీరోగా పనిచయం చేస్తూ నటకిరీటి రాజేంద్రప్రసాద్ టైటిల్ పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'నిమ్మకూరు మాస్టారు'. జె.ఎమ్. సినీ ఫ్యాక్టరీ పతాకంపై యువ నిర్మాత జె.ఎమ్. ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అముదేశ్వర్ దర్శకుడు. మాధవపెద్ది సురేష్ చంద్ర సంగీత సారథ్యం వహిస్తున్న ఈ చిత్రంలోని అన్ని పాటలకు గీత రచయిత జొన్నవిత్తుల సాహిత్యం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖామాత్యులు పొన్న ప్రభాకర్ హీరో శ్యామ్ సెల్వన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌కొట్టి చిత్ర బృందానికి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవపెద్ది సురేష్ చంద్ర మాట్లాడుతూ తమ కుటుంబం నుంచి ఐదోతరం వాడైన తన మనవడు శ్యామ్ సెల్వన్ హీరోగా పరిచయం అవుతుండడం గర్వంగా ఉందన్నారు. ఒక గొప్ప ఉదాత్తమైన కథాంశంతో రూపొందుతున్న 'నిమ్మకూరు మాస్టారు' జాతీయ స్థాయిలో అవార్డు గెలుచుకోవడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ చిత్రలో సంగీతానికి చాలా ప్రాధాన్యముందని పేర్కొన్నారు. రాజేంద్ర ప్రసాద్ వంటి లెజెండ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ఉద్వేగంగా ఉందని హీరో శ్యామ్ సెల్వన్ అన్నారు. మాధవపెద్ది, జొన్నవిత్తుల, రాజేంద్రప్రసాద్ వంటి లెజెర్సతో 'నిమ్మకూరు మాస్టారు' వంటి గొప్ప చిత్రాన్ని నిర్మించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని నిర్మాత జె.ఎమ్. ప్రదీప్ పేర్కొన్నారు. తమిళంలో శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రభు'కమల్ హాసన్‌లతో ఓ సూపర్ హిట్ చిత్రానకి దర్శకత్వం వహిచిన తనకు 'నిమ్మకూరు మాస్టారు' వంటి చిత్రంతో తెలుగులో ప్రవేశించే అవకాశం లభించడం గర్వంగా ఉందని దర్శకడు అముదేశ్వర్ అన్నారు.

# ఉపేంద్ర ఏ (A) ట్రైలర్ లాంచ్



ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై స్టార్ హీరో ఉపేంద్ర నటించిన ఏ (A) చిత్రం తెలుగులో 4కెలో గ్రాండ్ రీరిలీజ్‌కు ముస్తాబు అవుతుంది. జూన్ 21న రెండు తెలుగు రాష్ట్రాల్లో రీరిలీజ్ చేస్తున్న సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు నిర్మాతలు.ఈ వేడుకలో చిత్ర హీరో ఉపేంద్ర పాల్గొన్నారు. చందు ఎంటర్‌టైన్‌మెంట్ స్థాపకులు లింగం యాదవ్ మాట్లాడుతూ.. ఉపేంద్ర నటించిన ఏ సినిమాను ఎప్పటినుంచో రీరిలీజ్ చేయాలనే సంకల్పం ఉందన్నారు. ఈ చిత్రం జూన్ 21 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. నిర్మాత సైదులు మాట్లాడుతూ ఈ సినిమా గురించి చెప్పినప్పుడు హీరో ఉపేంద్రను కలవడానికి బెంగళూరు వెళ్లి అన్ని రైట్స్ తీసుకున్నామన్నారు. ఈ సినిమాకోసం ఒక బైట్ ఇవ్వండి సర్ అంటే ఏకంగా హైదరాబాద్‌కే వచ్చి స్వయంగా మాట్లాడతా అని చెప్పం ఆశ్చర్యం వేసిందన్నారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ ఈ చిత్రాన్ని అప్పుడు ఆదరించిన ప్రేక్షకులకు, ఇప్పుడు రీరిలీజ్ సైతం ఆదరించాడనికి సిద్ధంగా ఉన్న నవతరం ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. 26 సంవత్సరాల క్రితం ఈ చిత్రం విడుదలవుతున్న సమయంలో ఎంత ఉత్సాహంగా ఉన్నానో ఇప్పుడు కూడా అంతే ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో ఉపేంద్ర సరసన చాందినీ హీరోయిన్‌గా నటించారు.



# 'రారాజా' టీజర్ విడుదల

సుగి విజయ్, మౌనిక మగులూరి హీరోహీరోయిన్స్‌గా నటించిన చిత్రం రా రాజా. శ్రీపద్మిని సినిమాస్ బ్యానర్‌పై బి. శివప్రసాద్ స్వీయ నిర్మాణ దర్శకత్వం వహించారు. తాజాగా హీరో అల్లరి నరేష్ ఈ సినిమా టీజర్ లాంచ్ చేశారు. నిమిషన్నర నిడివిగల టీజర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. క్యారెక్టర్‌ని చూపించకుండా, ఒక్క డైలాగ్ కూడా లేకుండా కట్ చేసిన ఈ ట్రైలర్ హారర్ సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో టెర్రిఫిక్ అనిపించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా వున్నాయి. దర్శకుడి కాన్సెప్ట్, టేకింగ్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. మొత్తానికి టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.

ఈ సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడుతూ 'రారాజా' సినిమా టీజర్‌ని లాంచ్ చేయడం ఆనందంగా వుంది. డైరెక్టర్ కథ చెబుతున్నంత సేపు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఇందులో నేను చాలా ఎగ్జైట్‌మెంట్‌గా ఫీల్ అయ్యే విషయం ఏమిటంటే దీనిలో నటించిన ఇరవై నాలుగు క్యారెక్టర్స్ ఎవరి ఫేస్‌లు కనిపించకపోవడం. ఈ చిత్రం విడుదల కోసం ఎదురు చూస్తున్నాను అన్నారు. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

# 'కమిటీ కుర్రోళ్లు' టీజర్ లాంచ్



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధ దామోదర్ స్టూడియో బ్యానర్లపై నిహారిక కొణిదెల సమర్పణలో 'కమిటీ కుర్రోళ్లు' అనే చిత్రాన్ని పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించారు. ఎదు వంశీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్‌వర్మ వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. ఇక ఈ చిత్రం టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో చిత్ర యూనిట్ మాట్లాడారు.

నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. 'కమిటీ కుర్రోళ్లు' టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. మేమంతా ఓ ఫ్యామిలీలా కష్టపడి సినిమా తీశాం. త్వరలోనే ట్రైలర్ కూడా రాబోతోంది. అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. వంశీగారు కథ చెప్పినప్పుడు పదకొండు మంది జీవితాలిన్న చూసినట్టుగా అనిపించింది. మ్యూజిక్‌తోపాటుగా కథను నెరేట్ చేశారు. అప్పుడే మాకు విజువల్‌గా సినిమా ఎలా ఉంటుందో అర్థమైంది. నాకు కథతోపాటు ఆయన నెరేట్ చేసిన విధానం నచ్చింది. 8 నుంచి 30 యేళ్ల వరకు వాళ్లవాళ్ల జీవితాల్లో ఏం జరిగిందో ఈ 11 మంది జీవితాలను చూపించబోతున్నాం. ఎవరో ఒకరు ఏదో ఒక క్యారెక్టర్‌కు కచ్చితంగా కనెక్ట్ అవుతార'ని అన్నారు.

దర్శకుడు ఎదు వంశీ మాట్లాడుతూ.. 'ఎక్కడెక్కడి నుంచో వచ్చిన పక్షులకు ఓ గూటిలా.. నిహారికగారు మా అందరికీ ఓ చోటు ఇచ్చారు. నా డైరెక్షన్ టీం నాతోనే ఉన్నారు. ఆరు వేల మంది ఆడిషన్స్ తర్వాత 11 మందిని సెలెక్ట్ చేస్తే.. వారు కూడా నాతోనే ఉన్నారు. చిన్న బడ్జెట్‌తోనే బడ్జెట్‌తోనే తీస్తాను అని నిహారిక గారితో చెప్పాను. రమేశ్‌గారు చేసిన సపోర్టుతోనే ఈ సినిమా ఇక్కడి వరకు వచ్చింది. ఈ చిత్రంలో 11 మంది గొప్ప ఆర్టిస్టులను పరిచయం చేయబోతున్నాం. దీపక్ సరోజ్, అంకిత్ కొయ్య గార్లకు థ్యాంక్స్. అనుదీప్‌గారు ఇచ్చిన ప్రతిపాట ఓ ఆణిముత్యంలా ఉంటుంది. జెడి మాస్టర్ పాటలను అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమాచూసి అందరు తమ చిన్నతంలోకివెళ్లి ఎంజాయ్‌చేస్తారు' అని అన్నారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో విజయ్‌గారు కంపోజ్ చేసిన ఫైట్ అద్భుతంగా ఉండబోతోంది. నిహారిక గారు తీసిన వెబ్ సిరీస్ చూశాను. ఆమెకు సినిమా మీద, కంటెంట్ మీదున్న ప్యాషన్ కనిపిస్తుంటుంది. అనుదీప్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. సినిమా సక్సెస్ అవ్వాల'ని కోరుకుంటున్నాను అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్‌దేవ్ మాట్లాడుతూ.. 'కరోనా టైమ్‌లో హనుమాన్ ప్రాజెక్టు వచ్చింది. అదే టైమ్‌లో వంశీ కూడా కలిశారు. మ్యూజిక్ పరంగా నిర్మాతలు నాకు ఎంతో సహకరించార'ని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మన్యం రమేశ్ మాట్లాడుతూ.. 'వంశీ గారు మాకు ముందు ఈ కథను చెప్పినప్పుడు షాక్ అయ్యాం. పదకొండు మంది వారి వారి పాత్రల్లో వంశీని నమ్మి నటించేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. డబ్బింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయి. అందరికీ ఈ ప్రాజెక్టు నచ్చుతుందని భావిస్తున్నాను' అని అన్నారు.



# 'భలే ఉన్నాడే' సెకండ్ సింగిల్ సెట్ అవుతుందా పెయిరు రిలీజ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్‌కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్నా ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్, ఫస్ట్ సింగిల్, టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ భలే ఉన్నాడే సెకండ్ సింగిల్ సెట్ అవుతుందా పెయిరు సాంగ్ విడుదల చేశారు. సక్సెస్‌ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్‌ని మ్యూజికల్ మెలోడిగా కంపోజ్ చేశారు. కపిల్ కపిలన్ ప్లజెంట్ వోకల్స్‌తో సాంగ్‌కి మరింత ఫీల్‌గుడ్ వైబ్‌ని యాడ్ చేశారు. కృష్ణకాంత్ రాసిన లిరిక్స్ ఎట్రాక్టివ్, మీనింగ్‌ఫుల్‌గా ఉన్నాయి. ఈ చిత్రంలో రజ్‌తరుణ్, మనీసా కందూకర్, సింగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, తదితరులు నటించారు.

# బేబీ బ్లూస్ నిర్లక్ష్యం చేయవద్దు



**మన జీవితాల్లోకి పిల్లలు తెచ్చే ఆనందం ఎక్కువే. అయితే, ఈ క్రమంలో తల్లిలో ఏర్పడే శారీరక,** మానసిక మార్పులు బేబీ బ్లూస్‌కి కారణమవుతాయి. అంటే, తెలియని ఆందోళన, కుంగుబాటు, సైకోసిస్ లాంటి సమస్యలెన్నో వారిని ఉక్కిరిబిక్కిరి చేయడం, ప్రపంచవ్యాప్తంగా 10 శాతం గర్భిణులు, 13 శాతం బాలింతలు ఇటువంటి మానసిక సమస్యలు బారిన పడుతున్నట్లు తాజా లాన్సెట్ రిపోర్టు నివేదించింది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ 5 నుంచి 25 శాతం తల్లుల ఆత్మహత్యలకు కారణం ఇదేనట. సుమారు 85 శాతం మహిళల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయట. అయితే, అందులో 70 శ్తాతం మంది వాటిని గుర్తించలేక బయటకు చెప్పలేకపోతున్నారట. దీని ప్రభావం బిడ్డ ఆరోగ్యంపైన పడడంతోపాటు, తల్లీబిడ్డ మధ్య బంధం ఏర్పడ డంలోనూ సమస్యలు ఎదుం వుతున్నాయట. దీర్ఘకాలంలో ఇది పిల్లలపై శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాల పరంగానూ ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆ సమయంలో తల్లికి తగిన సహకారం అందిస్తూ మానసిక ఆరోగ్యానికి తోడ్పడాల్సిన అవసరం కుటుంబ సభ్యులపై ఉంటుంది. అందుకోసం ఇలాంటి సమస్యలేమైనా ఉంటే వాటి గురించి బహిరంగంగా చర్చించడం, అవగాహన కలినపంచడం, మొదట్లోనే గుర్తించి చికిత్స చేయించడం లాంటివి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉంటారు.

## చెటి చిట్కా

★ ధనియాలకు పురుగుపట్టకుండా ఉండాలంటే కళాయిలో వేసి వేడి చేయండి. ఒక డబ్బాలో నిల్వచేసిన చాలా కాలం వరకు నిల్వవుంటాయి. ★ నూనె వేయకుండా గుడ్లు ఫ్రై చేయాలంటే బాణలిలో ముందు అరచెమ్చా ఉప్పువేయండి. చక్కగా ఫ్రై అవటమే కాక బాణలికి అంటుకోదు.

# చందమామ కథలు చిన్నారుల కోసం..



**ఆంగ్లమాధ్యమంలో చదువులు.. స్క్రీన్‌లతో కుస్తీలు .. ఇక ఈ తరాలకు తెలుగు పరిచయం అయ్యేదెలా? పుస్తకాలతో దోస్తీ కుదిరేదెలా? ఇదే ఆలోచించారు విశాలి కొప్పర్తి. స్నేహితురాలు శిల్పతో కలిసి 'నమస్తే గ్యాంగ్ ప్రారంభించి, ఈ రెండూ సాధ్యమయ్యేలా చేస్తున్నారు.**

**అదెలాగో తెలుసుకుందాం..**

మా స్వస్థలం ఏలూరు దగ్గర కామవరపుకోట. నాన్న రాంబాబు బ్యాంకు ఉద్యోగి. ఆయన ఉద్యోగరీత్యా దేశమంతా తిరిగా. నాన్నకి తెలుగు సాహిత్యంపై ఆసక్తి ఎక్కువ. ఇతర రాష్ట్రాల్లో పెరుగుతూ నేను తెలుగుకి ఎక్కడ దూరమవుతానో అని ఆయన భయం. అందుకే చందమామ, బాలమిత్ర వంటి పుస్తకాలు చదివించేవారు. కాలేజీకి వచ్చాకే ఇంగ్లీష్ సాహిత్యం అలవాటైందంటే ఆయన తెలుగుతో ఎలా సావాసం చేయించారో అర్థం చేసుకోవచ్చు. 'లా' పూర్తిచేశా. మావారూ లాయరే. హైదరాబాద్ హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నారు. మాకిద్దరు పిల్లలు. వాళ్లకీ తెలుగు అలవాటు చేయాలనుకున్నా. పెద్దవాడికి కథలు చదివి వినిపించేదాన్ని. వాడికి అర్థమయ్యే బాలల సాహిత్యం కోసం చాలా కష్టపడ్డా. ఇంగ్లీష్‌లో దొరికినన్ని తెలుగులో దొరికేవి కాదు. పబ్లిషింగ్ హౌజ్‌లకు వెళ్లిన రోజులూ బోలెడు. ఇంత శ్రమపడితే వాడికి కొన్ని నచ్చేవి. కాదు. ఎలాగైతేనేం ఐదేళ్లు వచ్చేసరికి చిన్నగా చదవడం మొదలుపెట్టాడు. ఇప్పుడు వాడికి తొమ్మిదేళ్లు. ఇక మా చిన్నవాడికి పుస్తకాలే నచ్చేవి కాదు. ఇల్లు, ఆఫీసు బాధ్యతల్లో పడి నేనూ పెద్దగా పట్టించుకోలేదు అనిపించిది. వాడికీ అలవాటు చేద్దామని ఒళ్లో కూర్చోబెట్టుకొని చదివేదాన్ని. నెమ్మదిగా పట్టించుకోలేదు అనిపించింది. నెమ్మదిగా వాడూ అలవాటుపడ్డాడు. అంటే.. మనం చేయట్లేదు కానీ.. చేస్తే పిల్లల చేత పుస్తకం పట్టించడం అంత కష్టమేమీ కాదని అర్థమైంది. ఇప్పుడు ఏదో ఒకటి చదవందే నిద్రపోడు. ఇక్కడా మరో సమస్య. దుస్తులు, బొమ్మలు ఇచ్చినట్టే.. చిన్నవాడికి పెద్దవాడు వాడిన పుస్తకాలూ ఇచ్చా. అవేమో చిన్నోడికి నచ్చలేదు. వాడికి సీరియస్‌గా ఉండే నీతికథలు నచ్చవు. హాస్యంతో ఉన్నవి కావాలి. వాటిని వెతకడం ఇంకా కష్టమైంది. నా పరిస్థితే స్నేహితులు శిల్పది కూడా. తనకి ఇద్దమ్మాయిలు. ఈ విషయంగా ఏదైనా చేద్దామనుకుని రిసెర్చ్ చేశాం. తమిళం, కన్నడంలో దొరికినట్టు తెలుగులో పుస్తకాలు లేవు. ఇలాగైతే మన సంస్కృతీ సంప్రదాయాలు పిల్లలకి అర్థమయ్యేదెలా? అందుకే వాటిని మేం అందివ్వాలనుకుని 2020లో నమస్తే గ్యాంగ్ ప్రారంభించాం. రూ.4.5 లక్షలు పెట్టుబడి పెట్టాం. కొన్ని ఇతర పబ్లిషింగ్ హౌజ్‌లవి రీప్రింట్ చేయిస్తే, మరికొన్ని మేమే సొంతంగా ప్రింట్ చేస్తున్నాం. ఏడాది వయసు నుంచి పెద్దపిల్లల వరకు సాయపడేలా తీసు కొస్తున్నాం. చిన్నవాళ్లకి త్వరగా చినగని, తక్కువ లైన్లతో ఉండే బోర్డు బుక్స్ తీసుకొచ్చాం. ఘటోత్కచుడు- శశిరేఖ, ఏడు చేపల కథ.. ఇలా సొంతంగా రాసినవి కొన్ని, ట్రాన్స్‌లేట్ చేయిస్తున్నవి మరికొన్ని వర్ణమాలనీ ఇప్పటితరాలకు తగ్గట్టుగా తీరినచదిద్దాం. వాటికి బొమ్మలు దగ్గరుండి వేయించుకున్నాం. ఇది తెలుగు పండితుల దగ్గర పాస్ అవ్వదేమో కానీ ..చిన్నారులకు కచ్చితంగా నచ్చుతుంది. ప్రతి పుస్తకాన్నీ కొందరు పిల్లలతో చదివిస్తా. వాళ్లకు నచ్చుతుందా అన్నది గమనించుకున్నాకే మార్కెట్‌లోకి తీసుకొస్తాం. ఒకప్పుడు అమ్మమ్మ. నానమ్మలు తమదైన శైలిలో కథలు చెబుతూ ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్లే వారు. ఇప్పుడంత ఓపిక ఎవరికీ ఉండట్లేదు. అలాంటి వారికి సాయపడేలా తేలికపదాల్లో.. చదివేవాళ్లు కూడా అర్థం చెప్పడానికి తడుముకోకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. శిల్ప షిప్పింగ్, ఆర్డర్లు చూసుకుంటే.. నేను ఇన్‌స్టా హ్యాండిల్, మార్కెటింగ్ చూసుకుంటా.
మా తొమ్మిదేళ్ల కష్టాన్ని ఇందులో పెట్టాం. షాపు వరకూ వెళ్లి చదివి, పిల్లాడికి అర్థమవుతుందా అని సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా ఏ వయసువారికి ఏవి తగినవో వెబ్‌సైట్‌లో మేమే సూచిస్తాం. 3 వేలమంది తెలుగు కస్టమర్లకు చేరువయ్యాం. తమిళ, కన్నడ పుస్తకాలనీ అందిస్తున్నాం. బోర్ అంటూ పిల్లలు స్క్రీన్‌లకు అతుక్కుపోవద్దు. తెలుగు భాషకీ, సంస్కృతికీ దూరమవొద్దు. మా తాపత్రయమిదే.





# ఆడవాళ్లనే పీడిస్తున్నాయి ఇవి



ఎప్పుడైనా ఒకసారి కాలు, చేయి నొప్పి వస్తేనే మగవాళ్లు అల్లాడిపోతుంటారు. కానీ, వెన్నునొప్పి, ఆస్టియో ఆర్థరైటిస్, తలనొప్పి, మైగ్రెయిన్.. లాంటి దీర్ఘకాలిక నొప్పులు ఆడవాళ్లను అతలాకుతలం చేస్తున్నాయట. మగవారితో పోలిస్తే వీటిబారిన పడుతోన్న ఆడవాళ్లే ఎక్కువట. సుదీర్ఘకాలం కొనసాగే ఈ సమస్యలతో నాణ్యమైన జీవనం గడపలేక పోతున్నారట. ప్రపంచవ్యాప్తంగా లక్షలమంది మహిళలు ఈ నొప్పులను పంటి బిగువన భరిస్తున్నారనీ, సరైన వైద్యం అందేవారు చాలా తలకునకవనీలానెనసట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ లక్షణాలనునిర్లక్ష్యం చేస్తే భవి ష్యత్తులో కుంగుబాటు, నిద్రలేమి, హృద్రోగాలు వంటి అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వెంటనే చికిత్స చేయించుకోవాలని నిపుణులు

# బలాన్నిచ్చే బూడిద గుమ్మడి

బూడిద గుమ్మడి కాయ.. కొందరు దీన్ని గుమ్మానికి కడతారు. ఇంకొందరు దీనితో వడియాలు పెడతారు.



అంతకుమించి దీని గురించి మనకు పెద్దగా తెలియదు. నిజానికి ఇందులో ఎన్నో పోషకాలు, మరెన్నో ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. బూడిద గుమ్మడిలో పీచు, జింక్, క్యాల్షియం, ఐరన్, విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, సి-విట మిన్, ప్రొటీన్లు విస్తారంగా ఉన్నాయి. ఇది మేలుచేసే బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. ఎసిడిటీని తగ్గిస్తుంది. అల్సర్లకు ఔషధంలా పని చేస్తుంది. శ్వాస ఇబ్బందు లను తొలగిస్తుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థను మెరుగు పరుస్తుంది. మలబద్ధక సమస్య తలెత్తదు. బరువు పెరగకుండా కాపాడుతుంది. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. టాక్సిన్లను నిరోధిస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. రక్తపోటును క్రమబద్ధం చేస్తుంది. ఇందులో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పి, వాపులను తగ్గిస్తాయి. ఇది జలుబు, జ్వరం, దగ్గు వంటి సాధారణ సమస్యలు మొదలు డిప్రెషన్, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. బూడిదగుమ్మడి రసంలో చెంచా నెయ్యి కలిపి తాగితే స్వర ఇబ్బందులు తొలగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. బూడిదగుమ్మడి రసంలో చెంచా నెయ్యి కలిపి తాగితే స్వర ఇబ్బందులు తొలగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. వీటి గింజల పొడిని నూనెలో మరిగించి తలకురాసుకుంటే. బట్టతల, చుండ్రు, తలనొప్పి లాంటి సమస్యలు తగ్గుతాయి. ఇన్ని పోష కాలు, ఆరోగ్య లక్షనాలు ఉన్నాయని తెలిశాక బూడిదగుమ్మడిని నిర్లక్ష్యం చేయగలమా?

# పిల్లలు బడికి బొమ్మలతో..





అక్కతో బడికెళతానంటూ మారాం చేసే బుజ్జాయిలు ప్రతి ఇంట్లో ఉంటారు. వీపుపై బ్యాగు తగిలించుకుంటే చాలు. బడికెళ్లినంతగా సంబరపడిపోతారు. ఇక ప్లేస్కూల్‌కెళ్లే సమయం ఆసన్నమైనప్పుడు మాత్రం తమకిష్టమైన బొమ్మలనూ తీసుకెళతానేని పేచీ పెడతారు. అదిగో అటువంటి చిన్నారుల కోసంమే ఈ 'బ్యాక్ ప్యాక్'లు.

### బొమ్మలనూ ఉంచొచ్చు...

కుక్కపిల్ల, సింహం, డైనోసార్ బొమ్మలకు నచ్చిన పేరు పెట్టుకుని పిల్లలు వాటితో ఆడుకుంటుంటారు. తీరా ప్లే స్కూల్‌కు బయలుదేరేటప్పుడు ఆ బొమ్మను వదల్లేరు. తమతోపాటు బడికి తీసుకెళ్లాలని మొండికేస్తారు. అలాంటివారి కోసమే ఈ యూనిమల విండో బ్యాక్ ప్యాక్. దీనికి ఓ వైపు స్ట్రాప్స్, రెండోవైపు మూడు నాలుగు బొమ్మలుంచేలా చిన్నన గదుల్లాంటి రంధ్రాలుంటాయి. నచ్చిన బొమ్మలను వీటిలో ఉంచితే చాలు. అవి కూడా తమతోనే ఉన్నాయనే భావన పిల్లల్లో ఉంటుంది. అలాగే ఆకాశం, నక్షత్రాలు, రాకెట్, అంతరిక్షం, వ్యోమగామిలాంటి డిజైన్లతో బ్యాక్‌ప్యాక్‌లొస్తున్నాయి. పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడమే కాదు. ఇవి సృజనాత్మకతనూ పెంచుతాయి.






### నచ్చినవన్నీ సర్దేయొచ్చు...

ఈ బ్యాక్ ప్యాక్‌కు చిన్నారులకు నచ్చే కుందేలు, కుక్కపిల్ల వంటి బొమ్మలను స్ట్రాప్‌తో అటాచ్ చేసే సౌకర్యం ఉంటుంది. దీంతోపాటు నీలి ఆకాశం, నక్షత్రాలు, ఇల్లు, తోట అంటూ పలురకాల ఊలు బొమ్మలూ బ్యాగుకు అతికించి ఉంటాయి. అలాగే డెనిమ్, శాటిన్ క్లాత్స్‌తో తయారవుతున్న కొన్ని బ్యాగులకు ఓవైపు బొమ్మను ఫిక్స్ చేయొచ్చు. దీనికోసం బెల్ట్‌లా స్ట్రాప్స్‌తో లేదా అరలాంటిది అటాచ్డ్‌గా ఉంటుంది. ఇందులో నచ్చిన బొమ్మను స్టఫ్ చేస్తే కదలకుండా కూర్చుంటుంది. ఉత్సాహంగా పరుగులు పెట్టి చటుక్కున కనిపించని పిల్లలను కనుసన్నల్లో ఉండేలా చేసే బ్యాగులు ఇప్పుడొస్తున్నాయి. చిన్నారి తగిలించుకున్న ఈ బ్యాగుకు వెనకవైపు అటాచ్డ్‌గా ఓ బెల్ట్ లేదా వైర్ ఉంటుంది. దీని రెండోకొనను పెద్దవాళ్లు తమ చేతికి తొడుక్కుంటే సరిపోతుంది.







# బక్రీద్ ప్రాముఖ్యత

ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈదుల్.. అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని అంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరుతారు. అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్‌లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి సమాజ్ చేస్తారు. దీనినే ఖిబ్లా అని అంటారు. హజీ తీర్థయాత్రకు వెళ్లినవారు మక్కా నుండి మదీనా (మహమ్మద్ ప్రవక్త గోరి ఉన్న నగరం)ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమౌతాడు. ఆ సంప్రదాయాన్ని సర్మిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. బక్రీద్ అంటే ఒకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువని, ఈద్ అంటే పండుగని అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని (దానం) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బాని అని కూడా అంటారు.



# తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి

తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి లేదంటే కురులు రాలిపోతాయంటారు కొందరు. లేదు లేదు తువ్వాలుతో తుడిస్తే జుట్టు గడ్డిలా కనిపిస్తుంది. పైగా ఆరడానికి చాలా సమయం తపుకుంటుంది కాబట్టి డ్రయ్యరే మేలంటారు మరికొందరు. ఇంతకీ రెండిట్లో ఏది ఎంచుకవోడం మేలు? ఈ వాదన నాణేనికి మరోవైపు లాంటిదే.సరిగా వాడటం తెలియకపోతే రెండింటితోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. ఒక్కదానిపైనే ఆధార పడొద్దు. రెండింటి ప్రయోజనాలు అందుకోవడం మేలంటారు నిపుణులు తువ్వాలుతో తుడుచుకోవడం మంచిదే! అయితే అది గరుకుగా ఉండే మూడుతోపాటు కురుల కుదుళ్లపైనా చెడు ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఉపయోగించేది మెత్తని కాటన్ టవలేనా అన్నది చూసుకోవాలి. ఇదైతే త్వరగా నీటిని పీల్చుకుంటుంది. అయితే దీంతోనైనా గట్టిగా రుద్దడం, దులుపుతున్నట్లుగా చేయడం లాంటివి వద్దు. . నీరు కారడం పూర్తిగా ఆగిపోయాక డ్రయ్యర్‌తో ఆరబెడితే సరి. జుట్టు కుచ్చులుగా కనిపిస్తుంది. అయితే డ్రయ్యర్‌ని మాడుకి మరీ దగ్గరగా ఉంచొద్దు. హీట్ కాకుండా కూల్ మోడ్‌లో పెట్టి వాడితే ఇంకా మంచిది. ఆర బెట్టడం సులువు అవు తుందనో, అల కనిపిస్తుందనో కొందరు దువ్వెనతో దువ్వుతూ డ్రయ్యర్‌తో అరబెడుతుంటారు. ఇదీ ప్రమాదమే. తడిగా ఉన్న కురులు త్వరగా ఊడే ప్రమాదం ఉంది. చాలావరకూ ఆరాక మాత్రమే దువ్వెన తలలో పెట్టాలి. జలుబు వస్తుందనీకొందరు డ్రయ్యర్లవైపు మొగ్గు చూపుతారు. ఇప్పుడు వర్షకాలం జాగ్రత్త. సహజ పద్ధతికే ఓటేయడం మేలు.



# బార్లీతో మెరిసిపోదాం ..!



శరీరం చక్కగా ప్రకాశవంతంగా మెరుస్తూ ఉండాలని అందరికీ ఉంటుంది.కానీ మచ్చలు మొటిమలు జిడ్డు చర్మం.. ఇలా ఎన్నో సమస్యలు ఇలాంటి వాటన్నింటికీ చెక్ పెడుతుంది ఈ బార్లీ ఫేషియల్ !

**కావాల్సినవి :** బార్లీ గింజలు పొడి - రెండు చెంచాలు, గోరువెచ్చటి నీళ్లు- సరిపడా

**తయారీవిధానం :** ముందుగా ఒక పాత్రలో బార్లీ గింజలు పొడిని తీసుకుని అందులో కొద్దికొద్దిగా గోరువెచ్చటి నీళ్లు పోసుకుంటూ ముద్దలా కలుపు కోవాలి.

**ఫేషియల్ ఇలా ..** ఇలా తయారు చేసు కున్న మిశ్రమాన్ని చర్మంపై నల్ల మచ్చలు ఉన్న చోట పూసి ఓ పదిహేను నిమిషాల పాటు ఆర నివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడిగేసుకుని మెత్తని గుడ్డతో తుడుచుకుంటే సరిపోతుంది. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే చర్మంపై ఉండే మచ్చలు, మృత కణాలు తొలగిపోయి చర్మం నాజూగ్గా, ప్రకాశవంతంగా తయారు వుతుంది.



ఆట



## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళా టీమ్ బోణీ

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళా టేబుల్ టెన్నిస్ జట్టు కాంస్యం గెలుచుకుని పతకాల పట్టికలో బోణీ కొట్టింది. రష్యాలోని కజన్ నగరం వేదికగా జరుగుతున్న బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళల జట్టు కాంస్యం గెలుచుకుంది. టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత్ 1-3తో చైనాతో ఓడింది. తొలి మ్యాచ్‌లో యుషిని గెలిచినా ఆ తర్వాత బౌస్య, మౌమితా చేతులెత్తేయడంతో భారత్ కాంస్యానికే పరిమితమవ్వాల్సి వచ్చింది. కాంస్యం సాధించిన భారత్ జట్టుకు కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయ అభినందనలు తెలిపారు. కాగా ఇవే క్రీడల్లో భారత్ పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు ఐదో స్థానంలో నిలిచింది.

# టి 20 గ్రూప్ దశలో ఆసిస్ విక్టరీ




### అద్భుతంగా పోరాడి ఓడిన స్కాట్‌లాండ్

### సూపర్ 8కు కోల్పోయిన అర్హత

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9లో భాగంగా గ్రూప్ స్టేజీలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఈ ఓటమితో స్కాట్లాండ్ సూపర్ 8కు అర్హత కోల్పోయి ఇంటిబాట పటింది. దీంతో టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా వరుసగా నాలుగో విజయం నమోదు చేసింది. సెయింట్ లూసియాలోని బ్యూజ్జోర్ స్టేడియంలో ఆదివారం స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులతో ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఆసిస్ నెగ్గినపట్టికీ స్కాట్లాండ్ అద్భుతంగా పోరాడి ఓడింది. ఆస్ట్రేలియా జట్టులోని ట్రావిస్ హెడ్ 49 బంతుల్లో 68 పరుగులు, 5 ఫోర్లు, 4 సిక్సులు, మార్కస్ స్టాయినిస్ 29 బంతుల్లో 59 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సలతో అదరగొట్టారు. చివర్లో టిమ్ డేవిడ్ 14 బంతుల్లో 24 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్ వాట్, షరీఫ్ చెరో 2 వికెట్లు, బ్రాడ్ వీల్ 1 వికెట్ పడగొట్టారు.

అయితే భారీ లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా రెండో ఓవర్లోనే ప్రమాదకర డేవిడ్ వర్నర్ (1) కోల్పోవాల్సి వచ్చింది. ఆరో ఓవర్లలో మిచెల్ మార్ష్ 9 బంతుల్లో 8 పరుగులకే ఔట్‌య్యాడు. కాసేపటికే 11 పరుగులు చేసిన మ్యాక్స్‌వెల్ కూడా పెవిలియన్ బాట పట్టాడు. దీంతో ఆస్ట్రేలియా 60 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిలో ట్రావిస్ హెడ్, స్టాయినిస్ స్కాట్లాండ్‌ను రఫ్ఫాడించారు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ఆసిస్‌ను లక్ష్యానికి చేరువ చేశారు. చివర్లో వీరిద్దరూ ఔటయినా, టిమ్ డేవిడ్ మిగిలిని పనిని పూర్తి చేశాడు. ఫలితంగా 19.4 ఓవర్లలో, 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసి 6 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు సాధించింది. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. తొలి ఓవర్ ఆఖరి బంతికి ఓపెనర్ మిచెల్ జోన్స్‌న3 బంతుల్లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక వన్ డౌన్‌లో వచ్చిన బ్రెండన్ మెక్ మెల్లన్ 34 బంతుల్లో 60 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లతో అర్ధ సెంచరీ చేయగా, మరో ఓపెనర్ జార్జ్ మున్సీ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో కలసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం చేశారు. ఈ క్రమంలోనే మెక్‌మెల్లన్ కేవలం 26 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. మిడిలార్డర్‌లో బెరింగ్‌టన్ 31 బంతుల్లో 42 పరుగులు చేసి రాణించాడు. ఓ క్రమంలో స్కాట్లాండ్ 200 పరుగులు చేసేలా ఒక ఊపు ఊపింది. అయితే చివర్లో ఆస్ట్రేలియా బౌలర్లు కాస్త పట్టు బిడించడం వల్ల స్కాట్లాండ్ 180 పరుగుల వద్దే ఆగిపోయింది. ఆసిస్ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ 2 వికెట్లు, ఏగర్, నథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా తలో వికెట్‌ను దక్కించుకున్నారు. ఈ ఓటమితో స్కాట్లాండ్ సూపర్-8కు చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే స్కాట్లాండ్ ఓటమితో గ్రూప బీ నుండి ఆస్ట్రేలియ్బా తో పాటు, తాజాగా ఇంగ్లాండ్ సూపర్-8కు అర్హత సాధించింది. పట్టికలో ఇంగ్లాండ్, స్కాట్లాండ్ రెండు జట్లు 5 పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ మెరుగైన రన్‌రేట్ కారణ:గా ఇంగ్లాండ్ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఫలితంగా స్కాట్లాండ్‌కు నిరాశే ఎదురైంది.

## టి 20లో 7 జట్లకు సూపర్-8 బెర్త్‌లు ఫిక్స్




### లాస్ట్ స్టేజ్‌కు చేరిన వరల్డ్ కప్ గ్రూప్ పోరు

### మిగిలిన ఒక స్థానానికి బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ పోటీ

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్, 9వ షెడ్యూల్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ టోర్నీలో 20 దేశాలకు చెందిన 20 జట్లు తలపడగా 7 జట్లు ఇప్పటికే అధికారికంగా సూపర్-8కు చేరుకున్నాయి. మరో 11 జట్లు అధికారికంగా గ్రూప్ దశ నుండి ఎలిమినేట్ అయ్యాయి. ఇంకో ఒక స్థానం కోసం బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ మధ్య పోటీ తేలాల్సి ఉంది. కానీ సూపర్-8కు చేరుకునందుకు ఇందులో బంగ్లాదేశ్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో ఉండగా, నెదర్లాండ్స్ 2 పాయింట్లతో మూడు స్థానంలో కొనసాగుతోంది. టోర్నీలో నెదర్లాండ్స్ ముందడుగు వేయాలంటే తమ ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంకపై భారీ తేడాతో విజయం సాధించి, బంగ్లాదేశ్ తమ చివరి మ్యాచ్ నేపాల్‌తో చిత్తుగా ఓడాల్సి ఉంటుంది. అది అసాధ్యం కాబట్టి బంగ్లాదేశ్ సూపర్-8కు వెళ్లడం దాదాపు ఖాయమైనట్లే. ఇక గ్రూపుల వారీగా సూపర్-8కు చేరుకున్న జట్లలో గ్రూప్ ఎ నుండి భారత్, అమెరికా, గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, గ్రూప్ సిలో ఆఫ్గనిస్థాన్, వెస్టిండీస్, గ్రూప్ డిలో దక్షిణాఫ్రికాతో పాటు, మరొకటి బంగ్లాదేశ్ లేక నెదర్లాండ్‌లో ఏదో ఒక జట్టు తేలాల్సి ఉంది.

## యూరో కప్‌లో జర్మనీ శుభారంభం



**ఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక యూరో కప్‌లో జన్మనీ శుభారంభం చేసింది. ఈ మెగా టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో జర్మనీ 5-1తో స్కాట్లాండ్‌పై భారీ విజయం సాధించింది. మునిచ్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఆట మొదలైన 4వ నిముషంలోనే జర్మనీ ఆటగాడు ఫ్లోరియన్ రిట్జ్ గోల్ కొట్టగా, 19వ నిముషంలో కెప్టెన్ ఇకాయ్ గుండోగన్ రెండో గోల్ చేశాడు. కై హావెర్ట్జ 15వ నిముషంలో, నికోలస్ ఫుల్‌క్రగ్ 68వ నిముషంలో తలా ఓ గోల్ చేసి జర్మనీకి తిరుగులేని ఆధిక్యాన్ని ఇచ్చారు. ఇక స్కాట్లాండ్ తరపున 87వ నిముషంలో అంటోనియో రుడిగర్ గోల్ చేసి జర్మనీ ఆధిక్యాన్ని కాస్త తగ్గించినా 93వ నిముషంలో ఎమ్ కెన్ మరో గోల్‌తో జర్మనీ భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇదే గ్రూప్‌లో స్విడ్జర్లాండ్ 3-1తో హంగేరిని చిత్తు చేసింది. గ్రూప్ బిలో స్పెయిన్ 3-0తో క్రొయేషియాను ఓడించింది.

## జర్మనీ సాకర్ పండుగలో స్విట్జర్లాండ్ శుభారంభం



**ఢిల్లీ:** ఫుట్‌బాల్‌అభిమానులు ఆసక్తిగాఎదురు చూసిన అతి పెద్ద టోర్నీ యూరో ఛాంపియన్-2024 అట్టహాసంగా ప్రారంభమైంది. జర్మనీలో సందడి వాతావరణం నడుమ సాకర్ పండుగ షురూ అయింది. ఈ సారి ఈ సాకర్ పండుగలో 24 జట్లు టైటిల్ వేటకు సిద్ధమయ్యాయి. ఒక్కో దాంట్లో నాలుగు చొప్పున్న ఈ జట్లను మొత్తం ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్ కింద ఆరు గ్రూప్‌లుగా విభజించారు. కాగా టోర్నీ ప్రారంభ పోరులో ఆతిధ్య జర్మనీ జయభేరీ మోగించింది. స్కాంట్లాండ్‌పై 5-1తో అద్భుత విజయం సాధించి మూడు పాయింట్లు పట్టికలో తన ఖాతాలో వేసుకుంది. అంనతరం జరిగిన పోరుల స్విడ్జర్లాండ్ బోణీ కొట్టింది. హంగేరీ జట్టుపై 3-1తో స్విస్ జట్టు సూపర్ విక్టరీ సాధించింది. ఇక గ్రూప్ బి నుండి స్పెయిన్, క్రొయేషియా జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి.

# వన్డేలో భారత్ మహిళా జట్టు భారీ విక్టరీ

### 143 పరుగుల తేడాతో ఘన విజయం

### 265 పరుగులు చేసిన భారత్ టీమ్

### 37.4 ఓవర్లలో 122 పరుగులకే సఫారీల ఆలౌట్

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒన్డే మహిళా క్రికెట్‌లో భారత్ భారీ విక్టరీ సాధించింది. 8 వికెట్ల నష్టానికి 143 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆదివారం టాస్ గెలి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 265 పరుగుల భారీ స్కోర్ చేసింది. అయితే తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు 37.4 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయ్యారు. టీమిండియా బ్యాటర్లలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అద్భుతమైన సెంచరీతో చెలరేగింది. సఫారీ పేసర్ల ధాటికి టాపార్డర్ కుప్పకూలగా, కష్టమైన పరిస్థితుల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడింది. దక్షిణాఫ్రికా బైలింగ్ దళాన్ని ధీటుగా ఎదుర్కొన్న మంధాన శతకొట్టింది. విధ్వంసక ఇన్నింగ్స్‌తో మెరుపు సెంచరీ బాదింది. 55 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను మంధాన తన వీరోచిత సెంచరీతో ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో 127 బంతులు ఎదుర్కొన్న మంధాన 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 117 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో మంధానతో పాటు, దీప్తి శర్మ 48 బంతుల్లో 37 పరుగులు, 3 ఫోర్లల, పూజా వస్త్రాకర్ 42 బంతుల్లో 31 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా రాణించారు. ఇక షఫాలీ వర్మ 7 పరుగులు, దయలాన్ హేమలత 12 పరుగులు, జెమిమాహ్ రోడ్రిగస్ 17 పరుగులు, రాధా యాదవ్ 6 పరుగులు, ఆశా శోభన 8 పరుగులు, రిచా ఘోష్ 3 పరుగులతో ఆశించిన స్కోర్ చేయలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఖాకా 3 వికెట్లు పడగొట్టగా, క్లాస్ 2 వికెట్లు, డెకరసన్, మల్బా, షాంగసే తలా ఒక వికెట్ సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో మంధాన ఓ అరుదైన రికార్డును తన పేరిట లిచంచుకుంది. అంతర్జాతీయ వన్డేల్లో భారత్ మహిళా జట్టు తరపున అత్యధికంగా 6 సెంచరీలు చేసిన రెండో బ్యాటర్‌గా




రికార్డులకెక్కింది. ఇప్పటి వరకూ 5 సెంచరీలతో భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పేరిట ఈ రికార్డు ఉండగా, తాజాగా మంధాన ఈ రికార్డును రబేక్ చేసింది. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో 7 సెంచరీలతో భారత్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఉంది. అంతేకాకుండా మంధాన వన్డేల్లో 6 సెంచరీలతో 7 వేల పరుగుల క్లబ్‌లో చేరింది. మిథాలీ రాజ్ 10,868 పరుగులతో టాప్‌లో కొనసాగుతోంది. కాగా తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా పేలవ ప్రదర్శన చేసింది. ఈ జట్టులో సునే లూయిస్ 33 పరుగులు, మర్జిన్నే కాప్ 24 పరుగులు, సైనాలో జఫ్టా 27 పరుగులు, తాజ్‌మిన్ బ్రిట్స్ 18 పరుగులతో రాణించినా భారత్ లక్ష్యాన్ని అధిక మించ లేకపోయారు.

# వివోలో వాటా కొనుగోలుకు టాటా చర్చలు!

**ముంబై, జూన్ 16:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ వివోలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయాలని టాటా గ్రూప్ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీని కోసం టాటా గ్రూప్ వివోతో చర్చలు ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. భారత ప్రభుత్వం చైనా కంపెనీలను స్థానిక కంపెనీలతో భాగస్వామ్యం చేయమని కోరుతున్న విషయం విదితమే. దీంతో తయారీ, పంపిణీతో సహా దాని కార్యకలాపాల కోసం వివో స్థానిక భాగస్వామి కోసం వెతుకుతోంది. ఇందులో భాగంగా టాటా గ్రూప్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. టాటా గ్రూప్, తయారీ కోసం భారతీయ భాగస్వాముల కోసం చూస్తున్నాయి. చైనీస్ మొబైల్ హ్యాండ్‌సెట్ కంపెనీతో జాయింట్ వెంచర్‌లో భారతీయ కంపెనీకి 51శాతం వాటా ఉండాలని భారత ప్రభుత్వం కోరుకుంటోంది. అలాగే జాయింట్ వెంచర్‌లో స్థానిక నాయకత్వంతో పాటు స్థానిక పంపిణీ కూడా ఉండాలి. ఇది చైనా హ్యాండ్‌సెట్ బ్రాండ్‌ల ఆధిపత్యంలో ఉన్న దేశ మొబైల్ ఫోన్ పరిశ్రమలో దేశీయ కంపెనీలతో పాటు భారతీయ ఎగ్జిక్యూటివ్‌ల ప్రభావాన్ని పెంచుతుంది. పన్నులను ఆదా చేసేందుకు వివో తన ఆదాయంలో ఎక్కువ




వివో మధ్య చర్చలు అధునాతన దశకు చేరుకున్నాయని, వాల్యుయేషన్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని మనీకంట్రోల్ వర్గాలు తెలిపాయి. వివో వాటాను కొనుగోలు చేయడానికి టాటా ఆఫర్ చేస్తున్న దానికంటే ఎక్కువ విలువను డిమాండ్ చేస్తోంది. ఈ డీల్‌పై టాటా గ్రూప్ ఆసక్తి చూపుతున్నప్పటికీ, ఇంకా ఫలితం రాలేదని మనీకంట్రోల్ వర్గాలు తెలిపాయి. టాటా సన్స్, వివో రెండూ ఈ అంశంపై మాట్లడానికి నిరాకరించాయి. భారత ప్రభుత్వం నుంచి చాలా పరిశీలన తర్వాత చైనీస్ మొబైల్ కంపెనీలు వివో, ఒప్పో రెండూ తమ స్థానిక భాగాన్ని చైనా మాతృ సంస్థకు చెల్లించినందుకు ఏజెన్సీల విచారణ ఎదుర్కొంటోంది. కంపెనీపై వచ్చిన మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా దర్యాప్తు చేస్తోంది. అయితే ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారీ విస్తరణకు టాటా గ్రూప్ సిద్ధమవుతోంది. గత సంవత్సరం టాటా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారీ విస్తరణకు టాటా గ్రూప్ సిద్ధమవుతోంది. గత సంవత్సరం టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలో ఐఫోన్‌ను తయారు చేసిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించింది. ఇది తైవాన్ విస్ట్రాన్ కార్యకలాపాలను 125మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు కంపెనీ తన చెన్నైకి చెందిన ఐఫోన్ తయారీ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడానికి ఆపిల్ ఇతర కాంట్రాక్ట్ తయారీ కంపెనీ పెగాట్రాన్‌తో చర్చలు జరుపుతోంది.

# సెబి నామినీ ఎడిషన్ రూల్స్ మార్పు

**ముంబై, జూన్ 16:** దేశంలోని ఆర్థిక మార్కెట్లను నియంత్రణ సంస్థ సెబి రెగ్యులేట్ చేస్తూ ఉంటుంది. సమయానికి అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకుంటూ, పెట్టుబడిదారులకు మేలు జరిగేలా వ్యవహరిస్తుంది. పలు మోసాలకు చెక్ పెట్టే కీలక పద్ధతులను పరిచయం చేస్తుంటుంది. కాగా ఇటీవల తీసుకున్న ఓ డెసిషన్‌పై ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. నామినీలు లేని డీమ్యాట్ సహా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలను స్తంభింపచేయనున్నట్లు గతంలో సెబి ప్రకటించింది. దీంతో ప్రతి ఒక్కరూ నామినీ యాడ్ చేసే పనిలో పడి దాదాపు పూర్తిచేశారు. అయితే తాజాగా ఈ విషయంపై కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఆయా అకౌంట్స్ ఫ్రీజింగ్ చేయాలనే నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. కార్పొరేట్ ప్రయోజనాలు, ఫిజికల్ ఫోలియో చెల్లింపుల ఫ్రీజ్ నిలిపివేతను తక్షణమే అమలులోకి తీసుకురావాలని సెబి నిర్ణయించింది. మార్కెట్ పార్టిసిపెంట్ల నుంచి వచ్చిన పలు అభ్యర్థులను పరిశీలించిన అనంతరం ఇలా చేయాల్సి వచ్చినట్లు చెప్పింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులకు ఈ సౌలభ్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. భౌతికంగా సెక్యూరిటీలను కలిగి ఉన్న వారు కూడా డీమ్యాట్ హోల్డర్స్ మాదిరిగానే అన్ని సదుపాయాలు పొందేందుకు అర్హులేనని నియంత్రణ సంస్థ తెలిపింది. నామినేషన్ ఎంపికను సమర్పించనప్పటికీ డివిడెండ్‌లు, వడ్డీలు, పేమెంట్స్ సహా ఆర్‌టిఎకు ఫిర్యాదులు దాఖలు చేసేందుకు ఎటువంటి ఇబ్బందీ ఉండబోదని తేల్చి చెప్పింది. జూన్ 30లోపు నామినీ యాడ్ చేయకపోతే ఈ సౌకర్యాలను నిలిపివేయనున్నట్లు గతంలో సెబి ప్రకటించగా, ఇప్పుడు అదేమీ లేదంటూ క్లారిటీ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారుల విషయంలో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, డిపాజిటరీలకు కీలక సూచనలు చేసింది. వారు తమ మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు లాగిన్ చేస్తున్నప్పుడు వెబ్, మొబైల్ అప్లికేషన్‌లలో పాప్-అప్ నోటిఫికేషన్ ద్వారా నామినేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రోత్సహించాలని ఆదేశించింది.



# షార్ట్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్..

**ముంబై, జూన్ 16:** ఎన్నికల ఫలితాల కోసం దేశ ప్రజలతో పాటు ఇన్వెస్టర్లు అత్యాశక్తితో ఎదురుచూశారు. పెట్టుబడి పెట్టడానికి అనువైన పరిస్థితులు ఉంటాయని నమ్మకం కలిగిన తర్వాత ఇక ఇన్వెస్ట్ చేయడానికి రంగంలోకి దిగుతున్నారు. ప్రభుత్వం కూడా మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పడంతో సిమెంట్‌స్టాక్స్ ప్రస్తుతం హాట్ కేక్స్ లా కనబడుతున్నాయి. దీంతో సదరు కంపెనీల షేర్లు భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కూటమి విజయంతో ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అక్కడ పలు నిర్మాణ కార్యకలాపాలు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ సిమెంట్ వినియోగం భారీ స్థాయిలో పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిమెంట్ ధరలతో పాటు కంపెనీల షేర్లు కూడా ఆకాశాన్ని అంటుతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో దాల్మియా సిమెంట్ దూసుకుపోతుందని లెక్కలు కడుతున్నారు. దాదాపు 50 శాతానికిపైగా పెరుగుతుందని భావిస్తున్నారు. మరోసారి యేడాది గరిష్ట స్థాయి 2,430 టచ్ చేయవచ్చని చెబుతున్నారు. ఓరియంట్, రామ్‌కో కంపెనీలు కూడా 40శాతానికిపైగా రిటర్న్స్ జరరేట్ చేయవచ్చని పేర్కొంటున్నారు. వీటిలో దాల్మియా సిమెంట్ లార్జ్ క్యాప్ కాగా మిగతా రెండు మిడ్‌క్యాప్ కేటగిరీకి చెందినవి కావడం విశేషం. ఇక స్మాల్‌క్యాప్ విభాగంలోని ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్, సాగర్ సిమెంట్స్ సత్తా చూపించేందుకు రెడీ అవుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సాగర్ సిమెంట్ 35శాతం, ఎన్‌సిఎల్ దాదాపు 20శాతం వరకు పెరగవచ్చని అంచనాలున్నాయి. రెండు స్టాక్స్ మరోసారి జీవితకాలం గరిష్టాలకు చేరుతాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీంతో సిమెంట్ స్టాక్స్ ద్వారా మంచి రిటర్న్స్ జనరేట్ చేసేందుకు ఇన్వెస్టర్స్ రెడీ అవుతున్నారు.



## వాణిజ్యం

# మూడేళ్లలో భారత్ వృద్ధి.. వరల్డ్ బ్యాంకు రిపోర్ట్

**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో సహా వచ్చే మూడేళ్లలో 6.7శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయడం ద్వారా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇండియా ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని వరల్డ్ బ్యాంకు విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరం వృద్ధి 8.2శాతానికి చేరుకుందని వరల్డ్ బ్యాంకు అంచనా వేసింది. ఇది జనవరిలో నిపుణులు అంచనా వేసినదాని కంటే 1.9 శాతం ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. 2025-26లో 2.7శాతానికి చేరుకునే ముందు 2024లో వృద్ధి 2.6శాతం వద్ద స్థిరంగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో ప్రాంతీయ వృద్ధి కూడా గణనీయంగా పెరుగుతోంది. బంగ్లాదేశ్‌లో వృద్ధి పటిష్టంగా ఉంటుంది. అయితే పాకిస్థాన్, శ్రీలంకలు నెమ్మదిగా బలపడే సూచనలున్నాయి. ఇండియా మాత్రమే ప్రపంచంలో అతిపెద్దఆర్థికవ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతుందని వెల్లడించింది. వ్యవసాయోత్పత్తి పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తగ్గడంవల్ల ప్రైవేట్ వినియోగ వృద్ధి ప్రయోజనం పొందుతుందని వరల్డ్ బ్యాంకు పేర్కొంది. జిడిపికి సంబంధించి ప్రస్తుత వ్యయాన్ని తగ్గించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా మాత్రమే పెరుగుతుందని అంచనా వేశారు. ప్రపంచ ద్రవ్యోల్బణం 2024లో 3.5శాతం,




2025లో 2.9 శాతానికి మధ్యస్థంగా ఉంటుందని అంచనా వేశారు. ఈ క్షీణత కేవలం ఆరు నెలలు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత వేగంగా పుంజుకుంటుందని, అయితే కేంద్రబ్యాంకులు పాలసీవడ్డీరేట్లను తగ్గించడంలోజాగ్రత్తగా ఉండాలనిపేర్కొంది.

# రిక్రూట్‌మెంట్‌లో ఐటి కార్పొరేట్ల తాత్సారం

**ముంబై, జూన్ 16:** అసలే ఉద్యోగాలు దొరక్క యువత అల్లాడిపోతుంటే, ఐటి కంపెనీలు కూడా ఉద్యోగాలు కల్పించడంలో జాప్యం చేస్తున్నాయి. భారతదేశంలోని ఐటి దిగ్గజాలు కూడా ఫ్రెషర్‌లను ఉద్యోగంలో చేర్చుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఐటి ఉద్యోగుల సంఘం తెలిపింది. గత రెండేళ్ల కాలంలో ఐటి కంపెనీలు సుమారు 10వేల కంటే ఎక్కువ మంది ఫ్రెషర్‌లకు ఇంకా ఉద్యోగాలు ఇవ్వలేదని కూడా ఆ సంస్థ వెల్లడించింది. ఈ జాబితాలో టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో మొదలైన కంపెనీలు ఉన్నాయి. కంపెనీలు ఉద్యోగాలు ఆఫర్ చేసి, ఉద్యోగంలో చేర్చుకోవడంలో చాలా ఆలస్యం చూపిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని, ఐటి ఉద్యోగుల సంఘం తెలిపింది. ఉత్తర అమెరికా, యూరప్ దేశాల్లో ఏర్పడిన వ్యాపార అనిశ్చితి కారణంగా ఫ్రెషర్‌లను ఆన్‌బోర్డింగ్ చేయడంలో జాప్యం జరుగుతుందని ఐటి కంపెనీలు చెబుతున్నాయి. వ్యాపార అవసరాలను బట్టి ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకోవడం జరుగుతుందని, ఉద్యోగంలో చేర్చుకోవాలనుకున్నప్పుడు వారికి ముందుగానే సమాచారం తెలియచేస్తామని ఇన్ఫోసిస్ మెయిల్స్ పంపినట్లు తెలిసింది. విప్రో కూడా రెండేళ్ల క్రితం అభ్యర్థులకు అందించినక్యాంపస్ ఆఫర్‌లను ఆన్‌బోర్డ్ చేయలేదు. గత సంవత్సరం ముందు, మేము క్యాంపస్‌కి వెళ్లి చాలా ఆఫర్‌లు చేశాము. వారందరిని ఇంకా ఉద్యోగాల్లో చేర్చుకోలేదు. వారిని ఉద్యోగాల్లో చేర్చుకున్న తర్వాత కొత్త ఫ్రెషర్‌లను తీసుకుంటామని విప్రో తెలిపింది. ఇదిలా ఉండగా, భారతదేశంలో కరోనా మహమ్మారి తర్వాత చాలా మంది ఐటి ఉద్యోగులు, తమ ఉద్యోగాలను కోల్పోయారు. కరోనా ప్రభావం తగ్గినా తర్వాత కూడా కొన్ని సంస్థలు తమ ఉద్యోగులను తొలగిస్తూనే వచ్చాయి. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ కంపెనీలు విడుదల చేసిన డేటా ప్రకారం, 2022-24 ఆర్థిక సంవత్సరంలో 63759 మందిఉద్యోగులు తగ్గిపోయినట్లు తెలిసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.